'ప్రాజెక్టులు పూర్తి చేసి శాశ్వత వనరుల ద్వారా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 161

శనివారం 31-8-2019

మరో రెండు పతకాలు

మాటింగ్ ప్రపంచ కప్‌లో అభిషేక్‌కు స్వర్ణం, సొరభ్‌కు కాంస్యం - స్పోర్ట్స్‌లో

నష్టాల్లోంచి లాభాల్లోకి

సెన్సెక్స్ 264 పాయింట్ల లాభం.. నిఫ్టీ 75 పాయింట్లు అప్ - బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

జీడీపీ.. ధమాల్!

ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కేవలం 5 శాతం వృద్ధి నమోదు

- 2012-13 తొలి త్రైమాసికంలో నమోదైన 4.9 శాతం తర్వాత మళ్లీ ఆ స్థాయికి పతనం
- నెమ్మదించిన తయారీ రంగం
- కేవలం 0.6 శాతం వృద్ధి
- సాయం చేయని వ్యవసాయం
- వృద్ధి కేవలం 2 శాతానికే పరిమితం
- క్యూ1లో చైనా వృద్ధి 6.2 శాతం
- దీంతో ఈ త్రైమాసికంలో 'వేగంగా వృద్ధి' హోదా కోల్పోయిన భారత్ - బిజినెస్‌లో

కలసి ఉంటే కలదు లాభం

10 బ్యాంకులు నాలుగయ్యాయి

బ్యాంకింగ్ బాహుబలి

బిజినెస్‌లో..

మందగమన భయాలు చుట్టుముడుతున్న తరుణంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మోదీ సర్కారు మరిన్ని సంస్కరణలకు తెరతీస్తోంది. తాజాగా మొండిబాకీలతో కుదేలవుతున్న బ్యాంకింగ్ రంగానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. మూడో విడతగా.. ప్రభుత్వ రంగంలో ఈసారి ఏకంగా పది బ్యాంకులను నాలుగింటిగా విలీనం చేస్తున్నట్లు ప్రకటించింది. రుణ వితరణ పెంచేందుకు, వృద్ధికి ఊతమిచ్చేందుకు ఇది దోహదపడగలదని పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి వృద్ధి ఆరేళ్ల కనిష్ట స్థాయికి పడిపోయిన పరిస్థితుల్లో తాజా నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని బ్యాంకర్లు, పరిశ్రమవర్గాలు స్వాగతించగా.. 'యూనియన్లు' వ్యతిరేకించాయి. మరోవైపు, ఈ విలీనాలతో ఇక ప్రభుత్వ రంగంలో 12 బ్యాంకులే మిగులుతాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం కానుండటంతో తెలుగు రాష్ట్రాల తొలి తరం బ్యాంకు.. ఆంధ్రా బ్యాంకు కనుమరుగు కానుంది.

ప్రభుత్వ బ్యాంకుల మెగా విలీనానికి సై...

- వీటి మొత్తం వ్యాపార పరిమాణం రూ. 55.81 లక్షల కోట్లు
- ప్రభుత్వ రంగంలో 12కి తగ్గనున్న బ్యాంకుల సంఖ్య
- విలీనాలతో రుణ వితరణ పెంపు, వృద్ధికి ఊతం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి
- బ్యాంకింగ్‌లో గవర్నెన్స్‌పరంగా మరిన్ని సంస్కరణలు
- జవాబుదారీతనం పెంచే చర్యలు

బ్యాంకుల విలీనం ఇలా..

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో..
ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్
యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంకులో..
సిండికేట్ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో..
ఆంధ్రా బ్యాంక్
కార్పొరేషన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్‌లో..
అలహాబాద్ బ్యాంక్

నిర్మలా సీతారామన్ ఏమన్నారంటే..

- ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభదాయకత మెరుగుపడుతోంది.
- 2019-20 తొలి త్రైమాసికంలో 14 బ్యాంకులు లాభాలు ఆర్జించాయి.
- 2018 డిసెంబర్ ఆఖరు నాటికి రూ. 8.65 లక్షల కోట్లుగా ఉన్న స్థూల మొండిబాకీలు 2019 మార్చి ఆఖరుకు రూ.7.9 లక్షల కోట్లకు తగ్గాయి.
- పాక్షిక రుణ హామీ పథకం అమలుతో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు, గృహ రుణాల సంస్థలకు నిధులపరమైన తోడ్పాటు మెరుగుపడింది.
- ఇప్పటికే రూ. 3,300 కోట్ల మేర నిధులు అందించగా, అందుబాటులోకి మరో రూ. 30,000 కోట్లు.
- నీరవ్ మోదీ తరహా మోసాలను నివారించేందుకు స్విఫ్ట్ మెసేజింగ్ వ్యవస్థను కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌కు అనుసంధానం.

మెడికల్ సీట్లలో

భారీ దందా

కాలేజీల కుట్రతో చేతులు మారిన రూ.100 కోట్లు

సాక్షి, హైదరాబాద్

ఎంబీబీఎస్ సీట్లలో భారీ కుంభకోణానికి రాష్ట్రంలో కొన్ని ప్రైవేటు మెడికల్ కాలేజీలు తెరలేపాయి. నెల రోజులుగా జరుగుతున్న ఈ దందా ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. బీ-కేటగిరీలో వివిధ కౌన్సెలింగ్‌లలో చేరిన పలువురు ఇతర రాష్ట్రాల విద్యార్థులు శుక్రవారం సాయం త్రం తమ సీట్లను రద్దు చేసుకున్నారు. అలా రద్దు చేసుకున్నాక మిగిలిపోయిన సీట్లు ఎన్నారై కోటాగా మారిపోయాయి. ముందస్తుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం అటు దళారులు, ఇటు ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఆ ఎన్నారై సీట్లను ఎక్కువ ధరకు సీటు రాని ఇతర విద్యార్థులకు అమ్ముకున్నారు. అలా ఎక్కువ ధరకు కొనుగోలు చేసిన విద్యార్థులు శనివారం (31 ఆగస్టు)మెడికల్‌లో అడ్మిషన్లు తీసుకోనున్నారు. ఈ దందాలో అనేక మురాలు, ప్రైవేటు కాలేజీలు, కొందరు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భాగస్వాములుగా ఉండడం గమనార్హం. తద్వారా అక్రమంలో పాలుపంచుకున్న విద్యార్థులకు లక్షలకు లక్షలు, దళారులు, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు అక్రమంగా, అప్పనంగా కోట్ల రూపాయలు దక్కాయి. కర్ణాటకలో ఈ వ్యవహారంలో దాదాపు రూ.500 కోట్ల కుంభకోణం జరిగినట్లు వార్తలు రాగా, అదే తరహాలో మన రాష్ట్రం లోనూ జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ చోద్యం చూస్తుండటంపై

- ఎన్నారై కోటాగా మారుతున్న బీ-కేటగిరీ సీట్లు
- ఇతర రాష్ట్రాల విద్యార్థులతో భారీ స్కాంకు దళారుల పథకం
- వేరే రాష్ట్రంలో సీటు కన్ఫామ్ అయినా రెండో కౌన్సెలింగ్‌లో మన దగ్గర సీటు.. సీటు వదులుకున్నందుకు లక్షలు
- నేడే ఆ భారీ దందా ప్రక్రియ.. సీట్ల అమ్మకానికి రంగం సిద్ధం

మిగతా 2వ పేజీలో ▶

పీఎఫ్‌పై వడ్డీ 8.65%

- ఉద్యోగ భవిష్య నిధి ఖాతాదారులకు కేంద్రం శుభవార్త అందించింది. 2018-19కిగాను చేపట్టే చెల్లింపులకు 8.65% వడ్డీ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలో ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇది ప్రస్తుత వడ్డీ రేటు 8.55 శాతంతో పోలిస్తే 0.10% ఎక్కువ.

- 5లో

ఇక్కడ ఇంకా పెద్ద షాక్ ఇచ్చారు మీకు!

పల్లెకు 30 రోజుల ప్లాన్!

సాక్షి, హైదరాబాద్

సెప్టెంబర్ 6 నుంచి అన్ని గ్రామాల్లో 30 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ కార్యాచరణపై మార్గనిర్దేశం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశం కానున్నారు. వచ్చే నెల 3న మధ్యాహ్నం 2గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. గ్రామాల్లో పచ్చదనం, పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి, ఊరి సమగ్రాభివృద్ధికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికపై సీఎం వరుసగా రెండో రోజూ (శుక్రవారం) ప్రగతిభవన్‌లో 7గంటల పాటు సుదీర్ఘ కసరత్తు నిర్వహించారు. మంత్రులు, కలెక్టర్లు, డీపీవోలు, ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించిన తర్వాత 30 రోజుల్లో గ్రామాల్లో నిర్వహించాల్సిన పనులను ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో తక్కువ వేతనాలతో పనిచేస్తున్న 36వేల మంది సఫాయి కర్మచారుల వేతనాన్ని రూ.8, 500కు పెంచాలని కూడా సీఎం నిర్ణయించారు. ఇకపై సఫాయి కర్మచారులు పూర్తి సమయం గ్రామ పంచాయతీ విధులకే కేటాయించాల్సి ఉంటుందన్నారు. 'స్వాతంత్ర్యమొచ్చి 72 ఏళ్లయినా గ్రామాల్లో పరిస్థితి ఇంకా దుర్భరంగానే ఉంది. మన ఊరును మనమే బాగు చేసుకోవాలనే స్పృహ

- సెప్టెంబర్ 6 నుంచి అమలు
- రెండోరోజూ సీఎం సమీక్ష
- సఫాయి కర్మచారుల వేతనం రూ. 8,500కు పెంపు
- గ్రామ పంచాయతీలకు నెలకు రూ.339 కోట్ల నిధులు

మిగతా 2వ పేజీలో ▶

సోషల్ మీడియా బూచోళ్లు..

- పిల్లలు వాడే మొబైల్ గేమ్స్, యాప్‌లతో జాగ్రత్త - 2లో
- కాస్త ఏమరుపాటుగా ఉన్నా అంతే సంగతులు..

అసాధ్యం సుసాధ్యం చేశాం

- భిన్న అభిప్రాయాలుండాలి... వాటిపై చర్చించాలి - 5లో
- నిర్మాణాత్మక విమర్శలను ఎప్పుడూ స్వాగతిస్తా: మోదీ

10 ఎకరాలకే..

రైతుబంధుకు సీలింగ్ పెట్టాలని వ్యవసాయశాఖ సూత్రప్రాయ నిర్ణయం

వచ్చే రబీ లేదా ఖరీఫ్ నుంచి అమలు చేయాలని యోచన.. సీఎంకు ప్రతిపాదనలు

సాక్షి, హైదరాబాద్

రైతుబంధు పథకంలో కీలక మార్పులు జరగనున్నాయి. ఎన్ని ఎకరాలు ఉన్నా రైతుబంధు సొమ్ము అందజేయాలనే నిబంధనను మార్చాలని వ్యవసాయశాఖ సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నప్పటికీ, పది ఎకరాలకు మాత్రమే పెట్టుబడి సొమ్ము ఇవ్వాలని నిర్ణయించి, ఆ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతిపాదన పంపినట్లు అత్యున్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థికమాంద్యం నేపథ్యంలో దీన్ని వచ్చే రబీ నుంచి లేదా ఆ తర్వాత వచ్చే ఖరీఫ్ నుంచి అమలు చేయాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ''నిబంధనల్లో మార్పు చేసినా ప్రతీ రైతుకు రైతుబంధు సొమ్ము అందుతుంది. అయితే పదెకరాలకు మించి భూమి ఉన్నా పదెకరాల వరకు మాత్రమే సొమ్ము ఇవ్వాలనేది ఆలోచన''అని ఆ వర్గాలు వివరించాయి. అయితే ముఖ్యమంత్రి దీనిపై అంతగా సుముఖంగా లేరని తెలిసింది. ఎంత భూమి ఉన్నా ఇస్తామని రైతులకు హామీ ఇచ్చినందున, మాట తప్పకూడదని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఆర్థికశాఖ మాత్రం పదెకరాల సీలింగ్ అమలు చేస్తే ఏడాదికి దాదాపు రూ.2వేల కోట్ల వరకు మిగులుతాయని, తద్వారా అనేక శాఖల్లో అమలు చేస్తున్న

మిగతా 2వ పేజీలో ▶

రష్యాలో ఓ పిచ్చివాడు రూపొందించిన బ్లూవేల్ గేమ్ కారణంగా మన దేశంలో అనేకమంది చిన్నారులు ప్రాణాలు తీసుకున్నారు. పిల్లల తల్లులకు వాడు జీవితాంతం తీరని కడుపు కోత మిగిల్చాడు

హైదరాబాద్‌లో ఓ కామాంధుడు ఫేస్‌బుక్ వేదికగా 15 ఏళ్ల బాలికకు ఎరవేసి, ఎత్తుకెళ్లి అత్యాచారయత్నం చేశాడు. ప్రతిఘటించడంతో బాలికను బండరాయితో మోది పొట్టనబెట్టుకున్నాడు

హైదరాబాద్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో చదువుకునే టీనేజీ కుర్రాడిని తప్పుడు చిరునామాతో ఓ మహిళ వలలో వేసుకుంది. ఆ కుర్రాడు పెళ్లికి కూడా సిద్ధమయ్యాడు. తల్లిదండ్రులకు తెలిసి నిలదీయడంతో రేప్ కేసు పెడతానని బెదిరించింది. గత్యంతరం లేక తల్లిదండ్రులు ఆమె అడిగినంత చెల్లించి, పిల్లాడిని మరో ఊరుకు మార్చారు.

సోషల్ మీడియా బూచోళ్లు..

- పిల్లలు వాడే మొబైల్ గేమ్స్, యాప్‌లతో జాగ్రత్త
- తియ్యగా మాట్లాడి గాలం వేస్తున్న దుండగులు
- టీనేజీ యువతే లక్ష్యంగా వందలాది యాప్‌లు
- కాస్త ఏమరుపాటుగా ఉన్నా అంతే సంగతులు.. నిలువు దోపిడీ, బ్లాక్‌మెయిళ్లు.. వేధింపులు తప్పవు
- ప్రాణాలు తీయడానికీ వెనుకాడని రాక్షసులు

వినోదం, ఆటలు, స్నేహం పేరిట సామాజిక మాధ్యమం వేదికగా చిన్నారులకు 'సోషల్ కింకరులు'గాలాలు వేస్తున్నారు. వీరికి చిక్కితే అంతే సంగతులు. మెల్లిగా మాట్లాడి స్నేహం చేస్తారు. వ్యక్తిగత వివరాలు అడుగుతారు. నగ్నఫొటోలు సేకరిస్తారు. వాటితో బ్లాక్‌మెయిల్ చేస్తారు. పిల్లలతో చేయరాని పనులు చేయిస్తారు. వీరిని వినోదం పంచే వస్తువులుగా, కోరికలు తీర్చుకునే యంత్రాలుగా వాడతారు. వీరి వికృతచేష్టలకు అన్నెంపున్నెం తెలియని టీనేజర్లు బలవుతున్నారు.

తల్లిదండ్రులు ఈ జాగ్రత్తలు పాటించాలి.

- రోజులో 8 గంటలు నిద్రపోతే, 8 గంటలు కాలేజ్ లేదా స్కూల్లో ఉంటారు. ఇక మిగిలిన 8 గంటల సమయంలోనే కొత్త స్నేహాల కోసం వెదుకుతుంటారు.
- రోజువారీ పనులకు 2 గంటలు పోయినా.. ఇక మిగిలింది 6 గంటలు. ఈ సమయం చాలు.. సైబర్ కింకరులు పిల్లలను గద్దల్లా తన్నుకుపోవడానికి.
- సైబర్ వేధింపులకు గురైన పిల్లలు ముభావంగా, భయం భయంగా ఉంటారు. అన్నం సరిగా తినరు. రాత్రివేళల్లో నిద్రపోకుండా నిత్యం స్మార్ట్‌ఫోన్ చెక్ చేస్తుంటారు.
- అలాంటి వారిని ఏకాంతంగా అసలు వదలకండి. వారి ఫోన్‌కు లాక్ చేస్తామంటే ఒప్పుకోకండి. వారు ఏయే యాప్‌లు వాడుతున్నారో తెలుసుకుని ప్రమాదకర యాప్‌ల గురించి వివరించి హెచ్చరించండి.
- సాధారణ సోషల్ మీడియా వేదికలపై వారి ఫ్రెండ్‌లిస్టుల్లో మీరూ ఉండండి. వారికి ఒకటికి మించి ఖాతాలుంటే వాటి గురించి తెలుసుకోండి.
- నిత్యం ఫోన్‌లో తలమునకలవుతూ.. అకస్మాత్తుగా కోప్పడటం, చిరాకుపడటం చేసే పిల్లల్ని వారి రూముల్లో ఒంటరిగా పడుకోనివ్వద్దు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు కనిపెట్టుకోవడం మంచిది.

తియ్యటి మాటలతో వల..

ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో చాలామంది యువకులు టీనేజీ అమ్మాయిలు, అబ్బాయిలకు అమ్మాయిల ఫొటోలతో గాలం వేస్తున్నారు. తర్వాత బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు గుంజుతున్నారు. ఇంకొందరు మరో అడుగు ముందుకేసి ఏకంగా ప్రాణాలు తీసేస్తున్నారు. ఇటీవల సూర్యాపేటలో ఉండే ఓ బాలిక గోదావరిజిల్లాకు చెందిన ఓ యువకుడి వలలో పడింది. అతడి తియ్యటి మాటలకు పొంగిపోయింది. చెప్పినట్లు చేసింది. ఇంట్లో నగలన్నీ ఆ యువకుడికి ఇచ్చింది. ఆ నగలతో సదరు యువకుడు కారు కొనుక్కుని జల్సాలు చేశాడు.

కిక్
ప్రపంచ వ్యాప్తంగా సైబర్ వేధింపుల ఫిర్యాదులు అధికంగా నమోదవుతున్న యాప్‌లో 'కిక్'కూడా ఒకటి. టీనేజర్లే ఈ యాప్ లక్ష్యం. వారి వ్యక్తిగత వివరాలు, ఫొటోలు సేకరించి వేధింపులకు పాల్పడుతున్నారు.

యిల్లో
టీనేజర్లను కామంట్లు చేసేందుకు ఉద్దేశించిన యాప్. కొత్త పరిచయాలు, తెలియని వ్యక్తులతో చాటింగ్ దీని లక్ష్యం. ఇక్కడ కూడా పిల్లలు ప్రమాదాల బారిన పడే అవకాశాలు పుష్కలం.

ఈ యాప్‌లతో జాగ్రత్త!

అంతా అనుకుంటున్నట్లుగా కేవలం ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ యాప్‌లే కాదు. సోషల్ కింకరులు ఎవరికీ అనుమానం రాకుండా ఈ యాప్‌లను రూపొందిస్తున్నారు. విద్యార్థులు వారి ఉచ్చులో పడ్డాక ఆ తతంగాన్ని తల్లిదండ్రులు గుర్తించకుండా ఉండేలా డిజైన్ చేస్తున్నారు.

కాలిక్యులేటర్ ఈ యాప్ చూసేందుకు కాలిక్యులేటర్‌లా ఉంటుంది. తల్లిదండ్రులు ఇదో ఎడ్యుకేషన్ యాప్‌లా భావిస్తారు. కానీ వాస్తవానికి ఇది రహస్యంగా ఫొటోలు షేర్ చేసుకునేందుకు ఉద్దేశించిన యాప్.

ఒమెగల ఇది గణితశాస్త్రంలో వాడే ఒమెగాను పోలి ఉంటుంది. ఇది కొత్త వారితో, తెలియని వారితో స్నేహం చేసేందుకు వేదిక. ఇక్కడే చాలామంది పిల్లలు కొత్తవారితో చాట్ చేయాలన్న ఉత్సుకతతో తమ వ్యక్తిగత వివరాలు చెప్పేసి వారి వలలో చిక్కుతారు.

విస్పర్
ఈ యాప్ కొత్త వ్యక్తులను కలుసుకునేందుకు ఉద్దేశించింది. ఈ యాప్‌లో సమాచారం ద్వారా గాలాలు వేస్తుంటారు.

ఆస్క్ ఎఫ్ఎమ్
ఒకసారి డౌన్‌లోడ్ చేసుకున్నారంటే అంతే. దీన్ని అంత ప్రమాదకరంగా రూపొందించారు. ఒకసారి లాగిన్ అయ్యారో.. ఇక మీరు ఈ సైబర్ రాక్షసుల నుంచి తప్పించుకోలేరు.

హాట్ ఆర్ నాట్
ఈ యాప్‌తో ఇంకా ప్రమాదకరం. వ్యక్తిగత ఫొటోలు సహా వివరాలన్నీ సేకరిస్తారు. తర్వాత బ్లాక్‌మెయిల్ చేస్తారు. బెదిరింపులతో చిత్రవధ చేస్తారు.

బర్న్ బుక్ సమాజంలో వ్యక్తులపై వదంతులు పుట్టించేందుకు ఉద్దేశించిన యాప్ ఇది. దీని ద్వారా వ్యక్తిత్వాన్ని హరించేలా కామెంట్లు, ఆడియోలు సృష్టించి బజారు కీడ్చటమే వారి పని.

విష్‌బోన్ ఈ యాప్ పిల్లల మధ్య అసమానతలను ఎత్తిచూపుతుంది. ఇందులో నమోదైన వారిని మిగిలినవారితో పోల్చి చూపిస్తుంటుంది. ఎదుటి వారి ముందు అసమానతలు బయట పడ్డందుకు చాలామంది మానసికంగా కుంగిపోతారు.

ఇన్‌స్టాగ్రామ్ తప్పుడు వివరాలతో పలువురు పిల్లలు నకిలీ ఖాతాలు సృష్టించి కొత్తవారితో చాట్ చేసి చిక్కుల్లో పడుతున్నారు.

సాక్షి, హైదరాబాద్

క్లుప్తంగా...

73 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపు

సాక్షి, హైదరాబాద్: మల్లవరం–భోపాల్–భిల్వారా–విజయ్‌పూర్ పైప్‌లైన్ ప్రాజెక్టు నిమిత్తం రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ఫారెస్ట్ డివిజన్ల పరిధిలోని 73 హెక్టార్ల అటవీ భూమిని మళ్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గుజరాత్‌కు చెందిన జీఎస్‌పీఎల్ ఇండియా ట్రాన్స్‌కో లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో భాగంగా భూగర్భంలో సహజ వాయువు పైప్‌లైన్ వేసేపుడు ల్యాండ్ ఫిల్లింగ్‌కు సంబంధించి ఈ భూమిని మళ్లించింది. కేంద్రం ఈ ప్రాజెక్టుకు తుది అనుమతులిచ్చిన నేపథ్యంలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌తో పాటు భూగర్భ సహజవాయువు పైప్‌లైన్ కోసం భూమిని మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడండి

సింగరేణి కాలరీస్‌కు సుప్రీం సూచనలు

సాక్షి, న్యూఢిల్లీ: భూపాలపల్లి జిల్లా కాకతీయ గనిలో మైనింగ్ కార్యకలాపాల వల్ల పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిందిగా సింగరేణి కాలరీస్ యాజమాన్యాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. నివాస ప్రాంతాలకు 150 మీటర్లలోపు మైనింగ్ చేసుకోవచ్చంటూ కేంద్ర పర్యావరణ శాఖ ఇచ్చిన అనుమతులను ఎన్జీటీ నిలుపుదల చేయడాన్ని సవాల్ చేస్తూ సింగరేణి దాఖలు చేసిన కేసును జస్టిస్ లావు నాగేశ్వరరావు బెంచ్ శుక్రవారం విచారించింది. మైనింగ్ వల్ల కాలుష్యం ఏర్పడుతోందని సీపీసీబీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు పిటిషనర్ల తరపు న్యాయ వాది శ్రావణ్‌కుమార్ వాదించారు. మైనింగ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిందిగా సిగరేణి యాజమాన్యం తరపు న్యాయవాది అదనపు సొలిసిటర్ జనరల్‌ను కోర్టు ఆదేశించింది.

రాష్ట్రంలో సీబీఐ తనిఖీలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పలుచోట్ల సీబీఐ దాడులు నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో అవినీతి, అక్రమాల ఫిర్యాదుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా శుక్రవారం దాదాపు 150 చోట్ల చేసిన తనిఖీల్లో భాగంగా ఈ దాడులు జరిగాయి. జాయింట్ సర్‌ప్రైజ్ చెక్స్ (జే ఎస్సీ) పేరిట హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, సికింద్రాబాద్ నగరాల్లో సీబీఐ ఆకస్మిక దాడులకు దిగింది. ఎఫ్‌సీఐ, రైల్వేస్, కోల్‌ఫీల్డ్స్, మెడికల్, ఎల్ఐసీ, సెంట్రల్ ఎక్సైజ్, ఈఎస్ఐ, నేషనల్ హైవేస్, జీఎస్టీ తదితర సంస్థల్లో సీబీఐ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

32 మంది డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర పోలీసు శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ (డీఎస్పీ) హోదాలో పని చేస్తున్న 33 మందికి అదనపు పోలీసు సూపరింటెండెంట్‌లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే రాష్ట్రంలోని వివిధ రేంజ్‌లలో ఇన్‌స్పెక్టర్ హోదాలో పనిచేస్తున్న 53 మందికి డీఎస్పీలుగా పదోన్నతులు కల్పించింది.

యురేనియం తవ్వకాల్ని అడ్డుకోండి

ఎన్‌టీసీఏను కోరిన కాంగ్రెస్

సాక్షి, న్యూఢిల్లీ: నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలను అడ్డుకోవాల్సిందిగా నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టీసీఏ)ని తెలంగాణ కాంగ్రెస్ నేతలు కోరారు. మాజీ ఎమ్మెల్యేలు సంపత్‌కుమార్, వంశీ చందర్‌రెడ్డి, వంశీ కృష్ణ శుక్రవారం ఢిల్లీలో ఎన్‌టీసీఏ అదనపు డైరెక్టర్ అనూప్‌కుమార్‌ను కలసి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో అటవీ సంపదను నాశనం చేస్తున్నాయని, గిరిజనుల హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. యురేనియం తవ్వకాల వల్ల రేడియేషన్ ప్రభావంతో స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు.

పల్లెకు 30 రోజుల ప్లాన్!

▶ మొదటి పేజీ తరువాయి

రావాలి. చేయగలిగే సత్తా ఉన్నా చేయకపోతే అది నేరమే అవుతుంది. ఏ ఊరి ప్రజలు ఆ ఊరి కథా నాయకులు కావాలి. ఊరి పరిస్థితిని మార్చుకోవాలి'అని సీఎం అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, కేంద్ర ఆర్థికసంఘం నిధులకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు జతచేసి, నెలకు రూ.339 కోట్ల చొప్పున గ్రామ పంచాయతీలకు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. 30రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలును పర్యవేక్షించేందుకు గ్రామానికో మండలస్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించాలని కలెక్టర్లను ఆదేశించారు. మండల, జిల్లా పరిషత్‌లను క్రియాశీలకంగా మార్చేందుకు అవసరమైన సిఫారసులను కలెక్టర్ల నుంచి స్వీకరించి, నిబంధనలు రూపొందించాలని కూడా సీఎం సూచించారు. పచ్చదనం, పరిశుభ్రతతో గ్రామాలు వెల్లివిరియాలని, ప్రణాళికా పద్ధతిలో గ్రామాల అభివృద్ధి జరగాలని, నియంత్రిత పద్ధతిలో నిధులు వినియోగం జరగాలని, మొత్తంగా విస్తృత ప్రజా భాగస్వామ్యంతో గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పని చేయాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. మొదట 60రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయించినప్పటికీ.. అధికారుల నుంచి వచ్చిన సూచన మేరకు మొదటి దశలో 30రోజుల కార్యాచరణ.. ఆ తర్వాత మరో దశ కొనసాగించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 4న అన్ని జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమావేశం జరుగుతుంది. ఈ భేటీలో అధికారులకు కలెక్టర్లు తగు సూచనలు చేస్తారు.

పల్లె కార్యాచరణ ప్రణాళిక ఇదే!

- మొదటి రోజు గ్రామసభ నిర్వహణ. 30రోజుల ప్రత్యేక కార్యాచరణ ఎందుకు నిర్వహిస్తున్నారనే విషయాన్ని ప్రజలకు విడమరిచి చెప్పడం.
- రెండోరోజు కో–ఆప్షన్ సభ్యుల ఎంపిక, గ్రామ పంచాయతీ స్టాండింగ్ కమిటీల ఎంపిక. సర్పంచ్ కుటుంబ సభ్యులు ఈ కమిటీల సభ్యులుగా ఉండకూడదు.
- గ్రామానికున్న అవసరాలు, వనరులను బేరీజు వేసుకుని ప్రణాళికల రూపకల్పన.
- ఆ తర్వాత వార్షిక ప్రణాళికను, అలాగే పంచవర్ష ప్రణాళిక రూపకల్పన. దానికి గ్రామసభ ఆమోదం. ఆ మేరకే నిధుల ఖర్చు.

పవర్ వీక్:

- వారం రోజుల పాటు పవర్ వీక్ నిర్వహించాలి. వేలాడుతున్న, వదులుగా ఉండే కరెంటు వైర్లు మరియు విద్యుత్ స్తంభాలను సరిచేయాలి.
- వీధిదీపాల సమర్థ నిర్వహణకు థర్డ్ వైర్, సెపరేట్ మీటర్, స్విచ్‌లు బిగించాలి.
- పగలు వీధి లైట్లు వెలగకుండా చూడడం.

నిధుల వినియోగం:

- కేంద్ర ఆర్థికసంఘం నిధులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడ జమచేసి, ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల. ప్రతీ నెల రూ.339 కోట్ల చొప్పున గ్రామపంచాయతీలకు నిధులు.
- వీటితోపాటు గ్రామ పంచాయతీ స్వీయ ఆదాయం, ఉపాధి హామీ నిధులు కూడా గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉంటాయి.
- గ్రామపంచాయతీ బడ్జెట్‌లో 10% నిధులను పచ్చదనం కార్యక్రమాలకు కేటాయింపు.
- అప్పులు, జీతాలు చెల్లించడంతోపాటు విద్యుత్ బిల్లులు చెల్లింపును కూడా తప్పనిసరి చేయాల్సిన చెల్లింపుల జాబితాలో చేర్చడం.
- వార్షిక ప్రణాళిక, పంచవర్ష ప్రణాళికకు అనుగుణంగానే నిధులు ఖర్చు చేయాలి.

హరితహారం

- గ్రామంలో నర్సరీల ఏర్పాటు బాధ్యత పంచాయతీలదే. ఇందుకోసం శాశ్వత ప్రాతిపదికన అనువైన స్థలం ఎంపిక.
- నర్సరీలను పెంచడానికి ఫారెస్ట్ రేంజ్ అధికారి గ్రామ పంచాయతీలకు సాంకేతిక సహకారం అందించాలి.
- అటవీశాఖ 12,751 గ్రామ పంచాయతీ హరితహారం నర్సరీలతోపాటు.. కొన్ని ప్రత్యేకమైన జాతులతో (మొక్కలతో) తమ సొంత నర్సరీలను పెంచుకోవచ్చు.
- గ్రామ పంచాయతీ రైతులను, వారికి అవసరమైన మొక్కలను వ్యవసాయ విస్తరణాధికారుల సహకారంతో గుర్తించాలి. ఇంటిదగ్గర నాటడానికి అవసరమైన పళ్లు, పూల మొక్కల ఇండెంట్‌ను సేకరించాలి. గ్రామ పంచాయతీ లోపల నాటడానికి అందుబాటులో ఉన్న భూములను, పంచాయతీ సరిహద్దుల్లో ఉన్న భూములు మరియు రహదారులను కూడా గ్రామపంచాయతీ గుర్తించాలి. ఈ వివరాల ఆధారంగా, గ్రామ పంచాయతీ గ్రీన్ ప్లాన్‌ను సిద్ధం చేసి గ్రామసభ ఆమోదించాలి.
- గ్రామ పంచాయతీలు మొక్కలు పెట్టడంతో పాటు, రక్షణ బాధ్యత తీసుకోవాలి.

పారిశుధ్య నిర్వహణ

- కూలిపోయిన ఇళ్ళు మరియు భవనాల శిథిలాల తొలగింపు. పనికిరాని, ఉపయోగించని బావులు మరియు లోతట్టు ప్రాంతాలను పూడ్చడం.
- పాఠశాలలు, అంగన్‌వాడీలవంటి అన్ని ప్రభుత్వ సంస్థలను శుభ్రపరచాలి. సర్కారు తుమ్మ, జిల్లేడు లాంటి పిచ్చిమొక్కలను తొలగింపు.
- అన్ని రహదారులు, డ్రైనేజీలను శుభ్రం చేయాలి. మోరీల రిపేరు. మురికి కాలువల్లోని ఇరుక్కుపోయిన చెత్తచెదారం తొలగింపు.

- గ్రామస్తులందరూ నెలలో రెండుసార్లు శ్రమదానంలో పాల్గొనేలా ప్రోత్సహించడం. సంతలు, మార్కెట్ ప్రదేశాలను శుభ్రపరచాలి.
- గ్రామ పంచాయతీలు ట్రాక్టర్లను సమకూర్చుకోవాలి. మొక్కలకు నీరు పోయడానికి, చెత్త సేకరణకు ట్రాక్టర్ తప్పనిసరి.
- గ్రామాల్లో డంప్‌యార్డ్ ఏర్పాటుకు భూమి గుర్తింపు. ప్రభుత్వ భూమి అందుబాటులో లేనట్లయితే పంచాయతీ నిధులతో స్థలం కొనుగోలు.
- స్మశాన వాటిక నిర్మాణానికి అనుగుణమైన స్థలం గుర్తింపు. 100% మరుగుదొడ్లు నిర్మించడానికి ప్రణాళిక రూపొందించాలి.

నేడు, రేపు వర్షాలు

- రాష్ట్రంలో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు
- సెప్టెంబర్ 2న అల్పపీడనం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అనేకచోట్ల కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీవర్షం కురిసే అవకాశముందని పేర్కొంది. ఇంటీరియర్ ఒడిశా, దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని తెలిపింది. మరోవైపు ఈశాన్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సెప్టెంబరు 2న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని

వాతావరణ కేంద్రం వెల్లడించింది.

వివిధ ప్రాంతాల్లో వర్షపాతం:

సారంగపూర్ (నిర్మల్) 5 సెం.మీ., వర్నీ (నిజామాబాద్) 4 సెం.మీ., హకీంపేట్ (మేడ్చల్ మల్కాజ్‌గిరి) 4 సెం.మీ., హత్నూర (సంగారెడ్డి) 4 సెం.మీ., హన్మకొండ (వరంగల్ అర్బన్) 3 సెం.మీ., రాజేంద్రనగర్ (రంగారెడ్డి) 3 సెం.మీ., కోటగిరి (నిజామాబాద్) 3 సెం.మీ., నల్లగొండ 3 సెం.మీ., హసన్‌పర్తి(వరంగల్ అర్బన్) 3 సెం.మీ., యాదగిరి గుట్ట 2 సెం.మీ., హయత్‌నగర్‌లో 2 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది.

కానిస్టేబుల్ ఫలితాలపై హోంమంత్రితో మాట్లాడతా

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలపై తాను హోంమంత్రి మహమూద్ అలీతో మాట్లాడతానని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కానిస్టేబుల్ రాతపరీక్ష ముగిసి నెలలు గడుస్తున్నా ఫలితాల్లో జాప్యం నెలకొన్న సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని అభ్యర్థులు శుక్రవారం కేటీఆర్‌కు ట్విట్టర్ ద్వారా విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. తాను ఈ విషయాన్ని హోంమంత్రి, డీజీపీలతో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

4న సర్పంచులతో భేటీ

సెప్టెంబర్ 4న రాష్ట్ర ఆర్థిక సంఘం రాష్ట్రంలోని గ్రామాల సర్పంచులతో భేటీ కానుంది. రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఆర్థిక స్థితిని బలోపేతం చేసేందుకు రాష్ట్ర సర్పంచులతో సమావేశమవ్వాలని శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

10 ఎకరాలకే..

▶ మొదటి పేజీ తరువాయి

పథకాలకు నిధులు ఖర్చు చేయడానికి వీలు పడుతుందని చెబుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆర్థికశాఖ నుంచి వచ్చిన ప్రతిపాదన ప్రకారమే వ్యవసాయశాఖ ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

ఎకరానికి రూ.10వేలు...

రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఖరీఫ్‌లో రైతుబంధు పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత ఖరీఫ్, రబీల్లో కలిపి ఎకరానికి రూ.8వేల చొప్పున రైతులకు అందజేసింది. 53 లక్షల మంది రైతులకు దాదాపు రూ.10వేల కోట్లు చెల్లించింది. ఈ ఏడాది నుంచి ప్రతి ఎకరానికి రెండు సీజన్లకు కలిపి రూ.10వేలు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో రూ.12వేల కోట్లు కేటాయించింది. ఆ మేరకు ఇప్పటికే ఖరీఫ్‌లో ఎకరాకు రూ.5వేల చొప్పున అందజేస్తోంది. ఇప్పటివరకు 40 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.4,400 కోట్లు జమ చేసింది. మరో 14 లక్షల మందికిపైగా రైతుల ఖాతాల్లో దాదాపు రూ.2వేల కోట్లు జమ చేయాల్సి ఉంది. అయితే, వంద ఎకరాలు ఉన్న రైతుకు కూడా రైతుబంధు ఇస్తుండటంతో గ్రామాల్లోనూ, వివిధ వర్గాల్లోనూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధనిక రైతులకు ఇవ్వాల్సిన అవసరముందా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతుబంధుకు పదెకరాలు సీలింగ్ అమలు చేస్తే ఇలాంటి విమర్శలు వచ్చ అవకాశం ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ శాఖ ఈ మేరకు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు పంపించింది.

మెడికల్ సీట్లలో భారీ దందా

▶ మొదటి పేజీ తరువాయి

విమర్శలు వస్తున్నాయి.

పెద్ద ముఠాలే!

రాష్ట్రంలో 21 ప్రైవేటు మెడికల్ కాలేజీలున్నాయి. అందులో నాన్–మైనారిటీ మెడికల్ కాలేజీల్లో 2,500 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. వాటిల్లో బీ–కేటగిరీ 875 సీట్లుండగా, 375 ఎన్నారై సీట్లున్నాయి. ఇక మైనారిటీ కాలేజీల్లో 550 ఎంబీబీఎస్ సీట్లుండగా అందులో 136 బీ–కేటగిరీ సీట్లు, 84 ఎన్నారై కోటా సీట్లు. ఇక ప్రస్తుతం ఎంబీబీఎస్ బీ–కేటగిరీ ఫీజు ఏడాదికి రూ.11.55 లక్షలుంది. సీ–కేటగిరీ ఫీజు ఏడాదికి రూ.23.10 లక్షలు. అంటే బీ–కేటగిరీ ఫీజుకు రెట్టింపు ఫీజు సీ–కేటగిరీ సీటుకుంది. అంటే ప్రైవేటు మెడికల్ కాలేజీలకు సీ–కేటగిరీ ఫీజుతోనే రెట్టింపు లాభం వస్తుంది. బీ–కేటగిరీ సీట్లకు రెండు విడతల కౌన్సెలింగ్, మాప్–అప్ రౌండ్ కౌన్సెలింగ్ పూర్తయ్యాక మిగిలే సీట్లు ఆటో మెటిక్‌గా ఎన్నారై కోటా సీట్లుగా మారిపోతాయని గతంలోనే సర్కారు జీవో ఇచ్చింది. ఈ జీవోను ఆధారం చేసుకొనే భారీ కుంభకోణానికి తెరలేచింది. పైగా నీట్ ర్యాంకుల నేపథ్యంలో రాష్ట్రంలోని బీ, ఎన్ఆర్ ఐ (సీ) కేటగిరీ సీట్లకు దేశంలోని ఏ రాష్ట్రానికి చెందిన విద్యార్థులైనా దరఖాస్తు చేసుకో వచ్చు. దీంతో బీ–కేటగిరీకి జరిగిన తొలి, రెండో విడతలతో పాటు మాప్–అప్ రౌండ్ కౌన్సెలింగ్ ఇతర రాష్ట్రాల విద్యార్థులను దళారులు చేర్పించారు. అందుకోసం దేశవ్యాప్తంగా అనేక ముఠాలు నడుస్తున్నాయి.

ఉచ్చులోకి విద్యార్థులు, కుటుంబ సభ్యులు

ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఈ ముఠాలతో ఒప్పందం చేసుకున్నాయి. నీట్‌లో మంచి ర్యాంకు వచ్చిన ఇతర రాష్ట్రాల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు దళారులు ఆశ చూపి వారిని ఈ ఉచ్చులోకి లాగారు. ఉదాహరణకు ఒక విద్యార్థికి నీట్‌లో మంచి ర్యాంకు వచ్చింది. అతను ఏ ఉత్తరప్రదేశ్‌లోనో రాజస్థాన్‌లోనో ప్రభుత్వ మెడికల్ కాలేజీలోనైనా లేదా ప్రైవేటు మెడికల్ కాలేజీలోనైనా సీటు సంపాదించాడనుకోండి. అక్కడ అతను చేరుతాడు. అలాగే ఆ విద్యార్థి తెలంగాణలోని ఏదో ఒక ప్రైవేటు మెడికల్ కాలేజీలో బీ–కేటగిరీ కౌన్సెలింగ్‌కు హాజరవుతాడు. అందుకోసం అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు కూడా తీసుకొస్తాడు. ఆ రాష్ట్రంలో విద్యార్థి చేరిన కాలేజీలో ఉన్న క్లర్క్‌లకు దళారులు 10–15వేలు ఇచ్చి ఒరిజినల్ సర్టిఫికేట్ల కలర్ జిరాక్స్‌లు తీసుకుంటారు. విచిత్ర మేంటంటే కలర్ జిరాక్స్ సర్టిఫికేట్లను ఆ కాలేజీలోనే పెట్టి ఒరిజినల్ సర్టిఫికేట్లతో తెలంగాణలోని కౌన్సెలింగ్‌లకు హాజరవుతారు. ఇక్కడ వచ్చిన సీట్లల్లో చేరిపోతారు. ఇలా ఆ విద్యార్థి రెండు చోట్లా సీట్లు పొంది చేరుతాడు. అన్ని రౌండ్ల కౌన్సెలింగ్‌లు పూర్తయ్యాక తెలంగాణలో తన సీటును రద్దు చేసుకుంటాడు. అయితే సీటు రద్దు చేసుకున్నందుకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయానికి రూ.3లక్షలు జరిమానా చెల్లించాలి. అలా చెల్లించి రద్దు చేసుకుంటారు. తిరిగి సొంత రాష్ట్రంలో తాను చేరిన కాలేజీకి వెళ్లి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇచ్చుకుంటాడు. దీంతో అతను తెలంగాణలో వదిలేసిన బీ–కేటగిరీ సీటు ఎన్నారై సీటుగా మారిపోతుంది. ఇలా రాష్ట్రంలో దాదాపు 100 ఎంబీబీఎస్ సీట్లల్లో దందా జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఉన్నతస్థాయి వర్గాల సమాచారం మేరకు ఈ దందాలో అనేక కాలేజీలు పాలుపంచుకున్నాయి. ఇక ఎన్నారై సీటును ఎంతకు అమ్ముకున్నా అడిగే నాథుడే లేడు. డిమాండ్‌ను బట్టి రూ.కోటి నుంచి రూ.కోటిన్నర వరకు కూడా వసూలు చేస్తున్నారు. ఒక యూపీ విద్యార్థి అక్కడ ప్రైవేటు మెడికల్ కాలేజీలో కన్వీనర్ కోటా

రూ.22 కోట్లు.. 150 రోజులు

- రాయపేట రిజర్వాయర్ తొలి ప్రయోగం
- ఎత్తిపోతల్లో ఐడీసీలో రోల్‌మోడల్

పెద్దపల్లి: ఎండిన బావులు.. నోరు తెరిచిన పొలాలు. వర్షం కురిస్తేనే ఆ గ్రామాల్లో పంటలు. లేకుంటే పొలాలన్నీ బీళ్లుగా కనిపిస్తాయి. ఇదంతా గతం.. ఇప్పుడు రాయపేట ఎత్తిపోతలతో వాగు అవతల గ్రామాలకు ఊరట లభించింది. ఎక్కడ చూసినా పచ్చని పంటలే. రైతు ముఖంలో చిరు నవ్వులే.. పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు మండలంగా ఉన్న కాల్వ శ్రీరాంపూర్ మండలం పరిధిలోని హుస్సేన్‌మియా వాగు నుంచి వృథాగా మానేరులో కలుస్తున్న నీటిని ఒడిసిపట్టి గంగారం వద్ద వాగుపై ఆనకట్ట నిర్మించారు. అక్కడ నుంచి రాయపేట ఎత్తిపోతల పథకంతో మండలం 12 గ్రామాల్లో పంట పొలాలు సస్యశ్యామలం కానున్నాయి. ఆ గ్రామాల్లోని రైతులకు సంబంధించిన ఐదు వేల ఎకరాల్లో పంట కావల్సిన సాగునీరు రాయపేట ఎత్తిపోతల పథకం ద్వారా అందుతుంది. కేవలం 150 రోజుల్లోనే రూ.22 కోట్లతో ప్రాజెక్టు నిర్మించి ఐడీసీ చరిత్రలో రాయపేట ఓ మైలురాయిగా నిలిచింది. ఒక్కోరోజు ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.10 నుంచి రూ.15 లక్షలు ఖర్చు చేశారు. రాయపేటగుట్టను తవ్వడం పైపులైన్ ఏర్పాటు చేయడం యంత్రాలను బిగించడం పనులన్నీ శరవేగంగా పూర్తి చేశారు. ఐడీసీ చరిత్రలోనే రాయపేట రిజర్వాయర్ రోల్‌మోడల్‌గా నిలస్తుందని ఐడీసీ ఇంజినీరింగ్ శాఖ ఈఈ రమేశ్ తెలిపారు.

రైతులతో కలసి రాయపేట రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

వాగుకు అడ్డుకట్ట వేసి..

ప్రభుత్వం సాధారణంగా ప్రాజెక్టులను నిర్మించినప్పుడు భూసేకరణకు పెద్ద ఎత్తున రైతులకు పరిహారం చెల్లించేది. ఇక్కడి రాయపేట రిజర్వాయర్ నిర్మాణంలో ఒక్క రైతు నుంచి గుంట భూమి కానీ, గుడిసెను కానీ భూసేకరణ కింద తీసుకోలేదు. దీంతో హుస్సేన్‌మియా వాగుకు అడ్డుకట్ట వేసి అక్కడి నుంచి సులభంగా 3,600 మీటర్ల పైపులైన్ వేసి రాయపేట రిజర్వాయర్‌ను నింపి అక్కడి నుంచి గ్రావిటీ, 5,200 మీటర్ల పైపుల ద్వారా నీళ్లను మళ్లిస్తున్నారు. ప్రస్తుతం కాల్వశ్రీరాంపూర్, పందిళ్ల, పెద్దంపేట, ఊషన్నపల్లి, గంగారం గ్రామాల్లోని 17 చెరువులు, కుంటలకు నీళ్లను విడుదల చేశారు. ఎస్సారెస్పీకి చివరి ఆయకట్టు కావడంతో సీజన్‌లో రైతులకు సరిపడా నీరు చేరడం లేదు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని చాలా కాలంగా కాల్వశ్రీరాంపూర్ సాగు నీటి సమస్య తీర్చాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగుతున్నాయి.

శాశ్వతమైన పరిష్కారం కోసం..

ఐడీసీ చైర్మన్ ఈదశంకర్‌రెడ్డి కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందినవారు కావడంతో అక్కడి సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు హుస్సేన్‌మియా వాగు నుంచి మోటార్ల ద్వారా లిఫ్ట్ ఏర్పాటు చేసి రాయపేట గుట్టపై ప్రాజెక్టు నిర్మించాలని రెండేళ్ల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలసి ఒప్పించారు. ఐడీసీ చరిత్రలోనే తొలి సారిగా రిజర్వాయర్‌కు అనుమతి టీఆర్ఎస్ ప్రభుత్వమే ఇచ్చింది. గత ప్రభుత్వాల కాలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసినా తక్కువ సమయంలోనే మోటారు కాలిపోవడం పైపులైన్ లీకేజీలు ఏర్పడటంతో వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకున్న ఇంజినీరింగ్ అధికారులు నాసిరకం పైపులకు బదులు డక్‌ఐరన్ పైపులను వాడేందుకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే రాయపేట ప్రాజెక్టుకు నీళ్లు ఇప్పించేందుకు నాలుగు 150 హెచ్‌పీల మోటార్లను అమర్చారు. ప్రస్తుతం మూడు మోటార్లు నడుస్తున్నాయి. మరో మోటారును అత్యవసర పరిస్థితులప్పుడు ఉపయోగిస్తారు. ట్రయల్‌రన్‌గా గోపాలకుంట, చౌటకుంట, బర్రెల కుంట, మల్లయ్యకుంట, నీలకంఠం చెరువు పెండ్లోని కుంట, కోడలకుంట, దూదేకుల కుంట, చింతలకుంట ఇంకా పలు కుంటల చెరువుల్లో నీరు నింపే కార్యక్రమం నింపే కార్యక్రమం పూర్తి చేశారు.

రెండు పంటలు గ్యారంటీ

వానకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే పంటలు పండేది. ఎస్సారెస్పీ కాల్వలు ఉన్నప్పటికీ మా గ్రామాల వరకు పంటకు సరిపడా నీళ్లు వచ్చేవి కాదు. నీళ్ల కోసం రైతులు అనేకసార్లు రోడ్డెక్కారు. ఇప్పుడు రాయపేట ప్రాజెక్టు ద్వారా గ్రావిటీ నుంచి చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. రెండు పంటలు పండుతాయని సంతోషిస్తున్నాం.

దాసరి తిరుపతి, లక్ష్మీపురం రైతు

భూములు అమ్ముకునే రోజులు పోయాయి

ప్రతి వ్యవసాయ సీజన్‌లో నష్టపోయిన రైతులు తిరిగి వచ్చే సీజన్‌లో భూములు అమ్మేస్తామంటూ అమ్మకానికి పెట్టేవారు. రాయపేట రిజర్వాయర్ రావడంతో చుట్టుపక్కల గ్రామాల రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుంది. ఇప్పుడు భూములు అమ్మేవారు ఇక ఉండే అవకాశం లేదు. రిజర్వాయర్‌ను మరింత అభివృద్ధి చేస్తే కాల్వశ్రీరాంపూర్ నుండి చిన్నరాత్‌పల్లి, మొట్లపల్లి గ్రామాలకు, ఇటు పెగడపల్లి, నాంసాని పల్లె, అబ్బిడిపల్లె గ్రామాలకు నీటికి కొదువ లేకుండా పోతుంది.

– బండ మల్లారెడ్డి, ఊషన్నపల్లి రైతు

సీఎంను మరో 10 కోట్లు కోరుతా..

ప్రస్తుతం మండల కేంద్రంతోపాటు ఆరేడు గ్రామాల్లోని చెరువులు, కుంటలు నింపాం. రెండో దశ ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.10 కోట్లు ముఖ్యమంత్రిని కలిసి అభ్యర్థిస్తా. కాల్వశ్రీరాంపూర్ వాగు ఇవతల గ్రామాల్లో కరువును లేకుండా చేస్తా. రాయపేట గుట్టకు సమీపంలోని ఓదెల మండలంలోని ఐదారు గ్రామాలకు ఇదే ప్రాజెక్టు గ్రావిటీ ద్వారా చెరువులు, కుంటలు నీరందించడానికి అంచనాలు సిద్ధం చేస్తున్నాం. ఈ విషయాలన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఒప్పిస్తా.

ఈద శంకర్‌రెడ్డి, ఐడీసీ చైర్మన్

పిల్లల ఆరోగ్యం మరింత భద్రం!

- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు వైద్య పరీక్షలు
- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాలు
- సెప్టెంబర్‌లో నెల రోజులు హెల్త్ డ్రైవ్‌కు శ్రీకారం

సాక్షి, హైదరాబాద్: గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీజనల్ వ్యాధులబారిన పడకుండా ముందస్తు చర్యలకు దిగింది. ప్రస్తుతం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. సెప్టెంబర్ నెలలో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని సమీక్షించిన తర్వాత అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారు. ప్రస్తుతం గురుకుల పాఠశాలల్లో స్టాఫ్ నర్సులున్నప్పటికీ... స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ఈ వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈమేరకు ప్రభుత్వం సంక్షేమ శాఖలకు సూచనలు చేసింది. ఇటీవల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈమేరకు నిర్ణయించారు. ఇటు రెండ్రోజుల క్రితం రాష్ట్రానికి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ నందకుమార్ సాయి ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను ఆదేశించారు.

నెలంతా ప్రత్యేక డ్రైవ్

గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు వచ్చే నెలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. నెలరోజుల్లోగా రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలన్నింటినీ పర్యటించి విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలించాలి. ఈ ప్రక్రియ సెప్టెంబర్ నెలలో 100 శాతం పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తర్వాత అవసరమైతే వైద్య పరీక్షలు చేస్తారు. ఆ తర్వాత పరీక్షల తాలూకు ఫలితాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తేలితే వెంటనే అంబులెన్స్‌ను పిలిపించి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేస్తారు. విద్యార్థులకు సాధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత ఐరన్, కాల్షియం, బికాంప్లెక్స్ టాబ్లెట్లు పంపిణీ చేస్తారు.

సొసైటీలకు నివేదికలు

విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసిన తర్వాత ఆయా నివేదికలను జిల్లా సంక్షేమాధికారి/గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్లకు వివరాలను సమర్పిస్తారు. వీటిని జిల్లా స్థాయిలో క్రోడీకరించి ఆయా నివేదికలను రాష్ట్ర కార్యాలయాలకు పంపిస్తారు. అక్కడ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన నివేదికనలను క్రోడీకరించి రాష్ట్రస్థాయి నివేదికను తయారు చేసి వైద్యశాఖ ద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తారు. ఈ నివేదికలు అక్టోబర్ రెండో వారంలోగా ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉందని వైద్యశాఖ ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు.

ముంపు గ్రామాల నుంచే మలిదశ ఉద్యమం

బోయినపల్లి: ముంపు గ్రామాల నుంచే మలి దశ ఉద్యమం ప్రారంభం కావాలని అఖిలపక్ష నేతలు పిలుపునిచ్చారు. శ్రీ రాజరాజేశ్వర ప్రాజెక్టు (మధ్యమానేరు) నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలకు రూ.5.04 లక్షల పరిహారం, ఇతర ప్రయోజనాలు సాధించేందుకు ప్రగతి భవన్ ముట్టడించి, సీఎం ఫామ్‌హౌస్‌లో ముంపు గ్రామాల జెండా పాతుదామని చెప్పారు. ముంపు సమస్యల పరిష్కారం కోసమ అవసరమైతే చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టాలన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాకలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం జరిగిన సభలో అఖిలపక్ష నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, బీజేపీ నేతలు బండి సంజయ్ కుమార్, వివేక్, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం, సీపీఐ నేత చాడ వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

చింతమడకలో సెంటు భూమి అడిగారా?: రేవంత్

ఎంపీ రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మధ్యమానేరు నిర్వాసితులు చింతమడకలో సెంటు భూమి అడిగారా? గజ్వేల్‌లో భూమి అడిగారా? అని ప్రశ్నించారు. ఏమి అడగని చింతమడక వాసులకు ఇంటికి రూ.పది లక్షలు ఇస్తామన్న సీఎం కేసీఆర్.. నిర్వాసితులకు తాను ఇచ్చిన రూ.5.04 లక్షల పరిహారం హామీ నెరవేర్చక పోవడం అన్యాయమని పేర్కొన్నారు. నిర్వాసితులకు అండగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. టి.జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ముంపు గ్రామాల సమస్యలపై అసెంబ్లీ, శాసన మండలిలో నిలదీస్తామన్నారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రాజెక్టు పరిశీలనకు వచ్చినప్పుడు నిర్వాసితులు వారి గ్రామాల్లో బ్లాక్ బెలూన్స్ ఎగరవేసి తమ నిరసన తెలపాలన్నారు.

దమ్ముంటే రోడ్డుమార్గంలో రా! : బండి సంజయ్

ఎంపీ బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రాజెక్టు ప్రారంభానికి సీఎం కేసీఆర్ రోడ్డుమార్గంలో రావాలని, నిర్వాసితులు తమ సత్తా చూపుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ముంపు గ్రామాల యువత ఉపాధికి పరిశ్రమలు నెలకొల్పే ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇల్లంతకుంట మండలం కందికట్కూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

సమస్యల సాధన కోసం ప్రగతిభవన్ ముట్టడి

- నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తాం
- మధ్యమానేరు నిర్వాసితుల సభలో అఖిలపక్షం నేతలు

సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక సభలో సంఘీభావం తెలుపుతున్న అఖిలపక్ష నేతలు

తూటా.. తుస్సుమంది!

మంత్రి ఈటలపై రేవంత్, సంజయ్ విసుర్లు

బోయినపల్లి: మంత్రి ఈటల రాజేందర్‌పై ఎంపీలు రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌కుమార్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈటలన్నా.. ఇదేందన్నా అంటూనే తమదైన శైలిలో చురకలు అంటించారు.'ఉదయం మాటల తూటలు పేల్చావ్.. సాయంత్రానికల్లా తుస్సుమనిపించావ్'అని ఎద్దేవా చేశారు. రేవంత్ మాట్లాడుతూ, ఈటలన్నా.. మేం గులాబీ సైనికులం కాదు.. గులాబీ జెండాకు ఓనర్లమని చెప్పినవ్.. ఎవరి భిక్షతో ఎదగలేదని మాట్లాడితే.. టీఆర్ఎస్‌లో పెద్దకంపరం పుట్టి లావా బద్దలైందని, ఇక టీఆర్ఎస్ కథ అయిపోయిందని.. పార్టీలో ముసలం మొదలైందని అందరూ భావించారని పేర్కొన్నారు. అయితే కేటీఆర్ ఫోన్ చేయడంతో సైలెంట్ అయ్యావని, 'ఈటల అన్న.. ఇదేందన్నా..'అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ నిర్వాసితుల ఉద్యమ వేదికగా ఈటల రాజేందర్ టీఆర్ఎస్‌ను వదిలి బయటకు రావాలని డిమాండ్ చేశారు. లోపల ఉన్న అక్కసును బయటకు తీసి నిర్వాసితుల పక్షాన పోరాటంతో కలిసి రావాలని కోరారు.

నిర్వాసితుల కన్నీళ్లు చూడండి: కోదండరాం

టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రాజెక్టులో నీటిని చూస్తున్నారని నిర్వాసితుల కన్నీళ్లను చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ సీపీఐ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తదితరులు ప్రసంగించారు.

యాదాద్రికి ద్వారాల బహూకరణ

యాదగిరికొండ: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పునర్నిర్మాణంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన మంతెన నాగరాజు అనే భక్తుడు రెండున్నర కోట్ల రూపాయలతో గర్భాలయ ప్రధాన ద్వారాలను తయారు చేయించి బహూకరించారు. శుక్రవారం బహూకరణ పత్రాలను ఆలయ ప్రధానార్చకుడు లక్ష్మీనర్సింహాచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారాలను నాణ్యమైన టేకు కలపతో తయారు చేయించినట్లు తెలిపారు. ఈ ద్వారాలను మహాబలిపురం నుంచి వచ్చిన సుమారు 70మంది నిపుణులు రూపొందించారని తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన మంగళవాయిద్యాలతో ద్వారాలను యాదాద్రికి తీసుకువస్తామన్నారు. అందమైన పద్మాలు, ఇతర నగిషీలతో వీటిని రూపొందించారు.

అందుబాటులో మరో రెండు అర్బన్ పార్కులు

దమ్మాయిగూడ, మేడిపల్లిలో పార్కులను ప్రారంభించిన ఇంద్రకరణ్, మల్లారెడ్డి

సాక్షి, హైదరాబాద్: రోజువారీ బిజీ జీవితం నుంచి హైదరాబాద్ మహానగర వాసులకు సాంత్వన చేకూర్చడానికి మరో రెండు అటవీ ఉద్యానవనాలు (అర్బన్ ఫారెస్ట్ పార్కులు) అందుబాటులోకి వచ్చాయి. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో ఆరోగ్య వనం, మేడిపల్లిలో జటాయు పార్కులను అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఒత్తిడిని అధిగమించేందుకు, యాంత్రిక జీవనం నుంచి కొద్దిసేపు ఆటవిడుపుగా గడిపేందుకు అర్బన్ ఫారెస్ట్ పార్కులు దోహదం చేస్తాయని ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడవుల పెంపకం, అటవీ భూముల రక్షణకు పెద్దపీట వేస్తోందన్నారు. నగరంలో స్వచ్ఛమైన గాలికోసం హైదరాబాద్‌కు నలువైపులా ప్రభుత్వం 'అర్బన్ లంగ్ స్పేస్'పేరిట రిజర్వ్ ఫారెస్టులను అభివృద్ధి చేస్తోందని ఆయన వివరించారు. దమ్మాయిగూడలో 298 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో రూ.74 లక్షల వ్యయంతో బెంచ్‌లు, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, యోగా షేడ్, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ పార్కుల్లో ఫుడ్ కోర్ట్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ గేమ్‌జోన్ ఏరియా ఏర్పాటు చేస్తామని మంత్రి మల్లారెడ్డి తెలిపారు.

భారతీయ ఖాద్య నిగమ్ FOOD CORPORATION OF INDIA
ప్రాంతీయ కార్యాలయం, 3వ అంతస్తు, HACA భవన్, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్-500004
No.S&S.2(1)/OMSS(D)/Wheat/2019-20Date:29.08.2019
సూచనా/ ప్రకటన
2019 సెప్టెంబర్ నెలలో వారం రోజులకు ఒకసారి ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా OMSS (D) క్రింద గోధుమల అమ్మకానికి FCI వద్ద జాబితాలో చేర్చబడిన సాంకేతికంగా అర్హత గల బల్క్ వినియోగదార్లు/ట్రేడర్స్ నుంచి బిడ్స్ కోరబడుచున్నవి. తదుపరి వివరాలు www.fci.gov.in/tender.php & www.valuejunction.in/fci లో లభిస్తాయి.
General Manager (Telangana)

జస్టిస్ సంజయ్‌కుమార్ బదిలీపై బార్ అసోసియేషన్ నిరసన

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్‌ను పంజాబ్–హరియాణా హైకోర్టుకు బదిలీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టు బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్ తర్వాత రెండో స్థానంలో సీనియర్ న్యాయమూర్తిగా జస్టిస్ సంజయ్‌కుమార్ ఉన్నారు. సీనియర్ న్యాయమూర్తిని ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించి బదిలీ చేయకుండా మరో హైకోర్టుకు న్యాయమూర్తిగా పంపడాన్ని తీవ్రంగా ఖండించింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన న్యాయమూర్తులు ఎవరూ ఏ హైకోర్టులోనూ ప్రధాన న్యాయమూర్తిగా లేరని, ఇప్పుడు ఆ అవకాశం ఉన్నా కేవలం న్యాయమూర్తి హోదాలోనే బదిలీ చేయడమేంటని అసోసియేషన్ కార్యనిర్వాహక కమిటీ సమావేశం ప్రశ్నించింది. శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యకరణ్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కమిటీ, జస్టిస్ సంజయ్‌కుమార్ బదిలీని ఖండిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది.

బ్రాహ్మణ సంక్షేమ పథకాల దరఖాస్తు గడువు పొడిగింపు

సాక్షి, హైదరాబాద్: బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలోని పథకాలకు దరఖాస్తు గడువును పొడిగించారు. బ్రాహ్మిణ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ స్కీమ్, వివేకానంద విదేశీ విద్య పథకం, శ్రీ రామానుజ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం, వేద పాఠశాలలు, వేద విద్యార్థులకు ఆర్థిక సహాయ పథకాలకు సంబంధించి దరఖాస్తు గడువును సెప్టెంబరు 20 వరకు పొడిగించినట్లు పరిషత్ అడ్మినిస్ట్రేటర్ రఘురామ శర్మ తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No. 11/SEK/2019-20 తేదీ: 26.08.2019
ఖమ్మం జిల్లాలోని ఖమ్మం వద్ద 7 కోర్ట్ భవనముల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గల బిడ్డర్లు టెండర్ షెడ్యూల్‌ను ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరు తేదీ: 16.09.2109న లేదా ఆలోగా మ. 3.30 గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ (R&B), ఖమ్మం సర్కిల్ :: ఖమ్మం
DIPR Ro. No. 1034-DP/CL/Advt/1/2019-20, Dt: 30.08.2019

తెలంగాణ ప్రభుత్వం
రహదార్లు మరియు భవనముల శాఖ
టెండర్లు కోరుతూ ప్రకటన
సూపరింటెండింగ్ ఇంజినీర్(R&B) నల్గొండ CTN.No.50-51/TS/T1/2019-20, తేది: 27-08-2019
పని పేరు & అంచనా మొత్తం: (1) సూర్యాపేట జిల్లాలోని దురాజ్‌పల్లి వద్ద లింగమంతులస్వామి దేవాలయం వద్ద గెస్ట్‌హౌస్‌లో 1వ అంతస్తు నిర్మాణం-రూ.20.00 లక్షలు. (2) సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట వద్ద MLA క్యాంప్ ఆఫీస్ ప్రెమిసెస్‌లో మీటింగ్ హాల్ నిర్మాణం-రూ.30.00 లక్షలు. టెండరుదార్లు టెండరు షెడ్యూల్స్‌ను 31-08-2019న మ.3:30 గం. నుండి ఇ-మార్కెట్‌ప్లేస్ అంటే https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 07-09-2019న మ.3:30 గం.వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అంటే https://tender.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ R&B, రీజినల్ ఆఫీస్, నల్గొండ
DIPR Ro.No.1038-DP/CL/Advt/1/2019-20, Dt:30-08-2019

చెప్పులు, పాసుపుస్తకాల క్యూ

యూరియా కోసం 'వరుస' కష్టాలు

వెంకటాపురం(ఎం)/సారంగాపూర్/ఎల్లారెడ్డిపేట: సరిపడా యూరియా రాకపోవడంతో రైతులు 'వరుస'కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ములుగు జిల్లా వెంకటాపురం (ఎం) పీఏసీఎస్ కేంద్రానికి గురువారం రాత్రి 440 బస్తాల యూరియా రావడంతో శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. ఉదయం 7 గంటల వరకు వరుసలో నిలబడిన వారు ఓపిక లేక తమ చెప్పులను వరుస క్రమంలో పెట్టారు. కొందరు తువ్వాలాలను, మరికొందరు తల రుమాళ్లను లైన్‌లో ఉంచారు. అలాగే.. జగిత్యాల జిల్లా సారంగాపూర్‌లో పాసుపుస్తకాల జిరాక్స్ ప్రతులను క్యూలో పెట్టారు. ఒక్కో పాసుపుస్తకానికి రెండు యూరియా బస్తాల చొప్పున అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ సొసైటీ వద్ద రైతులు రాత్రి వరకు యూరియా కోసం పడిగాపులు కాశారు.

క్లుప్తంగా...

కేసీఆర్‌వన్నీ అబద్ధాలే

సాక్షి, హైదరాబాద్: పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిలోగా పూర్తి చేస్తామని పాలమూరు సభలో సీఎం కేసీఆర్ చెప్పిన వన్నీ అబద్ధాలేనని మాజీ మంత్రి, బీజేపీ నేత డీకే అరుణ పేర్కొన్నారు. ఆరేళ్లక్రితం కూడా కేసీఆర్ ఇదే మాట చెప్పారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..ప్రాజెక్టుల్ని అడ్డుకునేందుకు కొందరు ప్రగతి నిరోధక శక్తులు కేసులేశారని కేసీఆర్ పేర్కొన్నారని, అయితే వారంతా కేసీఆర్ సభలో ఆయన పక్కనే కూర్చున్నారన్నారు. నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా ప్రాజెక్టుల కోసం పోరాడింది తానేనన్నారు. బీజేపీని ఒక్కమాట అన్నా ఊరుకునేది లేదని, ఖబడ్దార్ కేసీఆర్ అంటూ సవాల్ విసిరారు. బీజేపీ అధికార ప్రతినిధి కృష్ణసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈటల రాజేందర్‌కు తెలంగాణ బీజేపీ సంఘీభావం తెలుపుతోందన్నారు. టీఆర్ఎస్‌లో రాజకీయ అనిశ్చితి మొదలైందని, పార్టీలోనే కాదు, ప్రభుత్వంలోనూ గ్రూపులున్నాయని అర్థమైందన్నారు.

సాగునీరు కోసం 1న బహిరంగ సభ



సాక్షి, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించాలని కోరుతూ సెప్టెంబర్ 1న లక్ష్మీదేవిపల్లి వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ సభకు పార్టీలకు అతీతంగా హాజరు కావాలని, రైతుల కోసమే ఈ పోరాటమన్నారు.

అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పాలి

సాక్షి, హైదరాబాద్: విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి జరిగిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం స్పందించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతిపక్షాల ప్రశ్నలకు సీఎం, మంత్రులు సమాధానం చెప్పకుండా సీఎండీ ప్రభాకర్‌రావుతో మాట్లాడిస్తున్నారని విమర్శించారు. అవినీతిపై రేవంత్ రెడ్డి ప్రశ్నించినందుకు ప్రభాకర్‌రావు తన ఉద్యోగులతో ధర్నా చేయిస్తున్నారని ఆరోపించారు.

ప్రాజెక్టుల అవినీతిపై విచారణ జరపాలి: నాగం

సాక్షి, హైదరాబాద్: నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను నిలుపుదల చేయాలని తాను ఏనాడు కోర్టులను ఆశ్రయించలేదని, కేవలం ఆ ప్రాజెక్టుల టెండర్లలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరానని కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి స్పష్టంచేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అవగాహనలేని వారికి టెండర్లు కట్టబెట్టారని విమర్శించారు. సీఎం కేసీఆర్ వచ్చి కనీసం పంపింగ్ స్టేషన్ చూడలేదని, రాజకీయ జీవితం ఇచ్చిన మహబూబ్‌నగర్‌కు ఆయన ఏమీ చేయలేదని ఆరోపించారు. మూడేళ్లలో 5 వేల కోట్లు పైగా ఖర్చు చేశారని తెలిపారు. ఖరీఫ్‌కు నీళ్లు ఇవ్వకపోతే ముక్కు నేలకు రాస్తానన్న సీఎం.. ఆ మాట నిలబెట్టుకోవాలన్నారు.

హైదరాబాద్ నీ జాగీరా?

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో భూములను అమ్మి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మిస్తామని సీఎం కేసీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి నిరంజన్ అన్నారు. భూములు అమ్మడానికి హైదరాబాద్ ఏమైనా నీ జాగీరా అని సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ ఓవైపు చారిత్రక కట్టడాలను కూల్చుతూ, మరోవైపు విలువైన భూములను అమ్ముతూ హైదరాబాద్‌కు చరిత్ర లేకుండా చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్ అవసరాలకు ప్రభుత్వ భూములు ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందని, దీనిపై సీఎం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఆ అమ్మకాలపై చర్యలు తీసుకోండి: తమ్మినేని

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయ ఉపకరణాలు, క్రిమిసంహారక మందుల వ్యాపారాన్ని ఆన్‌లైన్‌లో కొనసాగించకుండా రాష్ట్రప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన 'గ్లేపో సెట్‌పాస్'క్రిమి సంహారక మందును అమెజాన్ సంస్థ ఆన్‌లైన్‌లో విక్రయిస్తోందని పేర్కొంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఈ మందు విక్రయాలను నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

లుక్కుండాలె... లెక్కుండాలె...!

సాహసక్రీడలపై కేంద్రం విధివిధానాలు

ఇష్టం వచ్చినట్టు నిర్వహించే తీరుకు చెక్

ప్రత్యేకంగా 29 ఆటలకు కొత్త గైడ్‌లైన్స్

ట్రెక్కింగ్, సైక్లింగ్, బైక్ రేసింగ్, గో కార్టింగ్... ఏదైనా అనుమతి తప్పనిసరి

నిర్వహణ సంస్థలకూ రిజిస్ట్రేషన్ ఉండాల్సిందే

ఇక ఇష్టారాజ్యంగా సాహసక్రీడలు నిర్వహించడం కుదరదు. వీటిపై ఓ లుక్కు.. వీటికో లెక్కుండాలని కేంద్రం స్పష్టం చేసింది. విధివిధానాలు రూపొందించింది. భూపాలపల్లి జిల్లాలోని పాండవులగుట్టతోపాటు భువనగిరి గుట్ట వద్ద ట్రెక్కింగ్ చేస్తున్న యువకులు కనిపిస్తారు.. ఈ ట్రెక్కింగ్‌కు సారథ్యం వహిస్తున్న సంస్థ ఏంటి? వికారాబాద్ సమీపంలోని అనంతగిరి గుట్టల్లో తరచూ మోటారు సైకిల్, సాధారణ బైసికిల్ రేసులు కనిపిస్తాయి. కానీ, వీటిని నిర్వహిస్తున్నదెవరు? వీటి గురించి తెలంగాణ పర్యాటకశాఖ వద్ద ఎలాంటి సమాచారం ఉండదు. దీనిపై కేంద్రప్రభుత్వం సీరియస్ అయింది. సాహస క్రీడలు నిర్వహిస్తున్న సంస్థలేవో కూడా సమాచారం లేకుండా పర్యాటకశాఖ ఉండటమేంటని ప్రశ్నించింది. ఇక నుంచి సాహస క్రీడలకు సంబంధించి విధివిధానాలను అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది.

– సాక్షి, హైదరాబాద్

ఇలా ఉండాల్సిందే....

- ఇక నుంచి సాహసక్రీడలు నిర్వహించే సంస్థలన్నీ తెలంగాణ పర్యాటకశాఖలో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలి.
- ఎక్కడ ఎలాంటి క్రీడలు నిర్వహించబోతున్నారో ముందుగా స్థానిక పర్యాటక శాఖ కార్యాలయంలో సమాచారమిచ్చి అనుమతి పొందాలి
- ఆయా క్రీడలకు సంబంధించి కనీసం మూడేళ్ల నిర్వహణ అనుభవం ఉన్నట్టుగా పర్యాటక శాఖ నుంచి సర్టిఫికెట్ పొందినవారే వాటి నిర్వహణకు అర్హులు
- నిర్వాహకులు, కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేవారు ఆయా క్రీడల్లో కనీస శిక్షణ తీసుకుని ఉండాలి. వారు కనీస విద్యార్హతలను కూడా కలిగి ఉండాలి
- పర్యాటక శాఖ నిర్దేశించిన నాణ్యత ఉన్న పరికరాలనే వినియోగించాలి. వాటిల్లో పాల్గొనేవారు కచ్చితంగా హెల్మెట్లు లాంటి రక్షణపరికరాలు వాడాలి.
- క్రీడలు నిర్వహించే ప్రాంతంలో ప్రమాద నియంత్రణ పరికరా లుండాలి. గాయపడ్డవారికి ప్రాథమిక చికిత్స చేసేందుకు అవసరమైన మెడికల్ కిట్స్ అందుబాటులో ఉండాలి

ఎవరు పడితేవారు నిర్వహించొద్దు....

రాష్ట్రంలో రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్, మోటారు బైక్స్ రేసింగ్, సైక్లింగ్, టెర్రయిన్ కార్ స్పోర్ట్స్... ఇలాంటివి చాలా ప్రాంతాల్లో జరుగుతున్నాయి. కొన్ని సంస్థలు ప్రత్యేకంగా స్థలం ఏర్పాటు చేసుకుని గో కార్టింగ్‌లు నిర్వహిస్తున్నాయి. పర్యాటకులు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నాయి. కొన్నిసంస్థలు క్లబ్‌గా ఏర్పడి సభ్యులను చేర్చుకుని తరచూ సైక్లింగ్, బైక్ రైడింగ్ లాంటివి నిర్వహిస్తున్నాయి. వీటిల్లో ధనార్జన లక్ష్యంగా లేకున్నా, సాహసక్రీడలను నిర్వహించే కుతూహలం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సైక్లింగ్, ట్రెక్కింగ్ లాంటి భూమి మీద నిర్వహించే 15 రకాల సాహస క్రీడలు, నీటిలో, గాలిలో నిర్వహించే 7 చొప్పున క్రీడలకు సంబంధించి ఈ విధివిధానాలను సిద్ధం చేసింది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలంటే ఈ సాహస క్రీడలను విస్తృతం చేయాలని గతంలోనే కేంద్ర పర్యాటక శాఖ నిర్ణయించింది. దీనికి తగ్గట్టుగా దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో స్థానిక వనరుల ఆధారంగా సాహస క్రీడలు పెరిగిపోయాయి. ప్రస్తుతం ఆ రూపంలో 430 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తోందని అంచనా వేసింది. ఇది వచ్చే కొద్ది సంవత్సరాల్లో ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. కానీ, మనదేశంలో చాలా ప్రాంతాల్లో కనీస జాగ్రత్తలు తీసుకోకుండా వీటిని నిర్వహిస్తున్న తీరును గుర్తించింది. నాణ్యమైన వస్తువులు వాడకపోవటం, అంతర్జాతీయంగా నిర్ధారించిన జాగ్రత్తలు తీసుకోకపోవటం, ముందస్తు అనుమతులు లేకపోవటాన్ని కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. విదేశీ పర్యాటకులు సైతం వీటిపై ఫిర్యాదు చేస్తున్నట్టు పేర్కొంది. చాలా చోట్ల కనీస జాగ్రత్తలు లేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని కొత్త విధివిధానాలను రూపొందించింది.

కేంద్రం గైడ్‌లైన్స్ అనుసరించాల్సిందే

'సాహస క్రీడల విధివిధానాలపట్ల కేంద్ర పర్యాటక శాఖ కచ్చితంగా వ్యవహరిస్తోంది. ఇది మంచి పరిణామమే. ఇటీవలే ఢిల్లీలో దీనిపై సదస్సు నిర్వహించి ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు కూడా లేకుండా ఎవరికి వారుగా వాటిని నిర్వహించే పద్ధతి ఇక ఉండదు. దీనిపై నిర్వాహకులకు కూడా త్వరలో స్పష్టతనిస్తాం'

మనోహర్, ఎండీ, టీఎస్‌టీడీసీ

ఆక్వాలో నంబర్‌వన్‌కు చేరాలి

- **సముద్ర ఉత్పత్తుల్లో ప్రపంచంలో మనది రెండో స్థానం**
- **ఆక్వా ఆక్వేరియా ఇండియా ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**
- **మత్స్యకారులకు 70-90 శాతం రాయితీలు: మంత్రి తలసాని**
- **ఏపీ నుంచే 60 శాతం విదేశీ మారక ద్రవ్యం: ఏపీ మంత్రి మోపిదేవి**

సాక్షి, హైదరాబాద్: సముద్ర ఉత్పత్తుల రంగంలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉందని, మొదటి స్థానానికి చేరుకోవాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ఆక్వా రంగంలో ఉత్పాదక సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ప్రపంచంలో నంబర్ వన్‌కు చేరేందుకు కృషి జరగాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న జల వనరులను 40 శాతమే ఆక్వాకల్చర్‌కు వినియోగించుకుంటున్నామని అన్నారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎంపీఈడీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం హైటెక్స్‌లో ఏర్పాటైన ఆక్వా ఆక్వేరియా ఇండియా-2019 ప్రదర్శనను వెంకయ్యనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ఆక్వా ఉత్పాదకతను పెంచేందుకు కూడా ఎంపీఈడీఏ లాంటి సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా సంస్థలు కృషి చేయాలని సూచించారు. మెరుగైన ఫిషరీస్ మేనేజ్‌మెంట్ పద్ధతులను రూపొందించుకుని, ఖచ్చితమైన అమలు కోసం కృషి జరగాలన్నారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆక్వా రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని, వారికి లాభాల్లో తగిన వాటా ఉండేలా విధానాల రూపకల్పన జరగాలన్నారు. దేశంలో ఆహార సమృద్ధి ఉన్నప్పటికీ, ప్రొటీన్ సహిత పోషకాహారంలో సముద్ర ఉత్పత్తులను మించిన ఆహారం మరోటి లేదని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. సంప్రదాయ ఆహార పద్ధతులే సరైనవని, ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'ఫిట్ ఇండియా'కార్యక్రమం ఉద్యమంగా మారాలని పిలుపునిచ్చారు. భౌతికంగా ఫిట్‌గా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉంటామని పేర్కొన్నారు. ఫిట్‌నెస్, యోగాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆహార అలవాట్లను పునఃసమీక్షించుకోవాల్సిన సమయం అసన్నమైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధక రంగ అభివృద్ధికి చేపట్టిన చర్యలు అభినందనీయమని ప్రశంసించారు. ఆక్వారంగంలో జరిగే పరిశోధనలు ఆ రంగం రైతులకు ఉపయోగపడాలని ఉపరాష్ట్రపతి ఉద్బోధించారు.

60 శాతం విదేశీ మారక ద్రవ్యం ఏపీ నుంచే...

సువిశాల సముద్రతీరమున్న ఆంధ్రప్రదేశ్ నుంచే ఆక్వా రంగంలో 60 శాతం విదేశీ మారకం వస్తోందని ఆ రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి మోపిదేవి వెంకటరమణ వెల్లడించారు. ఏపీలో 14.5 లక్షల మంది ఈ రంగంతో ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ రంగం ఒడిదుడుకులను ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో డీజిల్ రాయితీని పెంచడం, నాణ్యమైన సీడ్‌ను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హేచరీస్‌కు సంబంధించి నాణ్యమైన సీడ్ అందించేందుకు ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు ఎంపీఈడీఏ సహకరించాలని కోరారు. వైరస్ వ్యాప్తి నివారణకు పాలిమర్ కిట్స్ పంపిణీలో ప్రైవేట్ సంస్థలను కూడా అనుమతించాలని సూచించారు. మెరైన్ రంగంలో మార్పులు చేసి ఆధునిక పరిజ్ఞానాన్ని మత్స్యకారులకు అందుబాటులోకి తేవాలని ఎంపీఈడీఏకు చెప్పారు.

ఆక్వా ఆక్వేరియా ఇండియా-2019 ప్రదర్శనను ప్రారంభిస్తున్న వెంకయ్యనాయుడు. చిత్రంలో ఏపీ, తెలంగాణ మంత్రులు మోపిదేవి, తలసాని తదితరులు

అభివృద్ధికి పలు చర్యలు...

తెలంగాణలో మత్స్యరంగ అభివృద్ధికి పలు చర్యలు చేపట్టినట్లు ఆ రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మత్స్యరంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం కల్పించినట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఫిషరీస్ అభివృద్ధి పథకం కింద మత్స్యకారులకు 70-90 శాతం రాయితీతో పరికరాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు ఎంపీఈడీఏ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆక్వారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం, ప్రైవేట్ రంగం అమలు చేస్తున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగంలో విశేష కృషి చేసిన 10 మంది రైతులకు ఉపరాష్ట్రపతి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాశ్, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, పశుసంవర్ధక కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, కమిషనర్ సువర్ణ, వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో 200 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.

కాళేశ్వరంపై సీఎంవన్నీ అబద్ధాలే

- **రూ.80వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీరివ్వలేదు**
- **ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు**

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతలపై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలేనని కాంగ్రెస్ శాసనసభా పక్షనేత భట్టి విక్రమార్క ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిందని చెబుతున్న సీఎం.. ఆ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకైనా నీరిచ్చారా అని ప్రశ్నించారు. 'కేసీఆర్ చెబుతున్న కాళేశ్వరం పెద్ద మోసం.. మహా అబద్ధం, కేవలం మాటల గారడీతో ప్రజలను మభ్య పెడుతున్నారు'అని దుయ్యబట్టారు. శుక్రవారం సీఎల్పీ కార్యాలయంలో మాట్లాడారు. అనంతరం గాంధీభవన్ ప్రాంగణంలోని ఇందిరాభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ సమావేశంలోనూ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. సీఎం చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, శ్రీపాద ఎల్లంపల్లి, అక్కడి నుంచి మెదక్, నల్లగొండ జిల్లాలో రిజర్వాయర్, చివరగా ఎస్సారెస్పీకి నీళ్లు పారితేనే ప్రాజెక్టు పూర్తయినట్లు అవుతుందని చెప్పారు. కానీ ఇప్పటివరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ పనులే పూర్తి చేసి దాదాపు రూ.80 వేల కోట్లు ఖర్చు పెట్టారని, అయినా ఒక్క

ఎకరాకూ నీళ్లు అందించలేదని మండిపడ్డారు. కేసీఆర్ చెబుతున్న ప్రకారం ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో నాలుగైదు లక్షల కోట్ల రూపాయలు కావాలని వివరించారు. ప్రాజెక్టుకు తెచ్చిన అప్పులన్నీ కమర్షియల్ బ్యాంక్‌ల నుంచి తెచ్చినవేనని, రూ.65 వేల కోట్ల మేర అప్పులను దాదాపు 11 శాతం వడ్డీకి తెచ్చారని తెలిపారు. తక్కువ వడ్డీ లిచ్చే రుణ సంస్థల నుంచి కాకుండా అధిక వడ్డీకి ఇస్తున్న ప్రైవేటు బ్యాంకుల నుంచి రుణాలు తేవడం వెనుక మతలబేంటని ప్రశ్నించారు. కమీషన్ల కోసం.. ప్రజా ధనాన్ని లూటీ చేసేందుకే కేసీఆర్ ప్రాజెక్టుల రీ డిజైన్ చేస్తున్నారని, కేసీఆర్ అంత గజదొంగ ఇంకొకరు లేరని తీవ్ర ఆరోపణలు చేశారు. రూ.38 వేల కోట్లు ఖర్చు చేస్తే, 48 లక్షల ఎకరాలకు నీరు పారేదని, రూ.91,250 కోట్లు అప్పులు తెచ్చి కూడా ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేకపోయారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి దోపిడీ మీద ఉన్న శ్రద్ధ పాలనపై లేదన్నారు. 'తమ్మిడిహెట్టి పర్యటనకు వెళ్లిన మమ్మల్ని కేసీఆర్.. సన్నాసులు అన్నారు. జూరాల, నాగార్జునసాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి కట్టిన మేం సన్నాసులమా.. లేదా ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వకుండా గారడి మాటలు చెబుతున్న నువ్వు సన్నాసివా?'అంటూ ఘాటుగా స్పందించారు.

భగ్గుమన్న విద్యుత్ ఉద్యోగులు

రేవంత్ క్షమాపణకు డిమాండ్..

సాక్షి, హైదరాబాద్ : తెలంగాణ ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుపై మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. సీఎండీని గన్‌పార్క్ వద్ద బహిరంగంగా కాల్చిచంపినా తప్పులేదని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై విద్యుత్ ఉద్యోగ సంఘాలు భగ్గుమన్నాయి. ఎంపీ వాఖ్యలకు నిరసనగా శుక్రవారం విద్యుత్ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్‌సౌధ నుంచి గన్‌పార్క్ వరకు భారీ ర్యాలీ జరిపారు.రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మింట్‌కాంపౌండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వారంతా మాట్లాడారు. 'ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ'.. నిజాయితీ పరుడైన ట్రాన్స్‌కో సీఎండీని కాల్చిచంపాలని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. బాధ్యతగల ఎంపీ పదవిలో ఉండి..విద్యుత్ ఉద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరికాదని హితవుపలికారు. తన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, సీఎండీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎండీ ప్రభాకర్‌రావు నేతృత్వంలో వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు, పారిశ్రామిక వేత్తలకు, గృహవినియోగదారులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుంటే...ఎంపీ రేవంత్ విద్యుత్ సంస్థలపై అడ్డగోలు ఆరోపణలు చేసి, వాటిని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పలు విద్యుత్ ఉద్యోగ సంఘాల నేతలతో పాటు సుమారు 2 వేల మంది ఉద్యోగులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

'విద్యుత్'పై శ్వేతపత్రం విడుదల చేయాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో లక్ష్మణ్ డిమాండ్

సాక్షి, హైదరాబాద్: విద్యుత్ సంస్థల కొనుగోళ్లు, ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌డిమాండ్‌చేశారు. విద్యుత్ సంస్థల అవకతవకతలపై రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశిస్తే ఆధారాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తాము కేంద్రంలో అధికారంలో ఉన్నాం కాబట్టి సీబీఐ విచారణకు ఆదేశించాలని కాంగ్రెస్ అంటోందని, సమాఖ్య వ్యవస్థలో ఇది సాధ్యం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్‌రంగంపై శుక్రవారం ఇక్కడ బీజేపీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించింది. తెలంగాణ సర్కార్ విద్యుత్ కొనుగోళ్ల కోసం ఓపెన్ బిడ్డింగ్‌లకు వెళ్లకుండా, బయటి మార్కెట్ నుంచి నేరుగా రూ.4.50 - 5.50లకు యూనిట్ చొప్పున స్వల్పకాలిక ఒప్పందాలు చేసుకుందని లక్ష్మణ్ ఆరోపించారు. రెండేళ్లుగా విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ పని చేయడం లేదని అన్నారు. విద్యుత్ రంగంలో విజిలెన్స్ వింగ్‌ను, ఈఆర్సీని పూర్తిగా దెబ్బతీశారని మండిపడ్డారు. రాష్ట్ర సర్కార్ అవినీతిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని, స్పందన లేకుంటే కేంద్ర హోంమంత్రిని, రాష్ట్రపతిని కలుస్తామని స్పష్టం చేశారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎంపీ రేవంత్ రెడ్డి విద్యుత్ సమస్యను పక్కదారి పట్టించే రీతిలో అధికారులపై మాట్లాడిన తీరును ఖండిస్తున్నామని ఆయన తెలిపారు.

10 నెలలుగా పోస్టింగివ్వరా..?

రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్ అధికారులకు 10 నెలలుగా ఈ సర్కార్ ఎలాంటి పోస్టింగ్‌లు ఇవ్వకపోవడం ఏమిటని ఏపీ ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ ఐవైఆర్ కృష్ణారావు ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌ను నియమించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

అక్రమాలకు తెరలేపారు..

విద్యుత్ రంగానికి గుండెకాయ వంటి రెగ్యులేటరీ కమిషన్‌ను పూర్తిగా దెబ్బతీసి, అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం తెరలేపిందని విద్యుత్ శాఖ రిటైర్డ్ ఎస్ఈ సుందర్ రెడ్డి ఆరోపించారు. ట్రాన్స్ కో, జెన్‌కో సంస్థలకు ఐఏఎస్‌లకు బదులుగా సీఎండీగా ప్రభాకర్‌రావును నియమించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రణాళికాబద్ధంగా ఉద్యమాలు కొనసాగించాలని బీజేపీ నేతలకు రిటైర్డ్ ఐఏఎస్ దాసరి శ్రీనివాస్ సూచించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఉత్పత్తి, అమ్మకాలకు సంబంధించి అడుగడుగునా రాష్ట్ర సర్కార్ ముప్పుతిప్పలు పెడుతోందని ప్లాంట్ల యజమానులు వెంకట్, ప్రభాకర్ ఆరోపించారు. విద్యుత్‌ను అమ్ముకునేందుకు సర్కార్ సరైన సమయంలో అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

రేపటి నుంచే స్కూళ్లలో కనీస సామర్థ్యాల మాసోత్సవం

మార్గదర్శకాలు జారీ చేసిన విద్యాశాఖ

సాక్షి, హైదరాబాద్: పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యామ్నాయ బోధన నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ సెప్టెంబర్ నెలను సామర్థ్యాల సాధన మాసోత్సవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. సెప్టెంబరు 1 నుంచి దీన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఒకటో తేదీ ఆదివారం కావడంతో 2వ తేదీ నుంచి పాఠశాలల్లో విద్యార్థులు కనీస సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేసింది. పాఠశాలల్లో విద్యార్థులు సాధించాల్సిన కనీస సామర్థ్యాలను అంచనా వేసి, ప్రత్యేక కార్యాచరణను రూపొందించి వాటి సాధనకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. విద్యాశాఖ కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, అందులో 29 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. వారిలో వివిధ తరగతులకు చెందిన అనేక మందికి తెలుగు, ఇంగ్లిషు భాషల్లో చదవడం, రాయడం, గణితంలో కూడికలు, తీసివేత

అసాధ్యాన్ని సాధ్యం చేశాం

- భిన్నాభిప్రాయాలుండాలి... వాటిపై చర్చించాలి
- నిర్మాణాత్మక విమర్శలను ఎప్పుడూ స్వాగతిస్తా: మోదీ

న్యూఢిల్లీ/కోచీ: నిర్మాణాత్మక విమర్శలను తానెప్పుడూ స్వాగతిస్తానని, ప్రజా జీవితంలో భిన్నాప్రాయాలకు తావుండాలని, అందరూ తమ తమ భావాలను వ్యక్తం చేసేందుకు అవకాశం ఉండాలని ప్రధాని నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా... సమాజంలో అంశాలపై చర్చ నిరంతరం సాగుతూనే ఉండాలని శుక్రవారం జరిగిన 'మలయాళ మనోరమ' సదస్సులో ప్రధాని పేర్కొన్నారు. న్యూఢిల్లీ నుంచి వీడియో లింక్ ద్వారా ప్రధాని మాట్లాడుతూ ఈ సదస్సులో పాల్గొంటున్న వారిలో తనలా ఆలోచించే వారు ఎక్కువ మంది లేకపోయినప్పటికీ కొందరి ఆలోచనలను, నిర్మాణాత్మక విమర్శను తెలుసుకునేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తుంటానని చెప్పారు. నవ భారతం అన్న అంశంపై సదస్సు నిర్వహించడాన్ని హర్షిస్తూనే.. ''మీరూ మోదీలా మాట్లాడుతున్నారా?'' అని విమర్శకులు ప్రశ్నిస్తారని, దానికి సమాధానాలు సిద్ధంగా పెట్టుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సిఫారసులు, లైసెన్సులతో... మీ వెనుక ఎవరున్నారన్న అంశాలపై కాకుండా... మీ కలలు, ఆశలను సాకారం చేసుకునేందుకు అవకాశం కల్పించేదే నవ భారత స్ఫూర్తి అని స్పష్టం చేశారు. ఈ దిశగా తమ ప్రభుత్వం ఒకప్పుడు అసాధ్యం అనుకున్న ఎన్నో మార్పులను చేసి చూపిందని చెప్పారు.

పౌరులే కేంద్రంగా పరిపాలన...

తమ హయాంలో పరిపాలన మొత్తం పౌరులే కేంద్రంగా సాగుతోందని, 1.5 కోట్ల మంది పేదలకు కేవలం నాలుగు గోడలు కాకుండా.. అన్ని రకాల సదుపాయాలు ఉండే ఇళ్లను నిర్మించి ఇవ్వగలిగామని మోదీ తెలిపారు. విదేశాల్లో స్థిరపడిన భారతీయుల యోగక్షేమాలను చూస్తున్నామని అన్నారు. విదేశాల్లో చిక్కుకుపోయిన కేరళ నర్సులు, ఫాదర్ టామ్ రక్షణకు తాము తీసుకున్న చర్యలను మోదీ ఈ సందర్భంగా వివరించారు. బీజేపీ రాజ్యసభ సభ్యురాలు మీనాక్షీ లేఖి, తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం నేత మహమ్మద్ సలీమ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మొహువా మొయిత్రా తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న ప్రధాని మోదీ

ప్రాచీన వైద్యవిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ముంబైలోని 'ది యోగా ఇన్‌స్టిట్యూట్' డైరెక్టర్ హన్సా యోగేంద్రకు యోగా అవార్డు ప్రదానం చేస్తున్న మోదీ

న్యూఢిల్లీ: ప్రాచీన వైద్య విజ్ఞానాన్ని ఆధునిక వైద్య విధానాలతో అనుసంధానించే అంశంలో దేశం ఇప్పటివరకూ పెద్దగా పురోగతి సాధించలేదని.. ఈ పరిస్థితి మార్చేందుకు ఆయుష్ మంత్రిత్వశాఖ ప్రయత్నాలు మొదలు పెట్టిందని ప్రధాని మోదీ తెలిపారు. దేశంలో వేల ఏళ్ల నాటి వైద్యవిజ్ఞానం అందుబాటులో ఉందని ఆధునిక పరిశోధనల సాయంతో వాటి ప్రభావాన్ని కచ్చితంగా అంచనా వేసేందుకు ఐదేళ్ల క్రితం ప్రయత్నాలు మొదలుపెట్టామని చెప్పారు. పాత, కొత్త వైద్యవిధానాల మేళవింపుతోనే దేశ ఆరోగ్య రంగం మెరుగుపడగలదని స్పష్టం చేశారు. హర్యానాలో ఏర్పాటైన పది ఆయుష్ కేంద్రాలను శుక్రవారం వీడియో లింక్ ద్వారా ప్రారంభించిన ప్రధాని మాట్లాడుతూ ''ఈ మధ్యకాలంలో హరియాణా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ గొంతునొప్పితో బాధపడుతున్నారు. ఎన్నికల సమయంలో నాకూ ఇలాంటి సమస్య వచ్చింది. ఇప్పుడైతే ఆయుష్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి కాబట్టి ఖట్టర్ లాంటి వారు అక్కడే చికిత్స తీసుకోవచ్చు'' అని చమత్కరించారు. ఆయుష్ కార్యక్రమంలోకి తాజాగా సోవా రిగ్‌పా అనే బౌద్ధ వైద్యవిధానాన్ని చేరుస్తున్నట్లు మోదీ ప్రకటించారు. ఆయుర్వేద, సిద్ధ తదితర భారతీయ వైద్యవిధానాలకు విశేష సేవలందించిన 12 మంది వ్యక్తుల పోస్టల్ స్టాంపులను ప్రధాని విడుదల చేశారు. గాంధీజీ వ్యక్తిగత వైద్యుడు దిన్‌షా మెహతా తదితరులు ఉన్నారు.

గున్యాతో కీళ్ల నొప్పులెలా..?

- తాజా పరిశోధనలో తేలిన బంధం
- గుర్తించిన వాషింగ్టన్ వర్సిటీ బృందం

వాషింగ్టన్: గున్యా జ్వరం వచ్చినప్పుడు భరించరాని స్థాయిలో కీళ్ల నొప్పులు వస్తుంటాయి. కీళ్ల నొప్పులకు, గున్యా వైరస్‌కు మధ్య ఉన్న సంబంధాన్ని కనుగొనేందుకు శాస్త్రవేత్తలు ఎలుకలపై పరిశోధనలు జరిపారు. సాధారణంగా గున్యా వైరస్ దోమల ద్వారా సంక్రమిస్తుంది. ఈడిస్ ఈజిప్టి, ఈడిస్ అల్బోపిక్టస్ అనే జాతి దోమల కారణంగా గున్యా వ్యాపిస్తుంది. ఈ వైరస్‌లో జన్యు పదార్థం సింగిల్ స్ట్రాండెడ్ ఆర్ఎన్ఏ ఉంటుంది. ఈ వైరస్ సోకినప్పుడు వెంటనే జ్వరం, వణుకు, తలనొప్పి, వాంతులు, తల తిరగడం, కీళ్లు, కండరాల నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయి. దీనికి ఎలాంటి మందులు ఇప్పటి వరకు కనుక్కోలేదు. అయితే వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన డెబోరా లెన్స్‌హా అనే పరిశోధకురాలు.. ఈ వ్యాధి కారణంగా కీళ్ల నొప్పులు రావడానికి దారితీసే ప్రక్రియను గుర్తించారు. దీంతో ఈ వ్యాధికి మందులు కనుగొనేందుకు మార్గం సుగమమైందంటున్నారు. అయితే ఇన్‌ఫెక్షన్ తగ్గిపోయిన తర్వాత కూడా కీళ్ల నొప్పులు ఉండటానికి కారణాలను తెలుసుకునేందుకు లెన్స్‌హా ఈ వైరస్ సోకిన కణాలను శాశ్వతంగా మార్క్ చేసే సరికొత్త విధానాన్ని రూపొందించారు.

క్లుప్తంగా...

చిదంబరం కస్టడీ 2 వరకూ

న్యూఢిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా కుంభకోణం కేసులో మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరాన్ని సీబీఐ మరో మూడు రోజులు విచారించనుంది. సెప్టెంబర్ 2 వరకు ఆయన రిమాండ్‌ను పొడిగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ కుహార్ శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. ఆగస్టు 26న మంజూరు చేసిన నాలుగు రోజుల కస్టోడియల్ విచారణ ముగియడంతో చిదంబరాన్ని కోర్టులో హాజరుపరిచారు. ఆగస్టు 21న అరెస్టయిన చిదంబరం 8 రోజులుగా సీబీఐ కస్టడీలో ఉంటూ విచారణ ఎదుర్కొన్నారు. ప్రతిరోజూ 8 నుంచి 10 గంటలు ప్రశ్నించినప్పటికీ ఆయన సూటిగా సమాధానాలివ్వడం లేదని సీబీఐ తెలిపింది. కాగా, ఐఎన్ఎక్స్ మీడియా వ్యవహారంలో చిదంబరం అవినీతి ఆరోపణలకు సంబంధించిన పత్రాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సీల్డ్ కవర్లో సుప్రీంకోర్టుకు సమర్పించింది. 'రెండు పార్టీల వివాదాలకు సంబంధించి పక్షపాతం లేకుండా ఉండేందుకే ఈడీని సీల్డ్ కవర్‌లో పత్రాలు సమర్పించమని ఆదేశించాం' అని ధర్మాసనం ప్రకటించింది.

చంద్రయాన్ కక్ష్య దూరం తగ్గింపు!

సూళ్లూరుపేట: ఇస్రో గత నెల 22న ప్రయోగించిన చంద్రయాన్-2 మిషన్‌కు శుక్రవారం కక్ష్య దూరాన్ని తగ్గించే ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. చంద్రయాన్ మిషన్‌లో భాగంగా ఉన్న ఆర్బిటర్‌లో నింపిన ఇంధనాన్ని 11.55 సెకన్లపాటు మండించి కక్ష్య దూరాన్ని నాలుగో సారి భారీగా తగ్గించారు. చంద్రయాన్-2 మిషన్‌ను చంద్రునికి దగ్గరగా తీసుకొచ్చే ప్రక్రియలో భాగంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టారు. ప్రస్తుతం చంద్రుడి కక్ష్యలో చంద్రుడికి కనిష్ఠంగా 124 కిలోమీటర్లు గరిష్ఠంగా 164 కిలోమీటర్ల ఎత్తులో దీర్ఘ వృత్తాకారంలో పరిభ్రమించేలా ప్రవేశపెట్టారు. బెంగళూరులోని బైలాలులో ఉన్న భూ నియంత్రిత కేంద్రం నుంచి ఈ ఆపరేషన్‌ను చేపట్టారు. అనంతరం సెప్టంబర్ 1న ఐదో సారి కక్ష్య దూరాన్ని తగ్గించే ప్రక్రియను చేపట్టేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తోంది.

భారత్ దాడిచేస్తే మేం సిద్ధమే: ఇమ్రాన్

ఇస్లామాబాద్: తుదిశ్వాస వరకు కశ్మీరీలకు అండగా ఉంటామని పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ చెప్పారు. కశ్మీర్‌కు స్వతంత్రప్రతిపత్తిని భారత్ రద్దు చేయడాన్ని నిరసిస్తూ కశ్మీరీలకు సంఘీభావంగా శుక్రవారం పాక్ వ్యాప్తంగా ర్యాలీలు జరిగాయి. ఇస్లామాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని ఇమ్రాన్ మాట్లాడారు. 'పాకిస్తానీలు కష్టకాలంలో ఉన్న కశ్మీరీలకు మద్దతు తెలుపుతున్నారు. కశ్మీరీల బాధను పంచుకునేందుకు, పూర్తి స్థాయి మద్దతు తెలిపేందుకే నిరసనలు తెలుపుతున్నాం. తుదిశ్వాస వరకు కశ్మీరీల వెన్నంటే ఉంటాం. కశ్మీర్‌పై అంతర్జాతీయ సమాజం దృష్టిని మరల్చేందుకు భారత్ సైనిక చర్యకు దిగనుందని సమాచారం ఉంది. ఎలాంటి దురాక్రమణలనైనా నిలువరించేందుకు పాక్ ఆర్మీ సిద్ధంగా ఉంది' అని ఇమ్రాన్ అన్నారు.

మూకదాడులపై బిల్లుకు బెంగాల్ ఆమోదం

కోల్‌కతా: మూకదాడులు, హత్యలు, నేరపూరిత సంఘటనలు నియంత్రించే 'ప్రివెన్షన్ ఆఫ్ లించింగ్-2019' బిల్లుకు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు ప్రతిపక్ష కాంగ్రెస్, సీపీఎం మద్దతు తెలపడంతో ఆమోదం లభించింది. మూకదాడులు నియంత్రించి సామన్యులకు రక్షణ కల్పించడం, అటువంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఈ బిల్లు తీసుకొచ్చారు. మూకదాడులు సామాజిక దుశ్చర్యలను ప్రేరేపిస్తున్నాయని, కలిసికట్టుగా వీటికి వ్యతిరేకంగా పోరాడాలని బిల్లుపై చర్చలో మమత వ్యాఖ్యానించారు. కేంద్రం కూడా మూకదాడులకు వ్యతిరేకంగా బిల్లు తీసుకురావాలన్నారు. మూకదాడులకు పాల్పడే వారిపై 3 ఏళ్ల నుంచి జీవిత ఖైదు వరకు శిక్షలు పడేలా బిల్లులో పొందుపరిచారు.

కేరళ వరద ప్రాంతాల్లో పర్యటించలేదేం?

ప్రధాని మోదీపై రాహుల్ ధ్వజం

న్యూఢిల్లీ: ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా విరుచుకుపడ్డారు. కేరళలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ప్రధానికి తీరిక లేకుండా పోయిందని విమర్శించారు. మోదీ రెండోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టాక కేరళలోని గురువాయుర్ శ్రీకృష్ణ ఆలయాన్ని సందర్శించుకున్నారని, వరద ప్రాంతాల్లో మాత్రం పర్యటించలేకపోయారని విమర్శించారు. ఈ మేరకు రాహుల్ ఓ ట్వీట్ చేశారు.

రాహుల్‌కు కోర్టు సమన్లు

ముంబై: రఫేల్ విమానాల విషయంలో గతేడాది ప్రధాని మోదీని కమాండర్ ఇన్ తీఫ్ అంటూ వ్యాఖ్యలు చేసిన కేసులో రాహుల్‌కు గిర్‌గావ్ మెట్రోపాలిటన్ కోర్టు సమన్లు జారీ చేసింది. రాహుల్ గానీ లేదా అతని తరపు లాయర్‌గానీ అక్టోబర్ 3 లోగా హాజరు కావాల్సిందిగా ఆదేశించింది.

ఈడీ ముందు హాజరైన డీకే శివకుమార్

బెంగళూరు: మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. బెంగళూరు నుంచి బయలుదేరిన ఆయన ఢిల్లీ ఖాన్ మార్కెట్‌లోని లోక్ నాయక్ భవన్ ఈడీ ప్రధాన కార్యాలయానికి శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. 'ఈడీ ఎదుట హాజరవడం నా బాధ్యత. వారు నాకు సమన్లు ఇచ్చారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద వారెందుకు పిలిచారో అర్థం కావడం లేదు. వారిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా' అని శివకుమార్ చెప్పారు. మనీలాండరింగ్ కేసులో హాజరు కావాల్సిందిగా గతంలో ఈడీ సమన్లు జారీ చేయడంతో, వాటిని సవాల్ చేస్తూ శివకుమార్ హైకోర్టుకు వెళ్లిన సంగతి తెలిసిందే. హైకోర్టులో గురువారం ఆయనకు చుక్కెదురవడంతో ఈడీ తాజాగా శుక్రవారం మధ్యాహ్నం కల్లా హాజరు కావాల్సిందిగా ఈడీ సమన్లు జారీ చేసింది. తాను ఈ సమన్లపై న్యాయపరమైన పోరాటం చేస్తానని, కుటుంబ కారణాలు, ఇతర కార్యక్రమాల వల్ల ఈడీ ఎదుట హాజరు కాలేనని ఉదయం చెప్పారు. అయినప్పటికీ తనకు చట్టంమీద గౌరవం ఉందంటూ సాయంత్రం ఆరున్నర గంటలకు ఈడీ ఎదుట హాజరయ్యారు. 2017 గుజరాత్ రాజ్యసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలను బీజేపీకి దొరక్కుండా బెంగళూరు రిసార్ట్‌లలో దాచడంలో కీలక పాత్ర పోషించినందుకే బీజేపీ ఐటీ, ఈడీ దాడులు జరుపుతోందని ఆరోపించారు. హవాలా మార్గం ద్వారా కోట్ల రూపాయలను బెంగళూరు, ఢిల్లీలలో దాచారని ఆరోపిస్తూ ఏ1గా శివకుమార్‌తో పాటు సచిన్ నారాయణ్, ఆంజనేయ హనుమంతయ్య, ఎన్ రాజేంద్రలపై గతేడాది సెప్టెంబర్‌లో కేసులు నమోదయ్యాయి. వీరు ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగ్గొట్టే కుట్ర పన్నారని ఆదాయపన్ను శాఖ ఆరోపించింది. 2017 ఆగస్టులో శివకుమార్‌కు చెందిన దాదాపు రూ. 20 కోట్ల నల్లధనాన్ని పట్టుకున్నట్లు తెలిపింది.

వైదొలిగిన 'ప్రిన్సిపాల్ సెక్రటరీ' మిశ్రా

సిన్హాతో మిశ్రా (కుడి) (ఫైల్)

సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు కీలక బాధ్యతలు నిర్వర్తించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ నృపేంద్ర మిశ్రా తన బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు తెలిపారు. అయితే రెండు వారాలు ఆ పదవిలో కొనసాగాల్సిందిగా మోదీ ఆయనను కోరినట్లు ప్రభుత్వ ప్రధాన అధికార ప్రతినిధి సితాన్షు కర్ తెలిపారు. పదవీ విరమణ పొందనున్న మిశ్రాకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'నేను పీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన కొత్తలో మిశ్రా చాలా సహకారం అందించారని, దేశాభివృద్ధికి ఎంతో సేవ చేసిన ఆయనకు విరమణానంతరం అంతా మంచే జరగాలి' అని ఆకాంక్షించారు. ప్రధానిగా మోదీ ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని, ఆయన ప్రభుత్వంలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నానని మిశ్రా తెలిపారు. 1967 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన మిశ్రా వివిధ బాధ్యతల అనంతరం 2009లో ట్రాయ్ చైర్మన్‌గా వైదొలిగారు. 2014లో పీఎంవోలో బాధ్యతలు చేపట్టిన ఆయన ఆ తర్వాత ప్రిన్సిపాల్ సెక్రటరీ అయ్యారు. కేబినెట్ సెక్రటరీగా పదోన్నతి పొందిన పీకే సిన్హాకు పీఎంవోలో ఓఎస్‌డీగా ప్రభుత్వం బాధ్యతలు కల్పించింది.


విశ్వనాయకుడు
వినాయక చవితి పండుగ సందర్భంగా ముంబైలో ఏర్పాటు చేయనున్న లాల్‌బాగ్చా రాజా 2019 మొదటి లుక్

సరిహద్దు శిబిరాలకు ఆర్మీ చీఫ్

- 370 రద్దు తరవాత తొలిసారి కశ్మీర్‌కు జనరల్ రావత్
- కమాండర్లతో సమావేశం.. బలగాల సన్నద్ధతపై సమీక్ష

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి రద్దు అనంతరం పాక్‌తో తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులు, ఆ దేశ నాయకుల రెచ్చగొట్టే ప్రకటనల నేపథ్యంలో భారత్ అప్రమత్తమయింది. ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం శ్రీనగర్‌కు చేరుకున్నారు. నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంబడి సైనిక పోస్టులను సందర్శించారు. బలగాల కార్యాచరణ సన్నద్ధత, ముఖ్యంగా ఎల్‌వోసీ వెంట వాస్తవ పరిస్థితులపై సైనిక కమాండర్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాదామీబాగ్‌లోని ప్రధాన కార్యాలయంలో జరిగే సమావేశంలో రాష్ట్రంలో అంతర్గత పరిస్థితులపైనా ఆయన సమీక్షించనున్నారు. కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న అనంతరం ఆర్మీ చీఫ్ రాష్ట్రంలో పర్యటించడం ఇదే ప్రథమం. ఇలా ఉండగా, కశ్మీర్ లోయతోపాటు శ్రీనగర్‌లో శుక్రవారం ప్రార్థనల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా నిషేధాజ్ఞలు విధించారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని సమాచార, ప్రసార శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. మలయాళ మనోరమ న్యూస్ కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు.

సైనికులతో మాట్లాడుతున్న జనరల్ రావత్

ఇక పీఎఫ్ వడ్డీ రేటు 8.65 శాతం

న్యూఢిల్లీ: ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్) ఖాతాదారులకు కేంద్రం శుభవార్త అందించింది. 2018-19 సంవత్సరానికిగాను చేపట్టే చెల్లింపులకు 8.65 శాతం వడ్డీ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇది ప్రస్తుతం చెల్లిస్తున్న వడ్డీరేటు 8.55 శాతంతో పోలిస్తే 0.10 శాతం ఎక్కువ. ఈ పెంపుతో 6 కోట్ల మంది ఈపీఎఫ్ ఖాతాదారులకు లబ్ధి చేకూరనుంది. త్వరలోనే వడ్డీరేట్ల పెంపునకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని శుక్రవారం ఢిల్లీలోని ఫిక్కీ కార్యాలయంలో ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల ప్రతినిధులతో సమావేశం అనంతరం కార్మికశాఖ మంత్రి సంతోష్ గంగ్వార్ పేర్కొన్నారు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్ వడ్డీరేట్లు 8.8 శాతం ఉండగా అప్పటి పరిస్థితుల రీత్యా వాటిని క్రమంగా ఐదేళ్ల కనిష్టమైన 8.55 శాతానికి తగ్గించారు. ఈపీఎఫ్ఓ అంచనాల ప్రకారం 2018-19 సంవత్సరానికి వడ్డీరేటును 8.65 శాతం ఉంచితే 151 కోట్ల రూపాయల మిగులు ఉండనుంది. అదే 8.7 శాతానికి పెంచితే 158 కోట్ల ద్రవ్యలోటు ఉండనుంది. దీంతో వడ్డీరేటును 8.65 శాతానికి పెంచడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) సమ్మతించింది.

150 చోట్ల సీబీఐ సోదాలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సుమారు 150 చోట్ల కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ప్రభుత్వ రంగ ఆధ్వర్యంలోని సంస్థల్లో సీబీఐ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఢిల్లీ, జైపూర్, జోధ్‌పూర్, గువాహటి, శ్రీనగర్, షిల్లాంగ్, చండీగఢ్, సిమ్లా, చెన్నై, మదురై, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు, ముంబై, పుణె, గాంధీనగర్, గోవా, భోపాల్, జబల్‌పూర్, నాగ్‌పూర్, పట్నా, రాంచీ, ఘజియాబాద్, లక్నో, డెహ్రాడూన్‌లలో సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ రంగంలో అవినీతికి ఆస్కారమున్న సంస్థల్లో సోదాలు చేపట్టినట్లు సీబీఐ అధికారులు చెప్పారు.

అంతరిక్షంలో అమెరికా స్పేస్ కమాండ్

వాషింగ్టన్: అంతరిక్షంలో దేశ ఉపగ్రహాలకు ఎదురయ్యే ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అగ్రరాజ్యం అమెరికా స్పేస్ కమాండ్‌ను ప్రారంభించింది. శ్వేతసౌధంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ కమాండ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇక అంతరిక్షంలో అమెరికా ఆధిపత్యాన్ని ఎవరూ సవాల్ చేయలేరు. అంతరిక్షంలో అమెరికా ప్రయోజనాలను స్పేస్‌కామ్ కాపాడుతుంది. అంతరిక్షంలో ఉపగ్రహాలను నిర్వహించడానికి మనకు స్వేచ్ఛ ఉంది. అదే సమయంలో మన ఉపగ్రహాలకు వ్యతిరేకంగా ప్రయోగించిన వాటిని గుర్తించి.. నాశనం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు భూమి, వాయు, సముద్రం, సైబర్ భద్రత కోసం ఏర్పాటు చేసుకున్న యుద్ధ విభాగాల మాదిరిగానే.. స్పేస్ కమాండ్ విభాగాన్ని కూడా భావించాలి'అని అన్నారు. స్పేస్ కమాండ్ ప్రతిపాదనకు ఆమోదం లభించిన అనంతరం యునైటెడ్ నేషన్స్ స్పేస్ ఫోర్స్ విభాగాన్ని అమెరికా సైనిక దళాలలో ఆరో విభాగంగా ఏర్పాటు చేయడానికి మార్గం సుగమమవుతుంది. గతంలో ఉన్న స్పేస్ కమాండ్ విభాగాన్నే పునఃప్రారంభించారు.

స్టాలిన్ అడుగు గట్టిదే!!

- కరుణానిధికి తగ్గ వారసుడిగా మారిన తీరు
- అళగిరితో కలిసి తొలి ఎన్నికల్లోనే ప్రత్యర్థులకు షాక్
- అదే స్ఫూర్తితో 2021 ఎన్నికలకు వ్యూహాలు

''నేను కరుణానిధిని కాను. కానీ నా తండ్రిలా మారేందుకు ప్రయత్నించే దమ్ము, ధైర్యం నాకున్నాయి'' ఇదీ.. డీఎంకే అధిపతి స్టాలిన్ ఉద్వేగ పూరితంగా చేసిన తొలి ప్రసంగం. ఇదే ప్రసంగం... ఎనిమిదేళ్లుగా విజయదాహంతో పరితపిస్తున్న డీఎంకేని ఆయన గెలుపు తీరాలకు చేర్చేలా చేసింది. కరుణానిధి స్థానంలో డీఎంకే పార్టీ పగ్గాలు చేపట్టినప్పుడు ఎం.కె.స్టాలిన్ తన తండ్రి స్థానాన్ని భర్తీ చేయగలడా? అన్న రాజకీయ వర్గాల గుసగుసలకు స్వస్తిపలుకుతూ... పార్టీ శ్రేణుల విశ్వాసాన్ని చూరగొనడానికి స్టాలిన్‌కి 2019 సార్వత్రిక ఎన్నికలు మంచి అవకాశాన్నిచ్చాయి. గత ఎన్నికల్లో ఒక్క సీటు మినహా మిగిలిన అన్ని స్థానాలనూ కైవసం చేసుకొని విజయదుందుభి మోగించి, తమిళ ప్రజల్లో కలైంజర్ కరుణానిధికి తగ్గ వారసుడన్న ముద్ర వేయటంలో స్టాలిన్ కృతకృత్యులయ్యారు. నిజానికి ప్రారంభంలో స్టాలిన్ సోదరుడు ఎంకే అళగిరి సైతం అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నాలు చేశారు. అదే సమయంలో సోదరులిద్దరినీ విభజించి పబ్బం గడుపుకోవాలని బీజేపీ తమిళనాట అడుగుపెట్టే ప్రయత్నాలు జోరుగానే చేసింది. ఇదంతా చూసి... అళగిరితో ఎన్నికలకు ముందే పొత్తుపెట్టుకొని ద్రవిడ భూమిలో పాదం మోపాలన్న బీజేపీ ప్రయత్నాన్ని స్టాలిన్ చిత్తుచేయగలిగారు. జయలలిత, కరుణానిధి లేని తమిళనాడులో ఏర్పడిన రాజకీయ శూన్యతను అత్యంత సమర్థవంతంగా భర్తీ చేసిన స్టాలిన్ అతి కొద్దికాలంలోనే తమిళ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు.

మోదీ గాలికి వ్యతిరేకంగా..

2019 ఎన్నికల్లో బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేకపోయిన అతికొద్ది రాష్ట్రాల్లో తమిళనాడు ఒకటి. ఒక్క లోక్‌సభ సీటు మినహా తమిళనాడు, పుదుచ్చేరిలలో అన్నిటికి అన్నింటినీ కైవసం చేసుకుని, డీఎంకే తన రాజకీయప్రస్థానాన్ని సుస్థిరపరుచుకుంది. అంతకు ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం డీఎంకే విజయం సాధిస్తుందని ఆకాంక్షించినా, ఆర్కేనగర్ ఉప ఎన్నికల్లో శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ గెలవడం డీఎంకే ఉత్సాహాన్ని కొంత నీరుగార్చింది. తండ్రి నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకున్న స్టాలిన్ దేశవ్యాప్తంగా మోదీ గాలి వీస్తున్నా బీజేపీకి వ్యతిరేకంగా నిలబడి తమిళనాట చరిత్ర సృష్టించగలిగారు. కశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తూ పార్లమెంటులో డీఎంకే ఎంపీలు అనుసరించిన వామపక్ష అనుకూల వైఖరి, రాజకీయవర్గాల్లో స్టాలిన్‌పై విశ్వాసాన్ని రెట్టింపు చేశాయి.

అది రుజువైంది..

ఒకసారి డీఎంకే అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక స్టాలిన్ తనని తాను సమర్థవంతంగా రుజువు చేసుకున్నారని స్టాలిన్ చిరకాల సహచరుడు, రాజ్యసభలో డీఎంకే పార్లమెంటరీ పార్టీ నాయకుడు తిరుచ్చి శివ వ్యాఖ్యానించారు. అయితే స్టాలిన్‌కి అతని తండ్రి కరుణానిధికీ మధ్య ఉన్న విభేదాల విషయాన్ని చాలా మంది ప్రస్తావనకు తెస్తున్నారు. అయితే ఏ ఇద్దరూ ఒకేరకంగా ఉండరనీ, కశ్మీర్ విషయంలో స్టాలిన్ తీసుకున్న బీజేపీ వ్యతిరేక విధానం, కశ్మీర్‌లో అరెస్టు చేసిన రాజకీయ నాయకులను విడుదల చేయాలంటూ డీఎంకే ఎంపీలు ఢిల్లీలో నిరసనకు దిగడం స్టాలిన్‌కీ, కరుణానిధికీ ఉన్న సారూప్యతకు అద్దం పడుతోందనీ, సరిగ్గా కరుణానిధి ఇలాగే ఉండేవారని ఆయన చెప్పారు.

అవకాశాలను అందిపుచ్చుకోలేదా?

ఏఐడీఎంకేలోని లోపాలను స్టాలిన్ వాడుకోలేకపోయారన్న భావన పార్టీ వర్గాల్లో ఉంది. అయితే శత్రువు బలహీనతలను వాడుకొని, వారిని దెబ్బతీసే మనస్తత్వం ఆయనది కాదని కొందరి భావన. 2016లో జయలలిత మరణానంతరం ఏఐడ

సాక్షి
శనివారం, ఆగస్టు, 31

అడవెందుకు అంటుకోదు?

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుంది బ్రెజిల్ ప్రభుత్వ నిర్వాకం. అమెజాన్ అటవీ కార్చిచ్చును ఆర్పే చర్యల్ని జాప్యం చేసింది. ఇప్పుడిక దిద్దుబాటు చర్యలూ మొదలెట్టింది. హెలికాప్టర్లు, విమానాల ద్వారా నీరు చిమ్మి మంటలనార్పే పనులొక వంక జరుగుతుంటే, దేశంలో దహనాలపై నిషేధం అమల్లోకి తెచ్చారు. ఎటువంటి దహనాలూ చేపట్టకుండా దేశమంతటా అరవై రోజుల నిషేధం విధించారు. ఆరంభంలో బొల్సనారో ప్రభుత్వ నిర్లక్ష్యం, మరో వంక అంతర్జాతీయ సమాజం ఆదుర్దా వ్యక్తం చేయడంలోని వైరుధ్యత సమస్య తీవ్రత మూలాలను పట్టిస్తోంది. బ్రెజిల్‌లో అంతర్గతంగా నెలకొన్ని ఇలాంటి ఇంకొన్ని పరస్పర విరుద్ధ పరిస్థితులే సమస్యను జఠిలం చేశాయి. అమెజాన్ అడవుల్లో కార్చిచ్చు కొత్త కాదు. కానీ, ఇప్పుడు జరుగుతున్న ప్రమాద తీవ్రత, దానిపై ఏ మాత్రం శ్రద్ధపెట్టని ప్రభుత్వ నిర్లక్ష్యపు వైఖరే కొత్త! నిరుడు ఇదే కాలంలో జరిగిన మంటలతో పోల్చి చూస్తే, ఈ సారి 84 శాతం ఎక్కువ (76వేల ఘటనలు) చోటు చేసుకోవడం విశ్వసమాజాన్ని విస్మయపరిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద సతతహరితారణ్యమైన అమెజాన్ మంచి-చెడులు ఒక్క బ్రెజిల్ దేశ పాలకుల ఆలోచనలపై ఆధారపడాలా? జీవరాశి ఉన్న ఏకైక గ్రహం భూమి ఆవరణంలోకి 12 నుంచి 18 శాతం ఆక్సిజన్‌ను వదిలే గొప్ప అడవి మనుగడ ఒక దేశాధ్యక్షుని ఇష్టాయిష్టాల ప్రకారం సాగాలా? ఇక పర్యావరణ పరిరక్షణ కోసం జరిపే విశ్వసదస్సులు, ఐక్యరాజ్య సమితి(యుఎన్) చొరవ, అంతర్జాతీయ ఒప్పందాలకు అర్థమేముంది? కార్చిచ్చు తీవ్రత నేపథ్యంలో... ఈ ప్రశ్నలు తలెత్తాక, బ్రెజిల్‌పై అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లు పెరిగాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియల్ మాక్రాన్-బ్రెజిల్ అధినేత బొల్సనారోల మధ్య మాటల యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చింది. మాట పట్టింపులకుపోయి, విపత్తు సహాయాన్ని బ్రెజిల్ అధినేత నిరాకరించాక వ్యతిరేకత ఎదురైంది. ప్రపంచ వ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు, హెచ్చరికలు, బెదిరింపులూ పెరగడంతో... బ్రెజిల్ వాణిజ్యంపైన, ఆర్థిక పరిస్థితిపైనా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదాన్ని శంకించిన ప్రభుత్వపెద్దల ఆలోచనల్లో మార్పు వచ్చింది. మంటలు కొనసాగడం, అదుపులోకి రావడాన్ని బట్టి అంతర్జాతీయంగా రాగల పరిణామాలుంటాయనేది అంచనా. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే, ఐరోపా సంఘం (ఈయూ) దక్షిణ అమెరికా మధ్య, ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని సమర్థించేది లేదని ఈయూ దేశాలైన ఫ్రాన్స్, ఐర్లాండ్ ఇప్పటికే ప్రకటించాయి. బ్రెజిల్ నుంచి తోలు ఉత్పత్తుల కొనుగోళ్లని 18 అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్లు నిలిపివేశాయి. బ్రెజిల్ నుంచి మాంస దిగుమతులపై ఆంక్షల గురించిన ఆలోచనలిప్పుడు సాగుతున్నాయి. ఇదే జరిగితే బ్రెజిల్ ఆర్థిక పరిస్థితి పెనం నుంచి పొయ్యిలోకే!

తెలుగునాట ఆగస్టునెల ప్రకృతి-రాజకీయ పెనుతుఫాన్లకు నెలవు అని ప్రచారం. బ్రెజిల్‌లోనూ ఆగస్టు నెల రాజకీయ సంక్షోభాలకు ప్రతీతి! తాను ఈసడించిన ఒక పర్యావరణ అంశం ఇలా తన ప్రభుత్వాన్ని అంతర్జాతీయ సంక్షోభంలోకి నెడుతుందని బొల్సనారో భావించి ఉండరు. నిజానికి ప్రస్తుత కార్చిచ్చు సమస్య ప్రభుత్వ విధానాల కన్నా, నిర్వహణా సామర్థ్యం కన్నా బ్రెజిల్ పాలకుల ఆలోచనా పెడ ధోరణికి ప్రతిబింబం. అధ్యక్షుడు బొల్సనారో, ఆయన సర్కారు ముఖ్యులు, వారు ప్రోత్సహిస్తున్న లాబీయిస్టులు, అమెజాన్‌పై కన్నేసిన అమెరికా కార్పొరేట్ శక్తులు.. అందరిదీ ఒకే ధోరణి. అమెజాన్ అడవిని మరింత నరకాలి. మైనింగ్-సాగు పెంచి బ్రెజిల్ ఆర్థికపరిస్థితి ఉద్ధరించామనిపించుకోవాలి. అడవిని పలుచన చేసి పశుసంపద విస్తరించాలి. లాభాలార్జించి సొంతఆస్తులు గడించాలి. ఇందుకు ఆదిమజాతుల్ని అడవినుంచి తరిమేయాలి, తగలేయాలి. ఖాండవదహనాలు మరిన్ని జరిపిస్తే... అది రావణకాష్ఠంలా రగులుతూ ఉండాలి! ఎవరైనా, అదేమని ప్రశ్నిస్తే.... 'ఏం అమెజాన్‌లో మంటలు కొత్తా?' అని ఎదురు ప్రశ్నలు. అసలు భూతాపోన్నతి, వాతావరణమార్పు అన్నదే కట్టుకథ అని ఖండించిన ఘనాపాఠీలు వీరు! అందుకే అటవీమంటల్ని నియంత్రించే వ్యవస్థ బడ్జెట్ నిధుల్ని సగానికి తగ్గించారు. పర్యావరణ పరిరక్షణ, అటవిని కాపాడ్డం, మంటల నియంత్రణ... అంటేనే ఎగతాళి చేశారు. గత జనవరిలో బొల్సనారో సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాందోళనల్ని తొక్కిపెట్టారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, కళాకారులు, కార్యకర్తలపై అణచివేత పెంచారు.

అంతర్జాతీయ సమాజం మాటలతో ఆర్తిచూపడం కాకుండా ఆర్థికతోడ్పాటు, సహాయక చర్యలతో అడవిని ఆదుకోవాలి. అమెజాన్ హరితారణ్య పరిరక్షణకు నడుం కట్టాలి. చొరవతో యూఎన్ ఈ ప్రక్రియను సమైక్యపరచాలి. ఇది సాధారణ సమస్య కాదు. వేల చదరపు కిలోమీటర్ల మేర అడవి దహించుకుపోతోంది. అరుదైన తెగల అడవిబిడ్డలు అసువులు బాస్తున్నారు. కొన్ని వందల జీవజాతులు అగ్నికి ఆహుతౌతున్నాయి. ఇప్పటికే ముప్పిరిగొన్న 'వాతావరణ మార్పు' 'అటవీ కార్చిచ్చు' అత్యంత ప్రమాదకర జోడీ! ఇది వర్షపాతాన్ని తగ్గించి, పొడి వాతావరణాన్ని తద్వారా అటవీమంటల్ని పెంచుతుంది. పెద్ద చెట్లు కాలి, నేలకు కూలుతూ చేసే ఖాళీలతో సూర్యరశ్మి నేలను తాకుతుంది. అది చిత్తడినేల పొరను, ఆకులు-అలముల్ని ఎండగొట్టి రాచ్చిచ్చును ఇంకా పెంచుతుంది. ఇదొక విషవలయమై అడవిని కబళిస్తుంది. భస్మమయ్యే ఎకోసిస్టమ్ పునరుద్ధరణ జరగాలంటే, అన్నీ సానుకూలించినా వంద నుంచి రెండొందల ఏళ్లు పట్టొచ్చని శాస్త్రవేత్తలంటున్నారు. వేల ఏళ్లుగా చిక్కటి అమెజాన్ అడవిలో జీవస్తున్న అటవీతెగ బిడ్డల్లో వంశానుగతంగా వస్తున్న ఓ నమ్మకం ఉంది. 'అడవెందుకు అంటుకోదు?' అంటే, 'మన చెడు మాటలు, తప్పుడు చేష్టలు, నేరాలు... అడివికి అగ్గి అంటిస్తాయి. మనం అవి చేయం కనుక అడవి అంటుకోదు, అదే మనకు రక్ష!' అన్నది అడవిబిడ్డల గట్టి నమ్మకం. ఇది పాలకులు గ్రహిస్తే మేలు!

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు
భాద్రపద మాసం, తిథి శు.పాడ్యమి ప.2.09 వరకు
తదుపరి విదియ, నక్షత్రం పుబ్బ సా.5.01 వరకు, తదుపరి
ఉత్తర, వర్జ్యం రా.11.43 నుంచి 1.14 వరకు
దుర్ముహూర్తం ఉ.5.49 నుంచి 7.26 వరకు
అమృతఘడియలు... ఉ.11.03 నుంచి 12.32 వరకు.

సూర్యోదయం : 5.48
సూర్యాస్తమయం : 6.13
రాహుకాలం : ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

అధ్వాన్న దిశగా మన 'ఆర్థికం'

ప్రస్తుతానికి ఆర్బీఐ స్వయం ప్రతిపత్తి గురించి మాట్లాడ్డం పెద్ద గీత ముందు చిన్నగీతను చూసినట్టు ఉంటుంది. ఆర్బీఐ స్వయం ప్రతిపత్తి ఇంకా మిగిలుందనే విశ్వాసాలను గౌరవిస్తూ అర్థం చేసుకోవాల్సిన ముఖ్యాంశాలు చూద్దాం. ఆకస్మిక లేదా తక్షణ ఆర్థిక సమస్యలను ఎదుర్కోడానికి ఆర్బీఐ వద్ద సరయిన క్యాపిటల్ ఉందా లేదా అన్నది ప్రాథమికంగా చూడాలి. అభివృద్ధి చెందిన దేశాలలో సెంట్రల్ బ్యాంకులు 13-14 శాతం ఆస్తులు రిజర్వ్‌గా ఉంచుకుంటున్నాయి. మనం కేవలం 7 శాతం మించకుండా పెట్టుకున్న రిజర్వ్ ఇది. దేశంలో జరిగే ద్రవ్య లావాదేవీలకు కావాల్సిన వెసులుబాటు ఇప్పుడు ఆర్బీఐకి లోపించింది. కశ్మీరులో 370వ ఆర్టికల్ రద్దు జరిగాక - మన దేశభద్రత విషయంలో విదేశీ మదుపుదార్లు అప్రమత్తంగా ఉంటున్నారు. మన దేశ స్థితి 'ప్రస్తుతానికి బాగలేదు' నుంచి 'అధ్వానం' దిశగా వెళుతోందనేది సుస్పష్టం.

విశ్లేషణ

పి. విక్టర్ విజయ్ కుమార్

చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఆర్బీఐ కేంద్ర ప్రభుత్వానికి అక్షరాలా రూ. 1.76 లక్షల కోట్లను డివిడెండ్ పేరుతో బదిలీ చేయాలని నిర్ణయించింది. ఇది భారతీయ ఆర్థిక శాస్త్రంలోనే చారిత్రక సంఘటన. 1990లలో లిబరలైజేషన్ జరగడానికి ముందున్న సంకట సమయంలో కూడా ఈ చర్య తీసుకోలేదు. ఇలా చేయడం తప్పాఒప్పా అని చూడ్డం ఒక కోణం అయితే, ఆర్బీఐ స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందా అనేది మరో కోణం. ప్రస్తుతానికి ఆర్బీఐ స్వయం ప్రతిపత్తి గురించి మాట్లాడ్డం పెద్ద గీత ముందు చిన్నగీతను చూసినట్టు ఉంటుంది. ఆర్బీఐ స్వయం ప్రతిపత్తి ఇంకా మిగిలుందనే విశ్వాసాలను గౌరవిస్తూ ముందు అర్థం చేసుకోవాల్సిన ముఖ్యాంశాలు చూద్దాం. ఇది పూర్వపు గవర్నర్ బిమల్ జలాన్ ఆధ్వర్యంలో ఉన్న కమిటీ ప్రతిపాదించిన సూత్రంప్రకారం ఎకనమిక్ క్యాపిటల్ ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా ఇలా చేయడం జరిగింది. ఆకస్మిక లేదా తక్షణ ఆర్థిక సమస్యలను ఎదుర్కోడానికి ఆర్బీఐ వద్ద సరి అయిన క్యాపిటల్ ఉందా లేదా అన్నది ప్రాథమికంగా చూడాలి.

మన రూపాయి విలువ అనుకోని విధంగా క్షీణించినా లేదా పెరిగినా, మన దగ్గర తాత్కాలిక లిక్విడిటీ సమస్యలు ఏవన్నా వచ్చినా, బాండ్ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం అవసరం. అలాంటి వాటి కోసం ఆర్బీఐ కొంత డబ్బు వెనకేసుకుని ఉంటుంది. ఇది కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలలో భాగంగా కొంచెం కొంచెం రిజర్వుగా పెట్టుకుంటూ వచ్చింది. అందులో డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం ఏభై, అరవై వేల కోట్లు ఇచ్చుకోగా మిగిలించుకుంటూ వచ్చిన క్యాపిటల్ అది.

అభివృద్ధి చెందిన దేశాలలో సెంట్రల్ బ్యాంకులు 13-14 శాతం ఆస్తులు రిజర్వ్‌గా ఉంచుకుంటున్నాయి. మనం కేవలం 7 శాతం మించకుండా పెట్టుకున్న రిజర్వ్ ఇది. ఇప్పటికి సుమారు రూ. 2.4 లక్షల కోట్ల ఆపత్కాల నిధి ఉంటే అందులో నుండి రూ. 1.23 లక్షల కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇంకా నిశితంగా ఈ 'వెసులుబాటు భావాన్ని' అర్థం చేసుకోవాలంటే 'తలసరి' లెక్కన చూడాలి. ఆర్థిక సమస్య తీవ్రత అంచనా దొరకదు. మనకుండే ఆస్తులను మనం ఎంతమందిమి పంచుకుంటున్నాం అన్నది ఒక ఆర్థిక శాస్త్రవేత్తకుండాల్సిన సెన్సిటివిటీ. ఒక వ్యక్తికి ఎంత సంపాదించే సామర్థ్యం ఉంది, అందులో సగటున మనం ఎంత రిజర్వ్‌గా వాడుకుంటున్నాం అన్నది ముఖ్యం. ఎందుకంటే దేశ ఆర్థిక వ్యవస్థ కష్టాల్లో పడ్డం అంటే వ్యక్తుల సముదాయం, సంస్థల సముదాయం కష్టాల్లో పడ్డట్టు. వ్యక్తిగత స్థాయిలో కాకుండా ఒక సమూహంగా మనం కేంద్రస్థాయిలో కొంత రిజర్వ్ ఏర్పాటు చేసుకుంటాము. ఆ కోణంలో చూస్తే - మన రిజర్వ్ శాతం అభివృద్ధి చెందిన దేశాల రిజర్వ్ శాతంతో పోలిస్తే కనీసం ఐదోవంతు కూడా ఉండదు. ఇలా అత్యవసర నిధి ప్రపంచంలో అతి తక్కువగా ఉన్న దేశాలలో మనదొకటి. అంత తక్కువలో ఉన్నది ప్రభుత్వానికి ఇచ్చేసి వాడుకోమంటున్నాం. దానివలన భవిష్యత్తులో ఏదైనా అనుకోని విపత్తు వస్తే ఆర్బీఐ తట్టుకునే సామర్థ్యం కోల్పోతుంది.

మన జీడీపీ సుమారు 190 లక్షల కోట్ల రూపాయలు. మన

సేవింగ్స్ రేటు అతి తక్కువ స్థాయిలో ఉంది. 2008లో 37 శాతంగా ఉన్న ఈ సేవింగ్స్ రేటు ఇప్పుడు 30 శాతానికి పడిపోయింది. అంటే వ్యక్తిలేదా సంస్థ స్థాయిలో మనకుండే వెసులుబాటులో నాలుగోవంతు ఇప్పటికే తగ్గిపోయింది. మన దేశంలో జరిగే ద్రవ్య లావాదేవీలకు కావాల్సిన వెసులుబాటు ఇప్పుడు ఆర్బీఐకి లోపించింది. అంటే - రేపు చైనా, అమెరికా వ్యాపార ఘర్షణ వలన రూపాయి దెబ్బతిన్నా, మన బాండ్ మార్కెట్లో వడ్డీరేట్లు అస్తవ్యస్తతకు గురైన సందర్భాలను ఎదుర్కోవడంలో ఆర్బీఐ శక్తి సామర్థ్యాలు బాగా తగ్గుముఖం పట్టినట్టే. ఇంతకుముందులా నమ్మకంగా వేలకోట్లు మార్కెట్లో పెట్టేసి అడ్డుపడి సమతూకంగా వ్యవహరించే స్థితి ఇక ఆర్బీఐకి లేదు. ఇది వాస్తవం. సింపుల్‌గా చెప్పాలంటే మన ఆర్థిక వ్యవస్థను దేహంగా భావిస్తే, మనలో కొవ్వు రూపంలో నిలువ ఉన్న సొమ్ము ఈ ఆర్బీఐ రిజర్వ్. ఇది కాస్తా సగానికి పైగా కరిగిపోయింది. మన శక్తి లోపించే కొద్దీ కొవ్వు కరిగిపోతే ఇక ఉన్న కండలు కరిగించాల్సిన పరిస్థితి వస్తుంది అని సాధారణ పరిభాషలో చెప్పుకోవచ్చు.

ఉదాహరణకు కశ్మీరు విషయంలో 370 ఆర్టికల్ రద్దు జరిగాక - మన దేశభద్రత విషయంలో విదేశీ మదుపుదార్లు అప్రమత్తంగా ఉంటున్నారు. ఒక్క జూలైలోనే విదేశీ వ్యవస్థాగత మదుపుదార్లు సుమారు రూ. 8,000 కోట్లను దేశంనుంచి ఉపసంహరించారు. మన దేశంలో ఉండే రాజకీయ పరిస్థితుల వలన, అంతర్జాతీయంగా అమెరికా, చైనా మధ్య జరుగుతున్న ఘర్షణ వలన ఆర్థిక వ్యవస్థ ఏ దిశగా వెళుతుందో ఇతమిద్దంగా చెప్పడం కష్టం. ఫైనాన్స్ దిగ్గజం ఐఎల్ఎఫ్ఎస్ ఊహించని విధంగా కూలిపోవడం మన ఆర్థిక వ్యవస్థకు ఒక షాక్. అలాగే దీవాన్ లాంటి పెద్ద హౌసింగ్ సంస్థలు ఇకపై లోన్లు ఇవ్వలేని స్థితికి వచ్చి, డీఫాల్ట్ చేస్తున్నపరిస్థితి ఊహించనిది. కేవలం గత సంవత్సరంలోనే బ్యాంకింగ్ రంగంలో బయటపడిన మోసం విలువ రూ. 70,000 కోట్లు. ఇవి మనం ముందే ఊహించి ప్లాన్ చేసుకున్న పరిణామాలు కావు. ఇవన్నీ ఆర్థికవ్యవస్థలో కరిగిపోతున్న మన ఆస్తి విలువలు. ఒక్క ఐఎల్ఎఫ్ఎస్ కరిగిపోవడంతో రమారమి లక్ష కోట్ల ప్రాజెక్టులు నిధులు పొందే సామర్థ్యం మనదగ్గర క్షీణించింది. ఈవిధంగా మనం ప్రతి బ్యాంకులో ప్రస్తుతం ఉన్న సంస్కృతి చూస్తూ పోతే కొన్నిలక్షల కోట్ల ప్రాజెక్టులకు నిధులు అందచేయగలిగే సామర్థ్యం ఇప్పటికే కోల్పోయాం.

ఈ పరిస్థితి అంతా గమనిస్తే- మన ఆర్థిక వ్యవస్థ ముందుకెళ్ళడానికి కావాల్సింది మన దగ్గర ఎన్నడూలేని విధంగా పడిపోతున్న గ్రామీణ వినియోగ సామర్థ్యం పెరగడం. అధిక జనాభా ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నారు. స్వేచ్ఛగా ఖర్చు పెట్టడం కూడా పట్టణ స్థాయిలో బాగా దెబ్బతిన్నది. వీటి కోసం మనం చిన్నతరహా, మధ్యతరహా సంస్థలను ప్రోత్సహించాల్సి ఉంది. మొండి బకాయిల బూచి చూపించి మనం అప్పులు ఇవ్వడం ఆపేస్తే ఇక ముందుకు వెళ్ళే పరిస్థితి లేదు. నిజానికి ఉద్దేశపూర్వక ఎగవేతదారులైన పెద్ద సంస్థల వలన జరిగినవే ఎక్కువ శాతం. మొత్తం లోన్లలో ఉద్దేశపూర్వక ఎగవేతదారుల శాతం 10 కంటే తక్కువ ఉండొచ్చు. వాస్తవానికి అది ఎక్కువే. అయితే - నూరుశాతం అప్పు తీసుకున్న వాళ్ళు ఎగవేయడానికి తీసుకుంటారనే భావంతో పోలిస్తే మాత్రం తక్కువే. ఈ చిన్న, మధ్యతరహా పరిశ్రమలకి అందవలసిన అప్పుల కోసం ఒక రిస్క్ కుషన్ ఏర్పాటు చేసుకోవలసి ఉంది. పెద్ద బ్యాంకులను విలీనం చేసే ఆలోచన చేసిన ప్రభుత్వం ఈ రూ. 1.76 లక్షల కోట్లలో రూ. 70,000 కోట్లు బ్యాంకులకు ఇచ్చి ఇదెలా సాధించగలదో మనకు ఇప్పటికీ తెలీదు. మిగతా డబ్బులు ప్రభుత్వం ఈ సంవత్సరం తగ్గిన పన్నుల చెల్లింపులు పూరించడానికి వాడుతుందని తెలిసింది.

బదిలీ అయిన ఈ మొత్తం డబ్బును ప్రభుత్వం ఎలా వినియోగం చేస్తుందనేది కీలకమైనప్పుడు, ఇది కేవలం ద్రవ్యలోటుకు వాడుకోడానికి మాత్రమే ఉపయోగపడుతుంది అనేది నిరాశాజనకమైన విషయం. ప్రాజెక్టులకు నిధులు ఆగిపోయిన ఈ పరిస్థితుల్లో కొత్త ప్రాజెక్టులు పెరిగి, సామాన్య మానవుడి ఆదాయ స్థాయి పెంచాల్సిన దిశగా ఈ డబ్బు ఉపయోగపడదు అనేది విదితం. మన దేశ స్థితి 'ప్రస్తుతానికి బాలేదు' నుంచి 'అధ్వానం' దిశగా వెళుతోందనేది సుస్పష్టం. మన ఆర్బీఐ కష్టమొస్తే కోలుకునే శక్తి ఇంతకు ముందులా ఉండబోదు. సామాన్యుడికి అందని ఈ సూక్ష్మ విషయాలు ఇకపై తప్పనిసరిగా వ్యక్తిగత క్షేమం దృష్ట్యా గమనంలో ఉంచుకోవాల్సి ఉంది. ప్రముఖ ఆర్థికవేత్త అన్నట్టు ఆర్థిక మందగమనం ఉన్నప్పుడు పెంపుడు కుక్క కూడా బిస్కెట్లు దొరికే పరిస్థితి ఉందా లేదా అని ఆలోచిస్తుందట.

ప్రభుత్వం ఈ డబ్బుతో మేజిక్ చేసే పరిస్థితిలో లేదు. అందుకు పాలసీ స్థాయిలో నిర్ణయాలు అవసరం. విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులపై ట్యాక్స్ తీసేయడం లాంటివి గొప్ప ఊపిరి పీల్చుకునే చర్యలు కావు. ప్రభుత్వమే ముందుపడి అమలు చేసే ప్రాజెక్టులను త్వరితగతిన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ప్రభుత్వ సంస్థల నుండి రావల్సిన బకాయిలను వెంటనే వ్యవస్థలోకి తేవాల్సి ఉంది. ముఖ్యంగా - మన దేశం కాంగ్రెస్ పాలన నుంచి ఇప్పటిదాకా కూడా 'పాలసీ బాటిల్ నెక్స్'తో సతమతమౌతూనే ఉంది. ఇవేవీ మనం పట్టించుకోకుండా ఇంకా ఎన్నాళ్ళు ఇలా కొవ్వు కరిగించుకుంటాం?

వ్యాసకర్త ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్, భారీమౌలిక పరిశ్రమల చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్
ఈ-మెయిల్ : pvvkumar@yahoo.co.uk

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

సోషల్ మీడియా

వాస్తవం

"ఇప్పుడే కశ్మీర్ నుంచి వచ్చా. అక్కడి పరిస్థితులు అందరూ ఊహిస్తున్న దానికంటే తీవ్రంగానే ఉన్నాయి. సాయుధ బలగాలు అర్ధరాత్రి ఇళ్లపై దాడులు చేసి పన్నెండేళ్ల వాళ్లని చితకబాదుతున్నారు. అత్యాచారం చేస్తామంటూ మహిళలను బెదిరిస్తున్నారు. యువకులకు విద్యుత్ షాక్ ఇస్తున్నారు. వాళ్లు ఎక్కడ ఉన్నారో కుటుంబ సభ్యులకు కూడా తెలియదు. మీ అందరూ అనుకుంటున్న సాధారణ పరిస్థితి ఇలా ఉంది. ఇలాంటి పరిస్థితి కశ్మీర్‌లో నేనెప్పుడూ చూడలేదు. కశ్మీర్‌లో భారత మీడియా పట్ల గతంలో ఎన్నడూ లేనంత ద్వేషం నెలకొని ఉంది"

- రాణా అయూబ్, జర్నలిస్ట్

విమర్శ

"ఢిల్లీకి చెందిన సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఉపేంద్ర కౌల్‌కు ఎన్ఐఏ నుంచి సమన్లు వచ్చాయి. 2017లో ఉగ్రవాదులకు నిధులు అందజేసిన కేసులో ప్రశ్నించాలని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌లో 370వ అధికరణాన్ని తొలగించడంపై ఒక టీవీ ఛానెల్ చర్చలో పాల్గొన్న సందర్భంలో విమర్శలు చేసిన కొద్ది రోజులకే ఆ వైద్యుడికి ఈ సమన్లు రావడం గమనార్హం"

- విజైతా సింగ్, జర్నలిస్ట్

సహకారం

"ఛాందసవాదులు ఎప్పుడూ మన దేశాన్ని పాకిస్తాన్‌తోనే ఎందుకు పోలుస్తారు? ఆర్థికంగా ఎదిగిన చైనాతో ఎందుకు పోల్చరు? అదే కారణంతో వారు కటిక పేదలపై మూకదాడులకు పాల్పడుతున్నారు. సాధారణంగా వీళ్లు పిరికిపందలు. పాక్ ఆర్థిక సహకారంతో అనేది వీరి తాజా ఆరోపణ. వాస్తవానికి వారి నిధులు ఆ దేశానికే సరిపోవు. ఇక ట్విట్టర్‌లో వారికి ఏవిధంగా ఆర్థిక సహకారం అందిస్తారు"

- సంగీత, రచయిత

కథలు

"చార్లెస్ డికెన్స్ తన రచనలు తాను చేసుకుంటూ తన పదిమంది పిల్లల పెంపకం బాధ్యత భార్యపై వదిలేశాడు. తర్వాత ఆమె పాటికి ఆమెను వదిలేసి ఓ పద్దెనిమిదేళ్ల అమ్మాయి వెంట వెళ్లిపోయాడు. సాహిత్యంలో పేరెన్నికగన్న ఇలాంటి పురుష పుంగవుల కథలెన్నో నాకు తెలుసు"

- కవితా రావు, రచయిత్రి

స్థానం

"పాకిస్తాన్‌కు దాని స్థానమేంటో తెలియజేశాం. 370వ అధికరణం తొలగించాం. దాంతో అర్బన్ నక్సల్స్ కలత చెంది నెహ్రూతో కలిసి కుట్రపూరితంగా ఆర్థిక వ్యవస్థను కూలదోస్తున్నారు"

- రోహిణీ సింగ్, జర్నలిస్ట్

జీడీపీ

"భారత జీడీపీ పెరుగుదల ఆశ్చర్యకరంగా ఐదుశాతానికి పడిపోయింది. యూపీఏ హయాంలో సాధించిన 10.08శాతంలో ఇది సగం. కాంగ్రెస్ ఎకనమిక్స్ కీ బీజేపీ పకోడ మిక్స్ అదీ తేడా"

- షమా మహమ్మద్, కాంగ్రెస్ నేత

పోపుల డబ్బా దోపిడీ

ఇంట్లో అమ్మ పోపుల డబ్బా నిర్వహిస్తూ ఉంటుంది. ఆ విషయం ఇంటి యజమాని నాన్నకు తెలిసినా పట్టించుకోడు. ఆ విషయంలో వేలు పెట్టడు. ఆ సొమ్ముపై అట్టే ఆశ పడడు. ఎందుకంటే దాని విలువ తెలుసు కాబట్టి. అత్యవసర వేళల్లో ఆదుకుంటుంది కాబట్టి. అమ్మ స్వేచ్ఛకు అడ్డు తగలడు. అలాగే అమ్మ లాగే రిజర్వు బ్యాంకు మిగులు నిధులు దాస్తుంది. సంవత్సరానికి ఒక ఏభై వేల కోట్ల రూపాయల మేరకు యజమాని లాంటి ప్రభుత్వానికి సర్దుబాటు చేస్తూ వస్తుంది.

మిగతా ధనం అట్టే పెట్టుకొని అవసరమైన ఆర్థిక నిర్వహణ చేస్తుంది. అందుకనే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ప్రపంచ ఆర్థిక పరిస్థితి దివాలా తీసినా మన దేశం ఆర్థికంగా పటిష్టత కోల్పోలేదు. అయితే ఈసారి మాత్రం మరీ లక్షా డెబ్బై ఆరు వేల కోట్ల రూపాయల మిగులును ప్రభుత్వ ఖజానాకు బదిలీ చెయ్యడం ఆశ్చర్యకరమే. ప్రభుత్వం ఒత్తిడి లేకుండా అంత మొత్తం బదిలీ జరుగుతుందా! అవసరం ఏర్పడినప్పుడు ఇవ్వాల్సిందే కానీ దాని వల్ల రిజర్వ్ బ్యాంకు బలహీన పడదా అన్నది అనుమానం. సదరు బ్యాంకు ప్రభావం బలహీన పడడం దీర్ఘకాలికంగా నష్టం కాదా! కేంద్రప్రభుత్వంతో ఆర్థిక విధానాలపై ఘర్షణ వాతావరణం తలెత్తినప్పుడల్లా రిజర్వ్ బ్యాంక్ పెద్ద తలకాయలు పక్కకు తప్పుకునే పరిస్థితిని దశాబ్దాలుగా దేశం చవి చూస్తూనే ఉంది. తన నిర్ణయాలతో ఏకీభవించని ఆర్బీఐ గవర్నర్లను శంకరగిరి మాన్యాలు పట్టించడంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ తక్కువేమీ తినలేదు. అందుకే ఆర్బీఐ కొత్త గవర్నర్ రిజర్వ్ బ్యాంకు నిల్వలనుంచి భారీ మొత్తాన్ని కేంద్రానికి దఖలు పరుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తటస్థ ఆర్థికవేత్తలు కూడా అభిశంసించారు.

ఏమైనా ఇది ప్రజాధనమే కదా. ప్రభుత్వం సరైన రీతిలో వినియోగించాలి. నిరుద్యోగం, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల దివాలా, రెవెన్యూ, ద్రవ్య లోటుతో సతమతమవుతున్న ఆర్థికం గట్టెక్కే మార్గాలు చూడాలి. అసలు సమస్య అధిగమించేందుకు వెసులుబాటు కల్పించే మార్గాలు వెతకడం ఎంత ముఖ్యమో, నిజమైన పరిష్కారాలు పట్టుకోవడం అంతే ముఖ్యం. పోపుల డబ్బాలోని సొమ్ము అట్టే ప్రాబ్లమ్స్ తీర్చలేదు.

దాడి చిలకా శంకర్, నెల్లిమర్ల
విజయనగరం | 94408 36931

ఎవరా శివుడు?

శ్రీరమణ

మనం మద్రాస్ నుంచి విడిపోయినపుడు, సర్దార్ పటేల్ పుణ్యమా అని చక్కటి మహానగరం కాపిటల్‌గా అమిరింది. సుఖంగా వడ్డించిన విస్తరి ముందు కూచునే అవకాశం దొరికింది. కాపిటల్ నిర్మాణం, కష్టనష్టాలు మనకి తెలియవు. అసెంబ్లీ నించి హైకోర్టు దాకా, లేక్ వ్యూ అతిథి గృహం దగ్గర్నించి దవాఖానాల్దాకా దక్కాయ్. ఏ ముఖ్యమంత్రి సింహాసనం ఎక్కినా నైజాం నవాబు వైభవాలన్నింటినీ అందిపుచ్చుకుని అనుభవించాడు. అప్పట్నించీ పెద్దగా పేర్లు రిపేర్లు జోలికి పోకుండా బండి లాగించుకుంటూ వచ్చారు. అయిదారేళ్లనాడు మళ్లీ విడిపోయాం. తెలంగాణకి వడ్డించిన విస్తరి యథాతథంగా దక్కింది. రెండుగా విడగొట్టినప్పుడు పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిని అన్నదమ్ములు స్వేచ్ఛగా వాడుకోండని వెసులుబాటు కల్పించారు. ఎవరి 'ఇగో'

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
31-8-2019

కుట్ర కోణం

రాజకీయాల్లో తరచుగా వినపడే కోణం.. కాన్‌స్పిరసీ థియరీ! దివంగత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి మరణం వెనక ఉన్న కోణాన్ని చూపించడానికి తీసిన సినిమా "ది తాష్కెంట్ ఫైల్స్!" అన్ని కోణాలూ ఆవిష్కరించిన పాత్రికేయురాలు రాగిణి ఫూలే వెనక కూడా ఒక కాన్‌స్పిరసీ ఉన్న విషయాన్నీ నాటకీయంగా బహిర్గతం చేస్తుందీ సినిమా...

''కౌన్ కహెతాహై కి మరే హుయే పీఎం సే కిసీకో ఫాయిదా నహీ హోతా (ఎవరన్నారు.. చనిపోయిన ప్రధాని వల్ల ఎవరికీ లాభం ఉండదని)''.. అనే లైన్ ఆధారంగా అల్లుకున్న సినిమానే ''ది తాష్కెంట్ ఫైల్స్!'' జీ5లో స్ట్రీమ్ అవుతోంది.

తాష్కెంట్ అనగానే గుర్తుకొచ్చే మొదటి వ్యక్తి దివగంత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి. 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం జరిగినప్పుడు ప్రధాన మంత్రిగా ఉన్నారు. తర్వాత 1966లో పాకిస్తాన్‌తో మైత్రి ఒడంబడిక మీద తాష్కెంట్‌లో చర్చలు జరిగాయి. ఆ ఒడంబడిక మీద సంతకం చేశాక కొన్ని గంటలకే.. అంటే 1966, జనవరి 11న (తాష్కెంట్‌లోనే) చనిపోయారు. గుండెపోటుతో కన్నుమూసినట్టు ప్రకటించారు. అయితే ఈ మరణం మిస్టరీ అంటూ ''తాష్కెంట్ కాన్‌స్పిరసీ థియరీలు'' చాలా ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ఒకటి ''ఆయన మీద విషప్రయోగం జరగడం వల్లే ప్రాణాలు పోయాయని.. అది బయటపడకుండా ఆయన శరీరంలోంచి ఆ విషాన్ని తీశారని.. దీనికి గుర్తుగా ఆయన శరీరం మీద గాట్లు, రక్తం మరకలూ ఉన్నాయ''నే థియరీ. దీన్ని పట్టుకునే ''ది తాష్కెంట్ ఫైల్స్'' సినిమా నడుస్తుంది. ఈ థియరీని బలపరిచే ఆధారాలతో ఉన్న డాక్యుమెంట్స్, వ్యాసాలు, ఇంటర్వ్యూలు, కేజీబీ అండ్ ది వరల్డ్ అనే పుస్తకం, లాల్‌బహదూర్ శాస్త్రి కుటుంబ సభ్యుల రిఫెరెన్సెస్‌ను ఈ సినిమాలో పొందుపరిచారు. అలాగే ఆయన ప్రెస్ సెక్రటరీ కుల్‌దీప్ నయ్యర్, జర్నలిస్ట్ అంజు ధార్‌ల కామెంట్స్‌నూ ఇందులో చూపించారు.

అసలు కథలోకి...

లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడ్తున్న తరుణం.. రాగిణి ఫూలె (శ్వేత బసు ప్రసాద్).. అనే జర్నలిస్ట్ మీద పొలిటికల్ స్కూప్‌కి సంబంధించి విపరీతమైన ఒత్తిడి పెడ్తూంటాడు ఆమె బాస్. ఫలానా తేదీ నాటికి సంచలన వార్త తేవాలని డెడ్‌లైన్ కూడా నిర్ణయిస్తాడు. ఆ వేటలో పడ్తుంది రాగిణి. సరిగ్గా ఆ సమయంలోనే ఒక అపరిచిత ఫోన్‌కాల్ వస్తుంది ఆమెకు. లాల్‌బహదూర్ శాస్త్రి మరణానికి సంబంధించిన మిస్టరీని సంచలన వార్తగా మలచుకొమ్మని.. క్లూస్ ఇస్తామంటూ! అన్నట్టుగానే ఆ ఆధారాలన్నిటినీ పంపిస్తారు. వాటిని ఆమె చదివి.. చూసి.. ఆ మిస్టరీ డెత్‌కు సంబంధించిన వార్తా కథనాన్ని పేపర్లో రాస్తుంది. ఆ వార్త నిజంగానే సంచలనం అవుతుంది. ప్రభుత్వ, ప్రభుత్వేతర ఢిల్లీ కేంద్ర రాజకీయాల్లోనూ రచ్చ జరుగుతుంది. లాల్‌బహదూర్ శాస్త్రిది హత్య అని చెప్పున్న ఆ వార్తలోని విషయాల నిజానిజాలను నిగ్గు తేల్చాల్సిందిగా హోం మినిస్టర్ (నసిరుద్దీన్ షా) ఒక కమిటీని ఏర్పాటు చేస్తాడు. తొమ్మది మంది సభ్యులతో కూడిన ఆ కమిటీకి శ్యామ్ సుందర్ త్రిపాఠీ (మిథున్ చక్రవర్తి) అనే రాజకీయ నాయకుడు అధ్యక్షుడు. చరిత్రకారిణి ప్లస్ జర్నలిస్ట్ అయేషా అలీ షా (పల్లవి జోషి), ఎన్‌జీవో నిర్వాహకురాలు ఇందిరా జోసెఫ్ రాయ్ (మందిరా బేడీ), వార్త రాసిన రాగిణి ఫూలేతో పాటు జ్యుడీషియరీ, పోలీస్, ఇంటెలిజెన్స్ మొదలైన రంగాలకు చెందిన నలుగురు పురుషులూ ఉంటారు. విచారణ మొదలవుతుంది.

ఇంకోవైపు..

దేశ రెండో ప్రధాని సహజ మరణాన్ని హత్యగా ప్రచారం చేస్తోందని రాగిణిని యాంటీ నేషనలిస్ట్, దేశ ద్రోహిగా సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తారు. ఆమెమీద బహిరంగ దాడులకూ దిగుతారు. బయట ప్రచారంలో ఉన్న అర్ధ సత్యాలను, ఇంటర్‌నెట్ ఫేక్ సమాచారంతో వార్తా కథనాన్ని రాసిందని చివరకు ఆమెను కమిటీలోంచి కూడా బహిష్కరిస్తారు. తాను రాసినవి అబద్ధాలు కావని రుజువు చేసుకునేందుకు ఒక అవకాశం ఇవ్వాలని కమిటీకి అర్జీ పెట్టుకుంటుంది రాగిణి.

అసలు ఈ హత్యోదంతం ఇప్పుడెందుకు తెరమీదికి?

రానున్న ఎన్నికల్లో తమ గెలుపుకోసం లాల్‌బహదూర్ శాస్త్రి మరణాన్ని ఒక ఎజెండాగా పెట్టుకోవడానికి. ఆ కాన్‌స్పిరసీ థియరీ వార్త పత్రికలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చేలా.. వచ్చాక సెన్సేషన్ అయ్యేలా అధికార పార్టీయే చేయిస్తుంది. అపరిచితుడి ద్వారా రాగిణికి ఫోన్, అందిన లీడ్, విచారణ కమిటీ.. అన్నిటికీ అధికార పార్టీయే కర్త. కమిటీ ఏర్పాటుకు ముందు రాగిణీని పిలిచి.. కమిటీలో సభ్యురాలిగా ఉండి.. తాను చెప్పినట్టు చేస్తే కొత్త వార్తా చానల్‌కు ఓనర్‌ను చేస్తానని అంటాడు నేత శ్యామ్‌సుందర్ త్రిపాఠీ. ఆ క్రమంలోనే ఆమె మీద దాడులు.. కమిటీ నుంచి బహిష్కరణ.. తిరిగి అర్జీ ఎట్‌సెట్రా.

ఫైనల్ డే..

కమిటీ మెజారిటీ అభిప్రాయం ప్రకారం.. రాగిణి అర్జీని స్వీకరించి విచారణ ముగింపు రోజు ఆమెను కమిటీకి పిలుస్తారు. మీడియాకూ ఆహ్వానం ఉంటుంది. ఆ సమావేశంలోనే రాగిణి.. లాల్ బహదూర్ శాస్త్రి మరణానికి సంబంధించిన ఒక నివేదికను బయటపెడుతుంది.

అందులో ఆయన మీద విషప్రయోగం జరిగి ఉండొచ్చని, కాని పోస్ట్‌మార్టమ్ చేస్తేకాని దాన్ని నిర్ధారించలేమని రాసి ఉన్న వాక్యం ఆధారంగా తన వాదనను వినిపిస్తుంది. పోస్ట్‌మార్టమ్ ఎందుకు చేయించలేదు అప్పటి ప్రభుత్వం అని నిలదీస్తుంది. దానికి అనుబంధంగా వచ్చిన ప్రశ్నలు, సందేహాలకు సమాధానమిస్తుంది. లాల్ బహదూర్ శాస్త్రి చనిపోయిన తర్వాత పదేళ్లకు.. ఎమర్జెన్సీ టైమ్‌లో అప్పటి అధికార పార్టీ .. మన రాజ్యాంగంలో సోషలిస్ట్ పదాన్ని చేర్చిన విషయాన్ని.. అలా ఎందుకు చేర్చారు అన్న వివరణనూ ఇస్తుంది రాగిణి. ఇండియాను రష్యాకు కాలనీగా మార్చుకోవడానికి కేజీబీ ప్రయత్నించిందని దానికి అప్పటి ప్రభుత్వం సహకరించిందని.. అందులో భాగమే సోషలిస్ట్ అనే పదాన్ని చేర్చడమని, లాల్‌బహదూర్ బతికి ఉంటే ఇవన్నీ జరిగి ఉండేవి కావని.. అందుకే అతని హత్యకు కుట్రపన్నారని చెప్తూ.. వాటికి సంబంధించిన ఆధారాలను, నివేదికలను, పుస్తకాలను, కుల్‌దీప్ నయ్యర్, అంజు ధార్ వంటి వాళ్ల వీడియో ఇంటర్వ్యూలను చూపిస్తుంది. మొత్తానికి భారతదేశ రెండో ప్రధానిది కచ్చితంగా హత్యేనని.. కాబట్టే పోస్ట్‌మార్టమ్ చేయకుండా నిర్లక్ష్యం చేశారనే ముగింపునిస్తుంది రాగిణి. ఈ తీరునంతా మీడియా రికార్డ్ చేస్తుంది.

ఎట్ ది ఎండ్..

''మీరు చెప్పినట్టు.. చేశానా? పాస్ అయ్యానా?'' అని అడుగుతుంది రాగిణి.. కమిటీ చైర్మన్ త్రిపాఠీని. నవ్వుతూ ''వెల్‌కమ్ టు పాలిటిక్స్'' అని చెప్పి వెళ్లిపోతాడు త్రిపాఠి. ఆ మాటకు నిశ్చేష్టురాలవుతుంది రాగిణి.

పాలిటిక్స్, జర్నలిజం వేరు వేరు కావు అని ఆ సినిమాలోనే ఒక చోట అంటాడు త్రిపాఠి. అలా ఓ సంచలన వార్త కోసం ఆకలిగా ఉన్న ఒక జర్నలిస్ట్‌ను అన్వేషించి.. సెన్సేషన్‌ను ఎర వేసి.. ఆ జర్నలిస్ట్‌కు తెలియకుండానే ఆమెతో రాజకీయం చేయిస్తారు. లాల్ బహదూర్ శాస్త్రి మరణానికి చుట్టుకున్న అనేక కాన్‌స్పిరసీ థియరీల్లో ఒకదాన్ని వచ్చే ఎన్నికల్లో తమ గెలుపుకి ఎజెండాగా సెట్ చేసుకుంటారు. కనుకే హోమ్ మినిస్టర్ అంటాడు.. 'కౌన్ కహెతాహై కి మరే హుయే పీఎం సే కిసీకో ఫాయిదా నహీ హోతా'' అని. ఈ సినిమాకు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకుడు.

– సరస్వతి రమ

చాక్లెట్ బ్యూటీ

బర్త్‌డే క్వీన్

● క్వీన్ రానియా

బ్రిటన్ రాచకుటుంబానికి చెందిన క్వీన్ ఎలిజబెత్, కేట్ మిడిల్టన్, మేఘన్ మార్కెల్ లా.. క్వీన్ రానియా చాలామందికి తెలియకపోవచ్చు. విద్య, స్త్రీ సాధికారత, మధ్య ఆసియా దేశాల శరణార్థులు స్థితిగతుల గురించి ఆసక్తి ఉన్నవారికి మాత్రం ఈ పేరు బాగా పరిచయం. ఎందుకంటే క్వీన్ రానియా ఈ సామాజికాంశాల కోసమే పాటుపడుతూ దేశవిదేశాల్లో తన ప్రసంగాలతో అందరికీ అవగాహన కల్పిస్తూ ఉంటారు. క్వీన్ రానియా జోర్డాన్ రాజు అల్ అబ్దుల్లా బిన్ అల్-హుస్సేన్ భార్య. 1970 ఆగష్టు 31న కువైట్‌లో పాలస్తీనా దంపతులకు జన్మించారు. అమెరికన్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రురాలు అయ్యాక, అక్కడి సిటీబ్యాంక్‌లోని మార్కెటింగ్ విభాగంలో కొంతకాలం పనిచేశారు. తరువాత జోర్డాన్ రాజధాని అమ్మన్ లో 'ఆపిల్' సంస్థలో చేరారు. ఆపిల్‌లో పనిచేస్తున్నప్పుడే ఒక విందులో జోర్డాన్ యువరాజు అల్ అబ్దుల్లా బిన్ అల్-హుస్సేన్ పరిచయం అయ్యాడు. ఇద్దరి మధ్యా ప్రేమ అంకురించింది. 1993లో వివాహం చేసుకున్నారు. పెళ్లినాటికి ఆమె వయసు 23 ఏళ్లు. అప్పటికి రాజుగా ఉన్న కింగ్ హుస్సేన్ 1999లో మరణించడంతో ఆమె భర్త సింహాసనాన్ని అధిష్ఠించాడు. వెంటనే రానియాను రాణిగా ప్రకటించాడు. అప్పటినుండి రానియా క్వీన్ హోదాలో ప్రపంచ విద్యకు, సమాజ సాధికారతకు కృషి చేస్తున్నారు. మధ్య ఆసియా దేశాలనుంచి ఇతర దేశాలకు వలస వెళ్తున్న వారిపై ప్రపంచదేశాలకు కనికరం కలిగించేందుకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. ''వలస వచ్చే వాళ్లు యుద్ధ ప్రభావాల మూలంగా వాళ్ల ఇళ్లను, అయినవాళ్లను పోగొట్టుకుని మానసికంగా, శారీరకంగా కుంగిపోయి ఏ దిక్కూ తోచని వాళ్లే అయి ఉంటారు. అలాంటి వాళ్లను మనం చిన్న చూపు చూస్తే వాళ్లు ఉగ్రవాదులుగా మారే ప్రమాదం ఉంది. దానికంటే కూడా వాళ్లు గౌరవంగా బతకడానికి అవకాశం కల్పించి, వాళ్లకు ఒక దారి చూపిస్తే బాధ్యత గల పౌరులు అవుతారు'' అని చెబుతుంటారు క్వీన్ రానియా. ఆమె రచయిత్రి కూడా. ముఖ్యంగా చిన్న పిల్లల మానసిక వికాసం కోసం పుస్తకాలు రాశారు. ది కింగ్స్ గిఫ్ట్, ఎటర్నల్ బ్యూటీ, మహా ఆఫ్ ది మౌంటైన్స్, ది శాండ్విచ్ స్వాప్ వాటిలో ముఖ్యమైనవి. నేటితో నలభై తొమ్మిదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న రానియా.. 'ఏంటి! ఈ యువతికి ఇంత వయసు ఉంటుందా!' అనిపించేలా ఉంటారు. ఓప్రా విన్‌ఫ్రే చేసిన ఒక ఇంటర్వ్యూలో ''ఇంత అందంగా ఉన్నారు, ప్రపంచంలోని ఇన్ని అంశాల గురించి పాటుపడుతున్నారు. అసలు మీ బ్యూటీ సీక్రెట్ ఏంటి?'' అన్నప్పుడు 'చాక్లెట్' అని సమాధానమిచ్చారామె.

● ది శాండ్విచ్ స్వాప్ : పిల్లల కోసం రానియా రాసిన పుస్తకం

– రేఖ పర్వతాల

చెట్టు నీడ

పుణ్యాత్ముల ప్రభావం

ధర్మరాజు శాంత మూర్తి. ధర్మానికి కట్టు బడినవాడు. నెమ్మదితనం ఉన్నవాడు. ఆయన ఉన్న పరిసరాలన్నీ శాంతితో నిండిపోయేవి. మహా భారత యుద్ధానంతరం స్వర్గారోహణం చేస్తూ ధర్మరాజు వెళుతున్నప్పుడు మార్గ మధ్యంలో నరకం పక్కగుండా ఆయన నడుస్తున్నాడు. నరకం చాలా దారుణంగా వుంది. చూడడానికి భయోత్పాతంగా ఉంది. పాపులని చిత్ర హింసలు పెట్టడం, నూనెలో కాల్చడం, మంటల్లో వేయడం వంటి అనేక కఠిన శిక్షలతో నిండి ఉంది. దాంతో నరకంలో భరించలేని వేడి. ధర్మరాజు నరకం పక్కనుండి వెళుతూ ఉంటే ఆయన శరీరంలో నుంచి ఆ చలువదనం ప్రసరించి నరకలోకమంతటా పిల్లగాలి వీచింది. ఆ వాతావరణంలోని ఆహ్లాదాన్ని పాపులందరూ అనుభవించారు. ఎందుకిలా జరిగిందని చూస్తే పక్కగా ధర్మరాజు వెళుతున్నాడు. దాంతో నరక వాసులందరూ పరుగెత్తుకుంటూ వచ్చారు.

''స్వామీ! మీరు అడుగుపెడితేనే మేము ఇంత హాయిని పొందాము. చల్లని ఆహ్లాదకరమైన వాతావరణంతో ఈ పరిసరాలన్నీ నిండిపోయాయి. దయచేసి మీరు కొంతకాలం ఇక్కడ ఉంటే మేము ఎంతో ప్రశాంతతని అనుభవిస్తాము స్వామీ! అనుక్షణం. చిత్రహింసలను అనుభవించే

మమ్మల్ని మీరు కరుణించి ఇక్కడ ఉంటే మా పాపాల కు విముక్తి కూడా కలుగుతుంది'' అని వేడుకొన్నారు. ధర్మరాజు చిరునవ్వుతో వారి ప్రార్థన మన్నించి అక్కడ కొంతకాలం ఉండటానికి అంగీకరించాడు. కానీ ఆయన అలా అక్కడ ఉంటే ఇంక స్వర్గానికి, నరకానికి తేడా వుండదు. పాపులకు శిక్ష ఉండదు. ధర్మరాజు వల్ల ధర్మమే తల కిందులయ్యే ప్రమాదం ఏర్పడింది. ఎంతకాలానికీ ఆయన రాకపోయేసరికి దేవదూతలు అక్కడకి వచ్చారు. ''ధర్మరాజా! మీరు ఇక బయల్దేరండి, మనం స్వర్గానికి వెళదాం'' అన్నారు.

అప్పుడు ధర్మరాజు ''నేను ఇక స్వర్గంలో అడుగు పెట్టలేను. నేను చేసిన పుణ్యమంతా ఈ నరకవాసులకి ధారపోశాను కాబట్టి నేను ఇక్కడే ఉండిపోతాను'' అన్నాడు. దేవదూతలు ''ధర్మరాజా! మీరు కడు పుణ్యాత్ములు, ధర్మాత్ములు. మీరెంత పుణ్యం ధారపోసినా అది తరిగేది కాదు. ఇచ్చే కొద్దీ పెరిగేది. మీ దయవల్ల ఈ నరకవాసులు కొంతకాలం పాటు ప్రశాంతత పొందారు. ఇక చాలు. దయచేసి మీరు బయల్దేరండి'' అన్నారు. ధర్మరాజు సెలవు తీసుకుని స్వర్గయాత్రకు వెళ్ళాడు. సృష్టికి విరుద్ధంగా ఏ పనీ చెయ్యకూడదు. కానీ కొంత తను చెయ్య గలిగినది చేశాను'' అని తృప్తి పడ్డాడు ధర్మరాజు.

ఉత్తములు ఎక్కడుంటే అక్కడ ఉల్లాస భరిత వాతావరణం ఉంటుంది. సాధుస్వభావులు ఉన్న చోట శాంతం మూర్తీభవిస్తుంది. ఆ పరిసరాలూ ప్రశాంతంగా వుంటాయి. పూవుల పరిమళం పూల చుట్టూనే వున్నట్లుగా మనిషి తత్వం అతన్ని చుట్టి వుంటుంది. అతనితోబాటే సాగుతుంది. మహానుభావుల పాద ధూళి కూడా పవిత్రమైనదే. కనుక అలాంటివారికోసం ఎదురు చూస్తుండాలి.

–డి.వి.ఆర్.

రేపటి 'ఫన్‌డే'లో..!

ఓడిపోయిన మనిషి

మనిషి ఎప్పుడు ఓడిపోతాడు? ఎప్పుడు గెలుస్తాడు? చదువు, డబ్బు ఉండి కూడా అసంతృప్తి, దిగులుకు కారణం ఏమిటి? ఆనందానికి, ఆరోగ్యానికి, నవనవోన్మేషతకి మూలం ఎక్కడ?

జీవితాన్ని తేలిగ్గా సహజంగా తీసుకోవడమా! కృత్రిమమైన నీతులు భయాలు పెద్దరికాలు అడ్డురాక పోవడమా! ఏదో చేయాలని తలచి చేయలేకపోయిన వేదనా!

జీవిత రహస్యాన్ని ఎక్కడ మరచిపోతున్నాం? ఏ సమయంలో జీవించడంలోని కీలకం జారిపోతుంది?

ప్రఖ్యాత రచయిత బాలగంగాధర తిలక్ కథ 'ఓడిపోయిన మనిషి'లో చదవండి.

అజ్ఞాత వీరుడు

తోవ పొడవునా అందరూ లింగడు హఠాత్తుగా కనుమరుగై పోవడం గురించే విస్మయంగా చెప్పుకుంటున్నారు.

''లింగా, లింగా'' అని కేకలేశాడు సుబ్బన్న. అడవిలో నుంచి ''లింగా, లింగా'' అని ప్రతిధ్వని వచ్చింది.

లింగడు ఎక్కడా కనిపించడం లేదు. పడవ దగ్గరకు పరుగెత్తారు. అక్కడా లేడు.

భీకరమైన చీకటిని కప్పుకొని భయంకరంగా ప్రవహిస్తున్న నీటిని తదేకంగా చూసి వణికిపోయాడు సుబ్బన్న. అతడికి దుఃఖం ఆగడం లేదు.

''ఏడవకురా, అయ్య తప్పకుండా వస్తాడు'' అంటూ కొడుకు కన్నీరు తుడిచింది తల్లి.

ఇంతకీ లింగడు కనిపించాడా?

కన్నడ కథ 'అజ్ఞాత వీరుడు'లో చదవండి.

ఇటు రా నాయనా!

ఆత్మ అంటే ఏమిటి? దేహం కంటే ఆత్మ ఏ రకంగా భిన్నమైంది? ఆత్మపదార్థం ఎలా ఉంటుంది? దాని ఉనికిని సామాన్యుడు కూడా తెలుసుకోడం ఎలా? మాయను దాటించేది ఏది?.....'ఇటు రా నాయనా!' (ఆదిశంకరాచార్యుల జీవితచరిత్ర-12)లో చదవండి.

ఇంకా... విశిష్ట వినాయక ఆలయాలు (ముఖచిత్ర కథనం), మా గుండెల్లో కొలువుంటావు రాజన్నా! (పాటతత్వం), భారతీయ ఆత్మను కదిలించినవాడు: చక్రవర్తి రాజగోపాలాచారి (ధృవతారలు), చీకటి మొర (పురానీతి), హిట్ లిస్ట్ (హారర్), అనైతికం (క్రైమ్), తెలుగు జాతీయాల వివరణ....మిమ్మల్ని ఆకట్టుకునే మరెన్నో శీర్షికలు రేపటి **ఫన్‌డే**లో చదవండి.

అందమైన భాష వియత్నామీజ్

చితేన్ లాజీ

● సంప్రదాయ దుస్తులలో వియత్నామీ యువతి (ప్రతీకాత్మక చిత్రం)

వియత్నాంలో మోటార్ బైక్‌లు ఎక్కువ. మన దగ్గరలా రోడ్లనిండా కార్లు కనిపించవు. ఎటు చూసినా బైకులే. అక్కడి మహిళలు కూడా బైక్‌ల మీదే బయటి పనులు చక్కబెట్టేస్తుంటారు. ఇక వియత్నామీలు ఇష్టంగా తినే నూడుల్ సూప్ 'ఫో' ఆ దేశపు జాతీయ ఆహారం అనే అనుకోవాలి. 'ఫో'ను వండని, 'ఫో' ఉండని హోటళ్లు, రెస్టారెంట్‌లు ఉండనే ఉండవు. కాఫీ ఘుమఘుమలు ఏ వేళనైనా దేశమంతటా వ్యాపించి ఉంటాయి. బ్రెజిల్ తర్వాత కాఫీ ఎక్కువగా పండే దేశం కూడా ఇదే. 'ఎగ్ కాఫీ' వియత్నాం స్పెషల్. పర్యాటక కేంద్రాలైతే ఎంత రమణీయంగా ఉంటాయో పని గట్టుకుని చెప్పనక్కర్లేదు. ఆ కల్చర్, కట్టడాలు, ప్యారడైజ్ బీచ్‌లు ఆ దేశానికే ప్రత్యేకం. రెండు రోజుల క్రితమే ఇండియా టూరిజం వియత్నాం టూరిజంతో 'టైఅప్' అయింది కూడా.

అయితే వీటన్నిటికన్నా విలక్షణమైనది వియత్నామీ భాష. ''విలక్షణమైనదే కాదు, మధురమైనది కూడా'' అంటారు ఆచార్య కోనాపల్లి రాజారెడ్డి. తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 'సౌత్ ఈస్ట్ ఏషియా అండ్ ఫసిఫిక్' విభాగానికి ఆయన ముఖ్య సలహాదారు. ఆయన కేమిటి వియత్నాంతో సంబంధం? సంబంధం కాదు. బంధం. భారతదేశంలో వియత్నాం భాష మీద పరిశోధన చేసిన ఏకైక వ్యక్తి రాజారెడ్డి! భారత ఆర్మీ అధికారులు వియత్నాంకు వెళ్లే ముందు ఎస్వీయూకు వచ్చి రాజారెడ్డి దగ్గర వియత్నాం భాషలో శిక్షణ పొందారంటే చూడండి. ఎస్వీయూలో చాలామంది బోధన బోధనేతర సిబ్బందికి కూడా ఆయన పెద్దన్నయ్య. రాజారెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాళెం సమీపంలోని కోటూరుగ్రామంలో జన్మించారు. బంగారుపాళెంలో చదివారు. చిత్తూరులో బి.ఏ. డిగ్రీ. తర్వాత ఎస్వీయూ నుంచి హిస్టరీలో ఎం.ఏ. పట్టా. ఆ తర్వాత ఆచార్య వి.యం.రెడ్డి పర్యవేక్షణలో వియత్నాం భాషలో పరిశోధన. ఈ పరిశోధన కోసం వియత్నాంలో ఆయన చాలాకాలం గడిపారు. ఫ్రెంచ్ డిప్లొమాను, వియత్నమీజ్ లాంగ్వేజ్ డిప్లొమాలను కూడా పొందారు. వియత్నాంలో పరిశోధన చేస్తున్న రోజుల్లోనే ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ప్రత్యేక మినహాయింపుతో ఎస్వీయూలో అధ్యాపకుడిగా చేరారు. ఎస్వీయూ ఇండోచైనా విభాగంలో అధ్యాపక వృత్తిని చేపట్టారు. ఆ తర్వాత ఆచార్యులుగా, సెంటర్ ఫర్ సౌత్ ఈస్ట్ ఏసియా అండ్ పసిఫిక్ డైరెక్టరుగా, పాత్య ప్రణాళికా సంఘ అధ్యక్షులుగా ఉన్నారు. భారత విదేశాంగ విధానం, వియత్నాం ఆధ్యయనం వంటి ప్రత్యేకాంశాలపై ఎన్నో పరిశోధనలు చేశారు. వియత్నాంలో జరిగిన కొన్ని సమావేశాలకు భారత ప్రభుత్వ ప్రతినిధిగా హాజరయ్యారు.

రాజారెడ్డి వల్ల ఎస్వీయూలోని ఆయన స్నేహితులైన అధ్యాపకులకు కాస్త వియత్నాం భాషతో పరిచయం ఏర్పడింది. మో...తాయ్...బా... అంటే ఒకటి...రెండు...మూడు. శతబ్ అంటే సైకిల్. అంగ్ తేన్ లాజీ అంటే మగవారిని మీ పేరేమి అని అడగడం... చితేన్ లాజీ అంటే ఆడవారిని మీ పేరేమి? అని అడగడం. ఇలాంటి చిన్న చిన్న పదాలను, వాక్యాలను ఆయన స్నేహితులు సరదాగా వల్లె వేస్తుంటారు. సెప్టెంబర్ 2 వియత్నాం నేషనల్ డే. ఆ దేశ స్వాతంత్ర్య దినం. ఆ సందర్భంగానే సంస్కృత ప్రాకృత భాషల రంగరింపుతో తీపెక్కిన వియత్నామీ భాష గురించీ, ఆ భాషాఫలాలను తెలుగులో నేల సాగు చేస్తున్న రాజిరెడ్డి గురించీ.

– ఆచార్య పేటశ్రీ

అపరిచితురాలైన వియత్నామీ అమ్మాయిని 'చితేన్ లాజీ?' అని అడిగితే అపార్థాలైపోతాయి. 'మీ పేరేమిటండీ' అని ఈ మాటకు అర్థం. కావాలంటే అపరిచితురాలైన అబ్బాయిని 'మీ పేరేమిటండీ? అని అడగొచ్చు. ఏమని అడగాలి వియత్నామీ భాషలో? ఆచార్య రాజారెడ్డిని అడగండి. ఇవనే కాదు, వియత్నాం భాష గురించి ఆయన ఎన్నెన్నో మంచి విషయాలు చెబుతారు.

● వియత్నామీ భాష, సంస్కృతులపై ఆచార్య రాజారెడ్డి ప్రసంగం (ఫైల్ ఫొటో)

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
31-8-2019

ఈ పాటకు ట్యూన్ తెలుసా?



పల్లవి :
176 బీచ్ హౌస్‌లో ప్రేమదేవతా
ఎల్లో చుడీదార్ క్వయిట్ చున్నితో దోచె నా ఎదా
ఓయ్ ఓయ్ అంటూ క్యాజువల్‌గా పిలిచెరో
ఓయ్ ఓయ్ ట్వంటీ సార్లు కల్లో కలిసెరో
ఓయ్ ఓయ్ ఎమ్‌టీ గుండె నిండె నిలిచెరో
ఓయ్... ఓ... ఓ ఓ ఓ..
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ నాలో కలిగే
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ నన్ను కదిపే
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ నాకే దొరికే
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ నన్ను కొరికే
॥176 బీచ్॥

చరణం : 1
రూపంలోన బ్యూటిఫుల్ చేతల్లోన డ్యూటి ఫుల్
మాటల్లోన ఫండమెంటల్
అన్నిట్లోన కేపబుల్ అందరిలోన కేర్‌ఫుల్
అంతేలేని సెంటిమెంటల్
సినిమాలో మెరిసిన పాత్ర సిటీలోన దొరకదురా
నిజంగానే తగిలెను
తార వైజాగు నగరపు చివరన
చల్ చల్ జరిగే...
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ చిల్ కలిగే
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ పల్ పల్ పెరిగే
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ పైకెదిగే

చరణం : 2
డబ్బుంటేనే అలర్జీ భక్తంటేనే ఎనర్జీ
నమ్ముతుంది న్యూమరాలజీ
ఇంటిముందు నర్సరీ అందనీదు అల్లరి
ఒప్పుకోదు హ్యూమరాలజీ
ఓ... ఉండాల్సింది
తన బోర్డర్‌లో చేరాల్సింది మిలటరిలో
ఏదో ఉంది సమ్‌థింగ్
తనలో లాగింది మనసును చిటికెలో
సమ్ సంబరమే...
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ వావరమే
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ఒక్కో క్షణమే
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ఓ యుగమే...
॥176 బీచ్॥

చిత్రం : ఓయ్ (2009)
రచన : చంద్రబోస్
సంగీతం : యువన్‌శంకర్‌రాజా
గానం : సిద్ధార్థ్, కోరస్

కటింగ్‌పేయ్...దాచేయ్...

ఏకదంతుడికి ఎన్ని ఉండ్రాళ్లో!



అంత పెద్ద బొజ్జ! ఒకటే దంతం!!
'అరిగింపు' సరే.. ఆరగింపు ఎలా!
ఏం పర్లేదు. గణపయ్యకు దంతపుష్టి ఉంది.
మనకే.. భక్తిపుష్టి ఉండాలి.
స్వామికి దండిగా పెట్టండి.
స్వామిని సంతుష్టి పరచండి.
అధినాయకా అందుకో..
అష్టవిధ ఉండ్రాళ్లు ఇవిగో..

బెల్లం కుడుములు

కావలసినవి
బియ్యప్పిండి – ఒక కప్పు
నీళ్లు – ముప్పావు కప్పు
ఏలకుల పొడి – అర టీ స్పూను
బెల్లం తరుగు – ఒక కప్పు
నెయ్యి – ఒక టీ స్పూను
పచ్చికొబ్బరి తురుము – పావు కప్పు

తయారీ
స్టా మీద బాణలిలో బెల్లం తరుగు, నీళ్లు వేసి బాగా కలుపుతూ బెల్లం కరిగించి దింపేయాలి ● బియ్యప్పిండి వేస్తూ ఆపకుండా కలుపుతుండాలి ● ఏలకుల పొడి, కొబ్బరితురుము జత చేయాలి ● అన్నీ బాగా కలపాలి (మిశ్రమం గట్టిగా ఉంటే ఉండ్రాళ్లు గట్టిగా వస్తాయి) నెయ్యి జత చేసి, కలియబెట్టి, చల్లారనివ్వాలి ● కుకర్‌లో రెండు కప్పుల నీళ్లు పోసి మరిగించాలి ● తయారు చేసి ఉంచుకున్న మిశ్రమాన్ని కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుని ఉండలు చేసి, ఒక పాత్రలో ఉంచాలి ● మరుగుతున్న నీళ్లలో ఈ పాత్ర ఉంచాలి ● మూత పెట్టి, సుమారు పది నిమిషాల పాటు ఉడికించి దింపేయాలి ● భగవంతుడికి నివేదన చేసి ఆరగించాలి.

జొన్న కుడుములు

కావలసినవి
జొన్నరవ్వ – ఒక కప్పు; **పచ్చి సెనగ పప్పు** – పావు కప్పు; **జీలకర్ర** – ఒక టీ స్పూను; **కరివేపాకు** – 2 రెమ్మలు; **నీళ్లు** – తగినన్ని; **ఉప్పు** – కొద్దిగా

తయారీ
● స్టా మీద మందపాటి పాత్రలో నూనె కాగాక, జీలకర్ర వేసి వేయించాలి ● కరివేపాకు వేసి మరోమారు వేయించాలి ● నీళ్లు, ఉప్పు వేసి మరిగించాలి ● మంట తగ్గించి, నీళ్లలో జొన్నరవ్వ వేస్తూ కలపాలి ● మూత పెట్టి పదినిమిషాల తరవాత దింపేయాలి ● చల్లారాక ఈ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుని కుడుములు తయారు చేయాలి ● వినాయకుడికి నైవేద్యం పెట్టి, ప్రసాదంలా తినాలి.

– నిర్వహణ: **జయంతి**

ఫ్రైడ్ మోదకాలు

కావలసినవి
గోధుమ పిండి – 2 కప్పులు; **ఉప్పు** – అర టీ స్పూను; **గోరు వెచ్చని నూనె** – 2 టీ స్పూన్లు; **నీళ్లు** – తగినన్ని

ఫిల్లింగ్ కోసం
బెల్లం తరుగు – ఒకటిన్నర కప్పులు; **పచ్చి కొబ్బరి తురుము** – ఒకటిన్నర కప్పులు **వేయించిన నువ్వులు** – 2 టేబుల్ స్పూన్లు; **ఏలకుల పొడి** – అర టీ స్పూను; **నీళ్లు** – ముప్పావు కప్పు

పైభాగం తయారీ
ఒక పాత్రలో గోధుమ పిండి, గోరు వెచ్చని నూనె, ఉప్పు, నీళ్లు వేసి చపాతీ పిండిలా కలిపి, సుమారు అరగంట సేపు పక్కన ఉంచాలి.

ఫిల్లింగ్ తయారీ
ఫిల్లింగ్ కోసం చెప్పిన పదార్థాలను ఒక మందపాటి పాత్రలో వేసి బాగా కలిపి, స్టా మీద ఉంచి ఉడికించి, దింపి పక్కన ఉంచాలి.

మోదకాల తయారీ
గోధుమపిండి మిశ్రమాన్ని కొద్దిగా తీసుకుని చపాతీ కర్రతో చపాతీలా ఒత్తి చేతిలోకి తీసుకోవాలి ● ఫిల్లింగ్ మిశ్రమాన్ని కొద్దిగా తీసుకుని, ఒత్తిన చపాతీ మధ్యలో ఉంచి, అన్ని పక్కలా కొద్దికొద్దిగా దగ్గరకు తీసుకుంటూ (బొమ్మలో చూపిన విధంగా) మూసేయాలి ● ఈ విధంగా అన్నీ తయారు చేసి పక్కన ఉంచుకోవాలి ● బాణలిలో నూనె పోసి స్టా మీద ఉంచి, కాగిన తరవాత, తయారు చేసి ఉంచుకున్న మోదకాలను నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి కిచెన్ టవల్ మీదకు తీసుకోవాలి.

పల్లీ మోదకాలు

కావలసినవి
పల్లీలు – ఒక కప్పు; **బెల్లం తరుగు** – ముప్పావు కప్పు; **ఏలకుల పొడి** – అర టీ స్పూను; **నీళ్లు** – 4 టేబుల్ స్పూన్లు; **కొబ్బరి తురుము** – పావు కప్పు

పైభాగం కోసం
బియ్యప్పిండి – ఒకటిన్నర కప్పులు; **నీళ్లు** – ఒకటిన్నర కప్పులు; **పిండి కలపడం కోసం నీళ్లు** – 3 టేబుల్ స్పూన్లు; **ఉప్పు** – చిటికెడు; **నెయ్యి** – ఒక టీ స్పూను.

తయారీ
● స్టా మీద బాణలిలో నూనె లేకుండా పల్లీలను వేయించాలి ● చల్లారాక పొట్టు తీసేయాలి ● మిక్సీలో వేసి కొద్దిగా రవ్వలా ఉండేలా మిక్సీ పట్టాలి ● బెల్లం తరుగు, ఏలకుల పొడి జత చేసి మరోమారు మిక్సీ పట్టాలి.

పైభాగం తయారీ
● స్టా మీద బాణలిలో నీళ్లు పోసి మరిగించాలి ● ఒక టీ స్పూను నెయ్యి, చిటికెడు ఉప్పు జత చేయాలి ● బియ్యప్పిండి జత చేసి, స్టా ఆర్పేయాలి ● కిందకు దింపి గరిటెతో బాగా కలపాలి ● కొద్దికొద్దిగా పిండి చేతిలోకి తీసుకుని, చెయ్యి తడి చేసుకుంటూ చిన్న పూరీలా ఒత్తాలి ● పల్లీ మిశ్రమాన్ని చిన్న ఉండలా చేసుకుని, మధ్యలో ఉంచి అంచులు మూసేయాలి ● మోదకాల మౌల్డ్‌లో ఉంచి కొద్దిగా ఒత్తి, జాగ్రత్తగా బయటకు తీయాలి ● కుకర్‌లో రెండు కప్పుల నీళ్లు పోసి, తయారుచేసి ఉంచుకున్న మోదకాలను ఇడ్లీ రేకులలో ఉంచి, ఇడ్లీ స్టాండును కుకర్‌లో ఉంచి మూత పెట్టాలి (విజిల్ పెట్టకూడదు) ● స్టా మీద ఉంచి పావు గంట తరవాత దింపేయాలి.

రాశి ఫలాలు
(సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా? నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా? మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం (ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు) మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

నిదానంగా ప్రవహిస్తున్న నది తనకి ఎక్కడైనా ఇరుకు మార్గం గాని వచ్చినట్లయితే వేగాన్ని ఎలా పెంచుకుంటుందో ఆ వేగం కారణంగా మరింత తొందరగా సాగిపోతుందో అలా మీరు నిజానికి వాద వివాదాలతో పనిని సాగించుకునే మనస్తత్వం కలవాళ్లు కాకపోయినా, ఒకరిద్దరి జోక్యం కారణంగా మీ పని ఆగిపోతున్న భావన మీకు కలగ్గానే ఆవేశంతో మాట్లాడతారు. ఆ కారణంగానే పని పూర్తవుతుంది కూడా. ఆ మీదట ఎవరి జోక్యం వల్ల పని మొదట్లో ఆగిపోవచ్చిందో వాళ్ల మీద విరుచుకు పడ్డ మీరు'పొరపాటయింది' వంటి మాటల్ని మాట్లాడకండి.

పని పూర్తికావడమే ధ్యేయంతో సాగే కారణంగా అనుకున్న దానికి మించి ఖర్చయ్యే అవకాశముంది. ఇది అనవసర వ్యయమే అని తెలిసి కూడా పని పూర్తవ్వాలనే దృక్పథం కారణంగా ఆ వ్యయాన్ని లక్ష్యపెట్టరు.

ఆత్మీయులంటూ మీరు ఎవరిని మనసులో భావిస్తున్నారో వాళ్లని ఒక్కసారి నిశితంగా పరిశీలించుకోండి. ఈ విషయాన్ని మీలోనే ఉంచుకుని తేడా గాని కనిపిస్తే వాళ్లని మీ మార్గం లోనికి రానీయకుండా చూసుకోండి తప్ప నిట్టనిలువునా వాళ్లని నిలదీసి మాట్లాడెయ్యకండి.

మంచి ఒత్తిడి, పని భారం, శారీరక శ్రమ వంటివి ఉన్నా కూడా ఏమాత్రమూ వెనకాడకుండా అటు పక్క వాటిని మోస్తూ కూడా, వినోద విహార యాత్రలు చేయాలనే దృక్పథంతో కుటుంబంతో సహా మంచి ప్రదేశాలకి వెళ్తారు. కొందరు బంధువులు మీ పక్కన నిలబడి మంచి సహకారాన్నిస్తారు. మానసికంగా ఊరటని కల్పిస్తారు కూడా.

లౌకిక పరిహారం: పనిని కానీయకుండా మీకు అడ్డుపడేవారిని నిలదియ్యండి.
అలౌకిక పరిహారం: వినాయక చవితి సందర్భంగా వినాయకునికి గరికపూజని చేయండి.

మిథునం
(మే 21 - జూన్ 20)

చినుకూ చినుకూ జతపడి పిల్లకాలువ అయినట్టూ, అలాంటి కొన్ని కొన్ని పిల్ల కాలువలన్నీ కలిసి సెలయేరైనట్టూ, అలాంటివి కొన్ని చేరి నదిగా... సముద్రంగా అయినట్టూ, అనవసరమైన మాటలు అలా అలా పోగైపోతూ పదిమంది బంధువుల ద్వారా మరింతగా అయిపోతూ మీకూ మీ భార్యకీ, భార్యవైపు బంధువులకీ సయోధ్య చెడిపోయే అవకాశముంది కాబట్టి ఎంతో జాగ్రత్తతో వ్యవహరిస్తూ ఉండండి ఈ వారంలో మాట విషయంలో. మీకంటే– చదువులో ఉద్యోగానుభవంలో నేర్పరితనంలో ఇలా అన్నిటిలోనూ తక్కువ వాడు మీకంటె పై స్థాయికి పదవీ ఉన్నతిని పొంది వేతనంలో అభివృద్ధిని పొందే అర్హతని సాధిస్తే దిగులు పడకండి. అసూయ పడకండి. మిమ్మల్ని మీరు నిందించుకుంటూ, ఏదో కోల్పోయినట్టుగా అనుకోకండి. కలియుగ లక్షణాల్లో ఇదొకటి. ప్రస్తుతపు మీ దశ సరిగా లేని కారణంగా ఇలా జరగడం మరొకటి. ప్రస్తుతపు మీ దశ సరిగాలేని కారణంగా ఇలా జరగడం మరొకటి. మీ ఉద్యోగానికి చక్కని భద్రత ఉన్నప్పుడు దిగులెందుకు? వద్దు. ఏ విషయాన్ని గురించీ లోతుగా ఆలోచించకండి. మీకు నష్టాన్నీ కష్టాన్నీ కలిగించబోయే సమస్యలేవీ ఈ వారంలో సిద్ధంగా లేవు. పైగా అంతో ఇంతో మంచి జరిగే సంఘటనమే ఉంది. అన్నిటికంటె అతి ముఖ్యంగా గమనించుకోవలసింది ఆరోగ్యాన్ని గురించి. అలాగని అనారోగ్యంతో పీడింపబడుతూ ఉన్నారనేది దీని భావం కాదు. సకాల నిద్రా సకాల సరైన భోజనం అవసరమని గ్రహించండి. ఆ సమయానికి ఏదో గడిపెయ్యడం సరికాదని దీనర్థం. మీరు చేస్తున్న వ్యాపారాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్న కొందరిలో ఒకరికి మాటలాడడంలో తగినంత నైపుణ్యం నేర్పరితనం లేని కారణంగా వ్యాపార రహస్యాలు బయట పడిపోతున్నాయేమో పరిశీలించుకోండి. ఆ వ్యక్తి మనసు చాలా మంచిదే కావచ్చు కాని లౌక్యం తెలియని పక్షంలో ఆయన మనకి దాహం వేసిన కాలంలో సముద్రజలం వంటివాడే.

లౌకిక పరిహారం: మీ ఉద్యోగాన్ని మీరు సూటిగా చేసుకుంటూ సాగిపొండి.
అలౌకిక పరిహారం: వినాయక ఆరాధన నిమిత్తం గణపతి అష్టోత్తరాన్ని చదవండి.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

అయిదారేళ్లకిందట దాదాపుగా మునిగిపో(బో)తున్న సంసారాన్ని మీ నేర్పుతో తెలివితేటలతో నిత్యమూ మీరు ఆరాధించే భగవత్ కృపతో మొత్తానికి ఒడ్డుకు తెచ్చి నిలబెట్టారు. అలాంటిది మళ్లీ వాద వివాదాల జోలికి వెళ్తూ శత్రువుల్ని పెంచుకుంటూ అనవసరంగా సంసారాన్ని ఇబ్బందులపాలు చేయబోతున్నారేమో ఒక్కసారి స్థిమితంగా కూచుని ఆలోచించుకోండి. మొదటిసారిది– ఏదో పొరపాటు, గ్రహస్థితి అనుకూలించలేదనుకుంటూ అంగీకరించేమో గాని ఈసారి అలాటి పరిస్థితే వస్తే దానికి ఒకే ఒక్క (రు) కారణం. అది మీరే అవుతారు. ఎవరూ మీవైపున నిలబడరు. గుర్తుంచుకుని ప్రవర్తించండి.

ఉద్యోగం కంటె వ్యాపారం బాగుండొచ్చుననుకుంటూ మళ్లీ చూపు మార్చుకోకండి. దేన్లో ఉన్న కష్టనష్టాలు దానికి ఉండనే ఉన్నాయి. కొత్తదాని గురించిన అనుభవం లేదా ఇంకా రాని కారణంగానూ దీని కంటె అదైతేనో అనే ఆలోచన వస్తూండడం సహజం. అయితే మీరు మీ ప్రవృత్తిని మార్చనే మార్చద్దు ప్రస్తుతానికి.

సంతానంతో చిన్న మాటా మాటా వచ్చే అవకాశముంది కాబట్టి చిన్నప్పటినుంచి పెంచాం కదా! అనే అభిప్రాయంతో మాటలని తూలనాడకండి. అభిప్రాయ భేదాలు ముదిరితే అవి శత్రుత్వాలుగా మారిపోయి తీవ్రమైన మరో పరిస్థితికి తోవ తీయవచ్చు.

ఇంటినీ పొలాన్నీ వాహనాన్నీ మరమ్మతులు చేసుకునే ఆలోచనలో ఉంటారు. అవన్నీ మీకు అత్యవసరం కాబట్టీ లాభాన్నీ సౌకర్యాన్నీ కలుగజేసేవి కాబట్టీ ఆలస్యం చేయకుండా ఆ పనిలో దిగిపొండి.

లౌకిక పరిహారం: సంతానంతో జాగ్రత్తగా మాట్లాడండి. తూలనాడకండి.
అలౌకిక పరిహారం: వినాయక ఆరాధనలో భాగంగా తులసీపత్రాలతో వినాయకుణ్ణి ఆరాధించండి చవితి రోజున.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

ఎన్నో బరువైన పనుల్ని చేసిన అనుభవం నైపుణ్య మెళకువా నాకుందనే ఉద్దేశ్యంతో ధైర్యంతో– ప్రస్తుత దశలో అంటే 4వ ఇంటా 8వ ఇంటా ప్రతికూల గ్రహాలున్న కాలంలో– దూసుకెళ్తూ, నోటిని పారేసుకుంటూ, భయపెడుతూ బెదిరిస్తూ అసలు వ్యవహరించొద్దు. మీరు ఏం మాట్లాడినా దాంట్లో ఏదైనా అపార్థం దొరుకుతుందా? అని ఆలోచించే వ్యక్తులుండేలా చేసే ప్రస్తుత దశలో శ్రుతిమించి మాట్లాడితే– తప్పయిందని మీరు ఒప్పుకునేంత స్థాయిలో ఎదుటివాళ్లు రెచ్చిపోతారు. కొద్దిగా గ్రహించండి.

ఆరోగ్యపరంగా ఏదైనా ఇబ్బంది వస్తే ఒకటి రెండు రోజులు వైద్యావసరం లేకుండా ప్రయత్నించి చూడండి. సాధారణంగా నయమయిపోతుంది. కానిపక్షంలో తేలికపాటి వైద్యానికే లొంగిపోతుంది అనారోగ్యం. 'చిన్న పామునైనా పెద్ద కర్రతో...'వంటి సామెతల్ని గుర్తు చేసుకుంటూ ప్రసిద్ధ వైద్యుని దగ్గరకెళ్తే తీవ్రమైన మందుల సేవన వల్ల కొత్త బాధ ప్రారంభం కావచ్చు. ఈ వారంలో అనారోగ్యం లేదు– రాదు కాబట్టి సంయమనంతో వ్యవహరించండి.

ఉద్యోగపరంగా మీకేదైనా గాని ఇబ్బంది కలగవచ్చంటూ ఎవరైనా మానసికంగా అధైర్యాన్ని మీకు కలిగిస్తే ఎంటనే దిగులు పడిపోకండి. అపనిందలూ అశుభం కాబోతోందనే వార్తలూ మీ గురించిన దుష్ప్రచారాలూ సర్వసాధారణం ఈ వారంలో. కొందరికి చేతినిండుగా పని ఉండని కారణంగా ఇలాంటి నోటి పనులకి ప్రాధాన్యమిస్తూ సంబరపడిపోతుంటారంతే!

ఆర్థికంగా కొంత లోటు రావచ్చునేది గట్టిమాట కాబట్టి ఖర్చు విషయంలో కొద్దిగా సంయమనంతో వ్యవహరించండి. అట్టహాసం ఆడంబరం వద్దే వద్దు. అనవసర వ్యయాన్ని చేసేసుకుని అప్పుకి వెళ్లడమనేది బుద్ధిమంతుడు చేయదగిన పని కాదు. గ్రహించుకోండి.

లౌకిక పరిహారం: అపనిందల్ని నమ్మకండి. అనవసర వ్యయాన్ని చేయకండి.
అలౌకిక పరిహారం: వినాయక ఆరాధన నిమిత్తం షోడశనామాలని చదువుకుంటూ ఉండండి.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

భారంగా ఉన్న వస్తువును నెట్టడానికి మీ ప్రయత్నం సరిపోని పక్షంలో మరొకసారి సహాయాన్ని అపేక్షిస్తారు. మీరు అడిగితే చాలు సహకరించేందుకు సిద్ధంగా ఎవరో ఒకరొస్తారు సహాయార్థం. ఈ దశలో మీరే మరో పని ఉందంటూనో సమయం లేదంటూనో ఆ ప్రయత్నాన్ని విడుస్తారు. దాంతో ఆ పని అలాగే వాయిదా పడిపోతూ వెనక్కెళ్లి పోతుంది. తగిన సమయం చూసుకుని పనిని ముగించుకోవడానికి అనువైన సమయం ఇది. ప్రయత్నం ఆపకుండా సాగిపోండి.

ఇటు ఉద్యోగంలో ఎదుగూ బొదుగూ లేదని, అటు వృత్తి అనేది అలాగే సాగిపోతోందనుకుంటూనూ, మరోవైపు వ్యాపారంలో విస్తరణంలటూ లేనే లేదని భావిస్తూ, ఇలా ఎటు చూసినా, పరిస్థితంతా ఉన్నచోటనే ఉంటోందనుకుంటూ ఒక తీరు నిరాశా నిస్పృహలతో ఉండకండి. జ్యోతిశ్శాస్త్రం చెప్పేదొకటే– నడుస్తున్న వాహనం వేగంగా ప్రయాణించడం లేదని దిగులు పడకండి. వాహనం ఆగిపోనందుకు ఆనందించండని. అలా మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాదులు అంతో ఇంతో మిగులుస్తూ నడిచిపోతూనే ఉన్నందుకు ఆనందించండి. ప్రస్తుత దశలో అంతకుమించి ఎదురు చూడకండి.

సంతానం నుండి శుభవార్తలత్ని వింటూంటారు. కుటుంబంలో విందు వినోద వాతావరణాలుంటాయి. బంధు సహకారం ఉంటుంది. ఆరోగ్యం అనుకూలిస్తూనే ఉంటుంది. చెప్పుకోదగ్గ వ్యతిరేకత ఏమీ ఉండదు. ఇంతకంటే నిజానికి కావలసినదంటూ ఏముంది? ఉన్నదానింకటే ఆధిక్యం గురించి ఆలోచించినప్పుడే అస్థిరత అసౌఖ్యం మానసికమైన ఒత్తిడీ ఉద్వేగం, ఆవేశం... వంటివి వస్తాయి కదా! ప్రశాంత జీవనంతో ఉన్న మీరు మిమ్మల్ని పట్టించుకుంటూ ఉండండి.

లౌకిక పరిహారం: ఉన్నదానికి ఆనంద పడండి. ఏదో రాలేదని దుఃఖపడకండి.
అలౌకిక పరిహారం: వినాయక ఆరాధన నిమిత్తం మారేడు పత్రాలతో స్వామిని పూజించండి.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

శారీరకమైన అనారోగ్యానికి ఒకరు కాని పక్షంలో మరో వైద్యుడుండచ్చేమో గాని మానసిక అనారోగ్యానికి వైద్యుడు మాత్రం ఎవరు వ్యాధిగ్రస్థులో వాళ్లు మాత్రమే ప్రశాంతతని తెచ్చుకుని నివారించుకోవలసిందే తప్ప ఏ ఒక్కరూ దాన్ని కుదర్చలేరు. ఈవారంలో కొద్దిగా చికాకు ఉండే కారణంగా మానసికమైన అశాంతి కలిగించే వ్యక్తులకీ సంఘటనలకీ దూరంగా ఉండడం మంచిది.

సమయానికి విరుద్ధమని తెలిసి కూడా పై అధికారి అలాంటి నియమ విరుద్ధమైన పనినే చేయవలసిందని గద్దిస్తూన్న వేళ, వారి సంతకాలతో ఉత్తర్వులని పొంది మాత్రమే ఆ పనిని చేయండి తప్ప మీకు మీరుగా మీ పై అధికారికున్న సహజమైన మంచితనం, మీకు వారితో ఉన్న చనువూ, మీరు వారినుండి పొందిన ఓ ఉపకారం... వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని ఆ నియమవిరుద్ధమైన పనిని చేయద్దు. ఆది నిష్ఠురం మంచిదన్న సూచన ప్రకారం చేయలేనని చెప్పండి ఖండితంగా,

మీతో పోటీ వ్యాపారం చేస్తూ మీ వ్యాపారాన్ని దెబ్బతీయదలిచి మరింత చౌకగానూ మీకు కిట్టే విధానమే లేని తీరులోనూ ఎవరైనా వ్యాపారాన్ని చేస్తుంటే వాదులాటకి దిగకండి. మీరూ తగ్గించిన ధరతో ఉండకండి. మీ పెట్టుబడి అయిన నమ్మకమే మీ వినియోగదారులని మీ వద్దకే వచ్చేలా చేస్తుందని గ్రహించి మీదైన ధోరణిలోనే సాగిపొండి.

ఎన్ని సంవత్సరాలపాటు మీరు వ్యాపారాన్ని చేసి ఉన్నా, ఎన్ని సమస్యలని చాకచక్యంతో మీరు పరిష్కరించినా ప్రస్తుతదశలో మాత్రం అనుభవజ్ఞులూ పెద్దలూ అయిన వారితో చర్చించి వారి సూచనల ప్రకారమే నడుచుకోండి తప్ప సొంత నిర్ణయాలు వద్దు.

లౌకిక పరిహారం: మాటని అదుపులో ఉంచుకోండి. మానసికంగా ధైర్యంగా ఉండండి,
అలౌకిక పరిహారం: వినాయక ఆరాధనలో భాగంగా 16 ఉండ్రాళ్లని దైవానికి సమర్పించుకోండి.

epaper.sakshi.com

మలై మోదక్

కావలసినవి: పాలు – రెండు లీటర్లు; **పంచదార** – అర కప్పు; **నిమ్మ రసం** – 2 టేబుల్ స్పూన్లు; **ఏలకుల పొడి** – పావు టీ స్పూను; **డ్రై ఫ్రూట్స్** – అలంకరించడానికి తగినన్ని; **కుంకుమ పువ్వు** – చిటికెడు.

తయారీ: పాలను స్టౌ మీద ఉంచి మీగడ కట్టే వరకు కాచాలి ● మీగడను పక్కను జరిపి మరోసారి కాచిన తరవాత, రెండు కప్పుల పాలను విడిగా గిన్నెలోకి తీసి పక్కన ఉంచాలి ● నిమ్మ రసం జత చేయగానే పాలు విరుగుతాయి ● విరిగిన పాలను పల్చటి వస్త్రంలో వేసి నీళ్లు పోస్తూ బాగా కడిగి వడకట్టాలి ● పక్కన ఉంచిన రెండు కప్పుల పాలలో పంచదార వేసి స్టౌ మీద ఉంచి, పాలు సగం అయ్యేవరకు మరిగించాలి ● వడకట్టిన పనీర్ జత చేసి బాగా కలపాలి ● మిశ్రమం బాగా చిక్కబడ్డాక ఏలకుల పొడి జత చేసి కలిపి దింపి చల్లారబెట్టాలి ● మోదక్ మౌల్డ్స్‌కి నెయ్యి పూసి, అందులో తగినంత మిశ్రమం స్టఫ్ చేయాలి (విరగకూడదు) ● గట్టిగా ప్రెస్ చేసి, మౌల్డ్ మూత తీసి మోదకాలను బయటకు తీయాలి (చేతితో కూడా గుండ్రంగా చేసుకోవచ్చు)

రాగి మోదక్

కావలసినవి: రాగి పిండి – ఒక కప్పు; **బెల్లం తరుగు** – 4 టేబుల్ స్పూన్లు; **నీళ్లు** – 4 టేబుల్ స్పూన్లు; **కప్పు** – ఒక కప్పు; **నీళ్లు** – ఒకటిన్నర కప్పులు; **ఏలకుల పొడి** – పావు టీ స్పూను; **నెయ్యి** – 3 టేబుల్ స్పూన్లు; **స్టఫింగ్ కోసం.. కొబ్బరి తురుము** – ఒక కప్పు; **వేయించిన నువ్వులు** – 2 టేబుల్ స్పూన్లు; **బెల్లం తరుగు** – పావు కప్పు; **ఏలకుల పొడి** – పావు టీ స్పూను.

తయారీ: ఒక పాత్రలో బెల్లానికి కొద్దిగా నీళ్లు జత చేసి స్టౌ మీద ఉంచి, బెల్లం కరిగేవరకు కలిపి పక్కన ఉంచాలి ● ఒక బాణలిలో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి కరిగించాలి ● రాగి పిండి వేసి దోరగా అయ్యేవరకు కలుపుతూ, మూడు నాలుగు నిమిషాల పాటు వేయించి దింపేయాలి ● పాలు, నీళ్లు పోసి ఉండలు కట్టకుండా జాగ్రత్తగా కలుపుతుండాలి ● ఏలకుల పొడి జత చేసి, మరోమారు స్టౌ మీద ఉంచి, నీరంతా ఇంకిపోయేవరకు ఉడికించాలి ● పిండి బాగా ఉడికిన తరవాత ఒక టేబుల్ స్పూను నెయ్యి వేసి, అంచులు విడేవరకు ఉడికించి దింపేయాలి ● గోరు వెచ్చగా ఉన్నప్పుడే మెత్తగా చపాతీ పిండిలా కలిపి పక్కన ఉంచాలి ● ఒక పాత్రలో బెల్లం, తగినన్ని నీళ్లు పోసి స్టౌ మీద ఉంచి, బెల్లం కరిగేవరకు కలిపి, మూత పెట్టి, మంట ఆర్పేయాలి ● కరిగించిన బెల్లాన్ని వడ కట్టాలి ● కొబ్బరి తురుము, ఏలకుల పొడి జత చేసి స్టౌ మీద ఉంచాలి ● పాకం కొద్దిగా దగ్గర పడుతుండగా నువ్వులు వేసి కలిపి, దింపి పక్కన ఉంచాలి ● చేతికి కొద్దిగా నెయ్యి పూసి, రాగి పిండిని కొద్దికొద్దిగా తీసుకుని చేతితో వెడల్పుగా ఒత్తాలి ● కొబ్బరి మిశ్రమాన్ని చిన్న ఉండలా చేసి ఇందులో ఉంచి అంచులు మూసేయాలి ● ఇలా అన్నిటినీ తయారుచేసుకోవాలి ● వీటిని ఇడ్లీ రేకులలో ఉంచాలి ● కుకర్‌లో కొద్దిగా నీళ్లు పోసి, ఇడ్లీ రేకులను అందులో ఉంచి మూత పెట్టి, స్టౌ మీద ఉంచాలి (విజిల్ పెట్టకూడదు) ● పది నిమిషాల తరవాత దింపేసి, గణనాయకునికి సమర్పించి ప్రసాదం స్వీకరించాలి.

డ్రై ఫ్రూట్స్ మోదక్

కావలసినవి: అంజీర్ – 6; **గింజలు లేని ఖర్జూరాలు** – 8; **బాదం పప్పులు** – 15; **వాల్నట్స్** – ఒక టీ స్పూను; **పల్లీలు** – రెండు టేబుల్ స్పూన్లు; **పిస్తా పప్పులు** – 10; **జీడి పప్పులు** – 10; **నువ్వులు** – ఒక టీ స్పూను; **చిరోంజీ** – ఒక టీ స్పూను; **గసగసాలు** – ఒక టీ స్పూను; **కొబ్బరి తురుము** – ఒక టీ స్పూను; **నెయ్యి** – ఒక టేబుల్ స్పూను; **కిస్‌మిస్** – 10; **ఏలకుల పొడి** – అర టీ స్పూను

తయారీ: అంజీర్, ఖర్జూరాలను విడివిడిగా రెండు గంటలసేపు నానబెట్టాలి ● బాదం పప్పులు, పల్లీలు, వాల్నట్స్, పిస్తాలు, జీడిపప్పులను మిక్సీలో వేసి పొడి చేయాలి (మరీ మెత్తగా చేయకూడదు) ● స్టౌ మీద బాణలిలో ఈ పొడి వేసి కలియబెట్టాలి ● మరొక బాణలిలో నువ్వులు, చిరోంజీ, గసగసాలు వేసి దోరగా వేయించాలి ● నానబెట్టిన అక్రోట్, ఖర్జూరాలను మిక్సీలో వేసి మెత్తగా చేయాలి ● స్టౌ మీద బాణలిలో నెయ్యి వేసి కరిగాక మెత్తగా చేసిన ఖర్జూరాల మిశ్రమం వేసి కలపాలి ● సన్నగా తరిగిన కిస్‌మిస్, ఆప్రికాట్స్‌లను జత చేసి మరోమారు కలపాలి ● మిక్సీ పట్టిన డ్రై ఫ్రూట్స్‌ను జత చేసి మరోమారు కలపాలి ● కొబ్బరి తురుము, ఏలకుల పొడి జత చేసి మరోమారు బాగా కలపాలి ● మోదక్ మౌల్డ్స్‌లో కొద్దికొద్దిగా ఈ మిశ్రమాన్ని ఉంచాలి ● మౌల్డ్ నొక్కి, మళ్లీ మూత తీసి, మోదకాలను జాగ్రత్తగా బయటకు తీసి పళ్లెంలో ఉంచి, వినాయకుడిని నివేదన చేసి, ప్రసాదంగా స్వీకరించాలి.

బియ్యపు రవ్వ ఉండ్రాళ్లు

కావలసినవి: బియ్యపు రవ్వ – ఒక కప్పు; **పచ్చి సెనగ పప్పు** – పావు కప్పు; **జీలకర్ర** – ఒక టీ స్పూను; **నెయ్యి** – 2 టేబుల్ స్పూన్లు; **ఉప్పు** – కొద్దిగా; **పచ్చి కొబ్బరి తురుము** – ఒక టేబుల్ స్పూను; **కరివేపాకు** – ఒక రెమ్మ

తయారీ: స్టౌ మీద మందపాటి పాత్ర ఉంచి వేడయ్యాక నెయ్యి వేసి కరిగించాలి ● జీలకర్ర వేసి వేగాక, కరివేపాకు వేసి వేయించాలి ● తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి బాగా కలపాలి ● పచ్చి సెనగ పప్పు జత చేసి కలిపి నీళ్లు మరిగించాలి ● మంట తగ్గించి, బియ్యం రవ్వ కొద్దికొద్దిగా వేస్తూ ఉండకట్టకుండా కలుపుతుండాలి ● మూత ఉంచి పది నిమిషాలయ్యాక దింపేయాలి ● చల్లారిన తరవాత ఈ పిండిని కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుంటూ, ఉండ్రాళ్లు తయారుచేసుకోవాలి ● వినాయకుడి పూజ చేసి, ఉండ్రాళ్లను బొజ్జ గణపయ్యకు నివేదించి, ప్రసాదంగా తినాలి.

నాయనలారా! ఇది నా కోరిక!

కృష్ణద్వీపంలో నివసించే వేదవ్యాసుడికి మదిలో ఒక కథ మెదిలింది. ఆ కథను అక్షరీకరించాలనుకున్నాడు. తాను నిరాఘాటంగా చెబుతుంటే, ఆపకుండా రాయగలిగే వ్రాయసగాని కోసం చూశాడు. ఈ సత్కార్యం విఘ్ననాయకుడైన వినాయకుని పవిత్ర హస్తాల మీదుగా సాగితే బాగుంటుందనుకున్నాడు. నేరుగా వినాయకుడి దగ్గరకు వెళ్లి, 'నాయనా! నేను మహాభారత రచన ప్రారంభిద్దామనుకుంటున్నాను. నాకు వ్రాయసకాడు కావాలి. నేను వేగంగా చెబుతుంటే, అంతే వేగంగా రచన చేయాలి. ఇలా రాయాలంటే వ్రాయసకాడు కూడా జ్ఞాని అయి ఉండాలి. అందుకు నువ్వే తగినవాడివని భావించాను. మన భారత రచన ఎప్పుడు ప్రారంభిద్దాం గణేశా' అని ఆప్యాయంగా పలకరించాడు. అందుకు ఆ గజాననుడు వినమ్రంగా శిరసు వంచి, మహర్షీ! మీ అంతటివారు నన్ను ఎంచుకున్నందుకు సదా ధన్యుడిని. మీరు సుముహూర్తం నిర్ణయించండి, ప్రారంభిద్దాం' అన్నాడు ఉమాపుత్రుడు. 'మంచిపనికి ముహూర్తం అక్కర్లేదు నాయనా! తక్షణమే ప్రారంభిద్దాం' అన్నాడు బాదరాయణుడు. లంబోదరుడు పాదప్రక్షాళనం చేసుకుని, తాళపత్రాలు, ఘంటం చేత బట్టి, తన తల్లిదండ్రులైన ఆదిదంపతులను స్మరించి, మనస్సును భ్రూమధ్యంలో లగ్నం చేసి, రచనకు సన్నద్ధుడయ్యాడు.

వ్యాసుడి నోటి నుంచి శ్లోకాలు నిశిత శరాలుగా వెలువడుతున్నాయి, వినాయకుడి ఘంటం అంతే వేగంతో పరుగులు తీస్తోంది. భారత రచన పూర్తయ్యే వరకు వినాయకుడు కదలలేదు, మెదలలేదు, పెదవి కదపలేదు. నిర్విఘ్నంగా లక్ష శ్లోకాలు పూర్తయ్యాయి. వ్యాసుడి దగ్గర సెలవు పుచ్చుకుని కైలాసం చేరుకున్నాడు. తల్లిదండ్రులను దర్శించాడు. కుశల సమాచారం అడిగారు పార్వతీపరమేశ్వరులు. వ్యాస భగవానుడి అద్భుత సృష్టికి తమ కుమారుడు ఘంటం పట్టినందుకు ఆనందపారవశ్యం చెందారు. భూమి మీద భారతం ఉన్నంతకాలం వినాయకుడి పేరు కూడా నిలబడిపోతుందని పరవశించారు.

అమ్మా! ఇంతకాలం వ్యాసభగవానుడి దగ్గర ఉండి, జ్ఞానసముపార్జన చేశాను. ఎంతో విజ్ఞాన దాయకమైన భారతాన్ని అందరికంటె ముందుగా తెలుసుకోగలిగాను. అనితర సాధ్యమైన ఇటువంటి రచనను, కొన్ని యుగాలు గడిచినా ఎవ్వరూ రచించలేరమ్మా! ఇంతకాలం మీకు దూరంగా ఉన్నందుకు నేను ఎన్నడూ చింతించలేదమ్మా. మీరు కూడా సంబరపడే ఉంటారు. ఇప్పుడు నా మనసుకి కొంచెం విశ్రాంతి కావాలనిపిస్తోంది. కొంతసేపు భూలోకంలో సంచరించాలని ఉంది. పైగా ఈ రోజు నా పుట్టిన రోజు కదమ్మా! ఈ వేడుకలను భూలోక వాసులు ఎంతో సంబరంగా జరుపుకుంటారు కదా! నీ అనుమతితో భూలోకంలో సంచరించి వస్తానమ్మా' అన్నాడు గణనాయకుడు. అందుకు పార్వతి, 'నాయనా! ఇంతకాలం నువ్వు మాకు దూరంగా ఉన్నావు. నిన్ను విడిచి ఉండలేమయా. నేను కూడా నీ వెంట వస్తాను.

నిన్ను ఒక్కో సంవత్సరం ఒక్కో కొత్త అవతారంలో భూలోకవాసులు రూపొందిస్తున్నారు కదా. ఎక్కడెక్కడ ఎవరెవరు నిన్ను ఎలా పూజిస్తున్నారో కనులారా చూసి ఆనందించాలని ఉంది' అంది పార్వతి. 'నా మూషికం మీద ఈ యావత్ప్రపంచం నీకు చూపిస్తానమ్మా. ముందుగా నన్ను ఆశీర్వదించు' అని తల్లి దీవెనలు అందుకుని, తల్లిని తన వాహనం మీద కూర్చుండబెట్టి బయలుదేరాడు వినాయకుడు.

నారద విలేకరి...

వినాయకుడు భూలోక సంచారానికి బయలుదేరుతున్నాడన్న వార్త తెలిసిన త్రిలోక సంచారి నారదుడు, ఈ సమాచారాన్ని తానే ముందుగా అందరికీ అందించాలని, వినాయకుడి కంటె ముందుగానే తన సామాగ్రితో బయలుదేరాడు. వినాయకుడి వెంట తల్లి కూడా ఉండటం చూసి, వెంటనే 'తాజా వార్త' అంటూ ప్రచారం చేసేసి, మళ్లీ వారి వెంట బయలుదేరాడు మరింత సమాచార సేకరణ కోసం. దారి పొడుగునా తల్లికొడుకులు ఎన్నో విషయాలు మాట్లాడుకుంటున్నారు.

'నాయనా! నిన్ను రకరకాల రూపాలుగా విగ్రహాలు చేస్తుంటారు కదా! నీకు కోపం రాదా' అని ప్రశ్నించింది. వినాయకుడు చిరునవ్వులు చిందిస్తూ, 'అమ్మా! నువ్వు నీకు కావలసిన విధంగా నన్ను అలంకరించుకుంటావు! అవునా! మనకు చనువైన వారి దగ్గరే మనకు కావలసినవి అడుగుతాం. భూలోక వాసులకు నా మీద చనువుతో కూడిన ప్రేమ ఉంది. నన్ను వారి ఇంటి మనిషిగా భావించి, వారికి నచ్చిన రూపంలో నన్ను అలంకరిస్తుంటారు. అంతేనా! చిత్రకారులు నా మీద వ్యంగ్య చిత్రాలు వేస్తూనే ఉంటాడు, హాస్యకథలు రాస్తూనే ఉంటారు. నేనంటే ప్రీతి కనుకనే వారు ఇన్ని విధాలుగా నన్ను అక్కున చేర్చుకుంటున్నారు' అన్నాడు వినాయకుడు.

'నాయనా! నీ మాటలు బాగానే ఉన్నాయి. నిన్ను కొందరు నులక మంచం మీద విశ్రాంతి తీసుకుంటున్న వినాయకుడిగా చూపుతారు, కొందరేమో స్కూటర్ వినాయకుడిగా కొలుస్తారు, మరి కొందరు నీకు నల్ల కళ్లజోడు పెడతారు. కొందరు నువ్వు క్రికెట్ ఆడుతుంటే చూసి మోజుపడుతున్నారు' అని పార్వతీదేవి ఏకరువు పెడుతుంటే, మధ్యలోనే అడ్డుతగిలి వినాయకుడు, 'అంతేనా అమ్మా! కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, నాలోని సిద్ధి, బుద్ధి లక్షణాలను నా భార్యలుగా చేశారు' అంటుంటే, మధ్యలో నారదుడు అడ్డు తగిలి, 'అయ్యా! వినాయకా! మీతో కోలాటం ఆడించారు. ఆకులను మీ రూపంగా మలిచారు. ముచ్చటగా మీ ఒడిలో శ్రీకృష్ణుడిని కూర్చోపెట్టారు' అంటూ రకరకాల రూపాలను వివరించాడు. నారదుడి మాటలకు తొండం వెనుక నుంచి ముసిముసిగా నవ్వుతూ, 'త్రిలోక సంచారీ! నా పుట్టినరోజు పేరుతో ఎంతోమంది తమలోని సృజనను వెలికి తీస్తున్నారు. దేవతలలో ఎవ్వరికీ దక్కని ఈ ఘనత నాకు మాత్రమే దక్కింది. నా భక్తులు నన్ను వారి కుమారుడిగా భావించి, నన్ను అలంకరిస్తున్నారు. ఎవరు ఏ రూపంలో ఆరాధించినా నాకు అందరి మీద ఒకే ప్రేమ ఉంటుంది' అని పలికాడు గణనాథుడు.

ఇంతలోనే నారదుడు మళ్లీ, 'వినాయకా! ఋషులు సైతం నిన్ను విడిచిపెట్టలేదు! నిన్ను షోడశ గణపతులుగా పేర్కొన్నారు. నిరుత్త గణపతి నుంచి మళ్లీ నిరుత్త గణపతిగా అమావాస్య నుంచి పౌర్ణమి దాకా అర్చిస్తున్నారు. ఎంతటి ఘనత గణనాథా నీది. నాది ఒక్కటే చిన్న విన్నపం! నీ పేరు చెప్పుకుని పర్యావరణాన్ని పాడు చేస్తున్నారని కొందరు నిన్ను నిందిస్తున్నారు. ఈ నీలాపనిందలు పడకుండా, నీ భక్తులందరికీ నిన్ను మీ అమ్మ రూపొందించినట్టుగా మట్టితోనే తయారు చేయమని ఆశీర్వదించు' అంటూ నారదుడు సాష్టాంగపడ్డాడు.

– వైజయంతి పురాణపండ

ఇది నా అభ్యర్థన...

నా పేరున జరుగుతున్న ఈ తొమ్మిది రోజుల పండగ సందర్భంగా ప్రతి పందిరిలోను, భక్తి పాటలను మాత్రమే వేయాలని కోరుకుంటున్నాను. అసభ్యపు పాటలు వేస్తున్నారని, అసభ్య పదాలను పలుకుతున్నారని నలుగురూ అనుకోవడం నాకు బాధగా ఉంటుంది. నా పుట్టినరోజును సంబరంగా, సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందుకే అందరూ నన్ను మట్టితో రూపొందించాలి. ఇది నా అభ్యర్థన.

– గణపతి, కైలాసం



హెల్త్ అప్‌డేట్

జీవన శైలి వల్ల కూడా సంతాన లేమి

భారతదేశంలో సంతానం లేని వారి శాతం వేగంగా పెరుగుతోంది. జీవన శైలిలో వచ్చిన మార్పులతో పాటు అనేక కారణాలతో దేశంలో సుమారు 15 శాతం దంపతులు వంధ్యత్వంతో బాధపడుతున్నారు. వారిలో ఒక శాతం మంది మాత్రమే ఐ.వి.ఎఫ్., ఇతర అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతిని సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. ''సంతానలేమి సమస్య ఎక్కువైందని, ఇందుకు పరిష్కార మార్గాలు ఉన్నప్పటికీ భారతదేశం వంటి విస్తారమైన దేశంలో కేవలం ఒక శాతం దంపతులకు మాత్రమే చికిత్స అందుబాటులో ఉండడం విచారకరం'' అని ఇందిరా ఐ.వి.ఎఫ్. గ్రూప్ చైర్మన్ డా. అజయ్ ముర్దియా అంటున్నారు. ఇందిరా ఐవీఎఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో నూతనంగా రెండు ఆస్పత్రులను ప్రారంభించింది. ఈ సందర్భంగా పిల్లలు లేని దంపతులకోసం సెప్టెంబర్ 10 వరకు ఉచిత అవగాహన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

హైదరాబాద్‌లో ఇందిరా ఐ.వి.ఎఫ్. నూతన ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ శిల్పారెడ్డి

తుల

(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

దైవానుగ్రహం సంపూర్ణంగా ఉన్న కాలం ఇది. ఇంటికి మరమ్మతులూ లేదా నూతన గృహాన్ని కొంత సొమ్ముకి కొని లాభంతో మరికొంత ఎక్కువకి అమ్మడం.. వంటి లాభసాటి పనులని విజయవంతంగా చేయగలుగుతారు– చేస్తారు కూడా.

కొత్త కొత్త ప్రణాళికలని వేసి వాటిని శీఘ్రంగా అమలు చేసి మీ పై అధికారుల దృష్టిలో మంచి పేరుని పొందగలుగుతారు. గతం కంటె ఉత్తమ ఫలితాలతో పాటు అభివృద్ధికరమైన ఆలోచనలని పొందగలుగుతారు. అందరు ఉద్యోగస్థుల్లోనూ మంచి పేరును తెచ్చుకోగలుగుతారు కూడా. ముద్దొచ్చినప్పుడే చంకకెక్కాలన్న సామెత ప్రకారం కాలం కలిసొచ్చినప్పుడే ఆ మంచి పేరుని మరింతగా నిలబెట్టుకోవాలి– సత్ఫలితాన్ని పొందాలి.

స్థిరమైన ఆస్తుల్లో పేచీలుగాని ఉంటే వాటిని క్రమబద్ధీకరించుకోవడం లేదా స్థిరపరచుకోవడం లేదా పెద్దల పలుకుబడితో కట్టుదిట్టం చేసుకోవడమనే పనులకి శ్రీకారం చుట్టండి. మిత్రులూ బంధువులూ అండగా నిలబడి ఇబ్బందుల్లేకుండా చేయగలుగుతారు పనిని.

ఉద్యోగస్థులకి పదవీ ఉన్నతితోపాటు వేతానిభివృద్ధికి కూడా అవకాశముంది. వృద్ధులైన తల్లిదండ్రులకి తేలికపాటి ఆరోగ్య పరీక్షలు చేయించడం అవసరం. కుటుంబంలో ఉన్న సహోదరి సహోదరులకి వివాహ ప్రయత్నాలు చేస్తే అనుకూలించవచ్చు. పోటీ పరీక్షలకి సిద్ధమైన పక్షంలో విజయాన్ని సాధించే అవకాశముంది.

ఎట్టి పరిస్థితుల్లోనూ వంశపారంపర్యంగా సంక్రమించిన ఆస్తిని అమ్మవద్దు. కొత్తకాలపు కట్టడాలతో ఉన్న ఆస్తిని కొనద్దు.

లౌకిక పరిహారం: చక్కని ఆలోచనలొచ్చే కాలం– అమలుకి ప్రయత్నించండి.

అలౌకిక పరిహారం: వినాయక ఆరాధనలో భాగంగా ఇంట్లో భజన కార్యక్రమాన్ని పెట్టండి.

ధనుస్సు

(నవంబర్ 22 - డిసెంబర్ 21)

ఆలోచన అనే విత్తనాన్ని నాటాక పెద్దల సూచన అనే చీడపీడల నివారణ మందుని చల్లితే కుటుంబసభ్యుల అనుకూలత అనే నీటిని సక్రమంగా పోస్తూంటే భగవదనుగ్రహమనే సూర్యరశ్మికి సత్ఫలితాలు లభిస్తాయి. ఇటువంటి అదృష్టయోగం ప్రస్తుతం మీకు పట్టబోతోంది. ఈ యోగానికి శత్రువులు అహంకారం కోపం అనేవి. జాగ్రత! వాహనాన్ని ఎంత వేగంగా నడుపుతూ ఉంటే లోపల కూచున్నవాళ్లకి అంత సంతోషంగా ఉంటుంది గాని, నడిపేవానికి మాత్రం లోపల ఒత్తిడీ మనోభయమూ ఉండనే ఉంటుంది. 'ఏం నడిపావులే!' అని అందరూ గమ్యస్థానానికి చేరాక ప్రశంసించినా నడిపినవాడు మాత్రం – 'ఏ ప్రమాదమూ లేకుండా దైవకృపవల్ల రాగలిగా'–ననుకుంటాడే తప్ప తన శక్తే సామర్థ్యమని అనుకోడు. సరిగ్గా ఇదే తీరులో ఎంతో సాహసించి ఓ వ్యాపారానికి పెట్టుబడి పెట్టి జోరుగా వ్యాపారాన్ని చేస్తున్నా అనుక్షణం లోభయంతో ఉంటారు. ప్రస్తుతం దశ బాగుంది కాబట్టి అత్యాశకి పోకుండా ఇతరుల ప్రోత్సాహానికి బలి అయిపోతూ మరింతగా వ్యాపారాన్ని అత్యాశతో పెంచుకోకండి. ప్రస్తుతానికింత చాలుననుకోండి. ఆత్మీయులెవరైనా వచ్చి మీ విజయాలని పొగుడుతూ మెల్లగా విజయం వెనుక రహస్యాలని అడుగుతున్నట్లుగా అనిపిస్తే పెద్ద నవ్వుని నవ్వేసి – మరో విషయాన్ని ప్రస్తావించండి. ఎన్నిమార్లు వాళ్లు మీ నుండి తెలుసుకోవాలనుకుంటే అన్ని మార్లూ తెప్పించుకోండి. అలా కాకుండా కొద్దిగానైనా రహస్యాన్ని చెప్పారంటే చాలుమా ఇంటి తాళం చెవులని వాళ్లకిచ్చినట్టే. వృత్తి ఉద్యోగాలని శ్రద్ధా నైపుణ్యాలతో చక్కగా చేసుకుంటారు. ఉద్యోగానికి ఏ ఇబ్బందులూ ముగింపు సూచనలూ ఉండనే ఉండవు. ఖర్చుల విషయంలో కొంత ప్రణాళిక మాత్రం అవసరం. రుణం అనే ప్రస్తావన వద్దు. ధనం కంటె బాంధవ్యం గొప్పదనే విషయాన్ని గుర్తెరిగి ప్రవర్తించండి.

లౌకిక పరిహారం: మీ విజయ రహస్యాన్ని ఎవరికీ ఏ పరిస్థితుల్లోనూ చెప్పకండి.

అలౌకిక పరిహారం: వినాయకారాధనలో భాగంగా బెల్లపు నీటితో స్వామికి అభిషేకాన్ని చేయండి.

కుంభం

(జనవరి 20 - ఫిబ్రవరి 18)

ఎదుగుతూ ఎదిగిపోతూ ఉన్న మీరు గుర్తుంచుకోవలసింది మీ ఎదుగుదలకి కారణమైన రుణాలని ఇచ్చిన రుణదాతలని. మీ ఎదుగుదల నచ్చని ఈర్ష్యాపరులైన వ్యక్తులు రుణదాతలందర్నీ మీ మీదకి ఉసిగొల్పే పరిస్థితి రాబోతోంది కాబట్టి, కొంత కొంత తీరుస్తూ వాళ్లకి నమ్మకాన్ని కల్గిస్తూ సాగిపోండి తప్ప, దురాశతో వ్యాపారాన్ని మరోచోట కూడ విస్తృత పరుస్తూ రుణాలని తీర్చకుండా ఉండద్దు. ప్రతి విషయాన్నీ అవగాహనకల మీ కుటుంబసభ్యులకి చెప్పి చేస్తూ ఉండండి తప్ప ఏక పక్షంగా సాగిపోతూ ఉండకండి. మీ వ్యాపారాన్ని దెబ్బతీయాలనుకున్నవాళ్లు మిమ్మల్ని ఇబ్బంది పెట్టబోతే ఆ మార్గాన్ని మీరు మూసేస్తూంటే, మీ కుటుంబం ద్వారా చిచ్చుని పెట్టే ప్రయత్నం చేస్తారు కాబట్టి వాళ్లకే అవగాహనని కల్గించి తీరాల్సిందే.

ఆదాయం వ్యయం అనే రెంటినీ ఓ ప్రణాళిక ప్రకారమే మీరు చేసుకుంటూ ఉంటారు కాబట్టి ఆర్థిక మాంద్యం గాని, డబ్బుకి ఇబ్బంది పడే పరిస్థితి గానీ రాదు. ఇళ్లూ పొలాలూ మొదలైన స్థిరమైన ఆస్తుల్ని కొనుగోలు చేసే సందర్భాల్లో ప్రతి పత్రాన్నీ పూర్తిగా పరిశీలించుకోండి. పరిశీలింపజేసుకోండి తప్ప, తొందరపాటుతోనూ, నమ్మకంతోనూ పనిని పూర్తి చేసుకోకండి. రోజుకో తీరుగా చట్టం పురోభివృద్ధి దిశగా వెళ్తోంది కాబట్టి మీ నమ్మకాలనేవి ఆ చట్టం ముందు నిలబడవు. ఎవరెవరి ఉదాహరణలనో మనసుకి పట్టించుకుని, ఎవరెవరి మాటలో బుద్ధిలో నెమరువేసుకుని తలిదండ్రుల్ని శత్రువులుగా చూడడం గాని, తలిదండ్రుల పట్ల ప్రతీకార బుద్ధితో ఉండడం గాని చేయద్దు. అలాగే అత్తమామలపట్ల దురుసుతనం వద్దు. కలిసొచ్చే కాలంలో ఎవరితో మనఃస్పర్ధ ఉన్నా అది మీ వృత్తి వ్యాపారాల మీదా ఉద్యోగమ్మీదా ప్రభావాన్ని చూపిస్తుంది. గ్రహించుకోండి.

లౌకిక పరిహారం: ఎదుగుతూన్న మిమ్మల్ని ఎలా దెబ్బతీయాలా? అని లోచిస్తున్నారని గమనించి ఉండండి.

అలౌకిక పరిహారం: వినాయకారాధనలో భాగంగా వినాయకునికి నవనీతంతో పూత వేయండి.

వృశ్చికం

(అక్టోబర్ 23 - నవంబర్ 21)

పూర్తిగా కష్టంలో దిగబడి పోవడం ఒక తీరు. కష్టంలో దిగబడిపోతూ గమనించుకుని పైకి వచ్చేయడం మరొక తీరు. అన్ని విధాలా జాగ్రత్తలని తీసుకుంటూ ఉన్నా అనుకోని ఇబ్బందిలో చిక్కుకుని పెద్ద ప్రమాదంలో దాదాపుగా పడిపోతున్న దశలో కేవలం భగవత్కృప కారణంగా ఒడ్డుదన పడడం మరింఒక్క తీరు. మీది 3వ తీరు ఉదాహరణ. నిర్భయంగా ఉండండి. మీ ధర్మబద్ధ ప్రవర్తన, రుషిలాగా ప్రవర్తిస్తున్న తీరు, నోరు చేసుకోకుండా ఉంటున్న విధానం కారణంగా శత్రుపక్షం వారికి ఒళ్లంతా గంగవెర్రులెత్తిన ట్లుంటుంది. ఎంత ఇబ్బందికి గురి చేయబోయినా ఎలాగొ కలా తప్పించుకుంటూ మీరు బయట పడడమనేది వాళ్లకి సుతరామూ కిట్టనిది కాగా, ఎంత రెచ్చగొట్టినా మట్టి ముద్దలా ప్రతిస్పందన లేకుండా మీరుండడమనేది వాళ్ల ఉపాయాలకి అడ్డుగోడలా అవుతోంది. అలాగే ఉండండి. విజయం మీదే. అనుమానం లేదు. నోరు చేసుకోవడం, ప్రతీకార బుద్ధితో దౌర్జన్యం దాడీ చేయడం/ చేయించడం గాని చేస్తే ఇంతే సంగతులు– మీరు కారాగారం పాలౌతారు. సంశయం లేదు. అలా మీ చేత చేయించాలనే వాళ్లు రెచ్చగొట్టుతున్నది కూడా. చేస్తున్న మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు ఆర్థికంగా ఎత్తుకి వెళ్తూ ఆనందాన్ని కలిగిస్తాయి. ఆటంకాలు కూడా వాటంతట అవే తొలగిపోతూ సంతోషాన్నిస్తాయి. కార్మిక రంగం పారిశ్రామిక రంగం వారికి మంచి ఒత్తిడులుంటాయి గాని ఆర్థికందా నష్టం ఉండదు. విదేశాల నుండి స్వదేశానికి రావలసిన అవసరం ఉందనిపిస్తుంది గాని, చివరి క్షణంలో రాక అనవసరమనే సమాచంర అంది ప్రయాణాన్ని విరమించుకుంటారు. మీ భార్య/ భర్త మీ వద్ద లేని కారణంగానూ, వస్తారో రారో అనే దిగులు మీలో ఉండడం బట్టీ అనవసర స్త్రీ పురుష పరిచయాలయ్యే అవకాశముంది. తీవ్రమైన ఇబ్బందులొచ్చే పరిస్థితీ ఉంది.

లౌకిక పరిహారం: అనవసర పరిచయాలు పెంచుకోవద్దు. జాగ్రత్త.

అలౌకిక పరిహారం: వినాయక ఆరాధనలో భాగంగా దర్భలని దేవాలయానికి సమర్పించండి.

మకరం

(డిసెంబర్ 22 - జనవరి 19)

మీ పనిని మీరు చేసుకుంటూ సాగిపోండి తప్ప, ఇతరులెవరో మీ మీద అనేక అభాండాలని వేస్తున్నారంటూ ఎవరెవరో వస్తూ చెప్పడం ప్రారంభించబోతే – వాళ్లని రావద్దని నిర్ద్వందంగా చెప్పండి. అయినా మళ్లీ వచ్చి అదే పాటని ప్రారంభించబోతే – నీ మీద కూడ నాకు చెప్పారంటూ ఎదురు చెప్పండి. మీ ఎదుగుదలని ఓర్వలేక చేసే వ్యతిరేక ప్రయత్నాల్లో భాగం – మిమ్మల్ని మానసికంగా కుంగిపోయేలా చేయడం. ధైర్యంగా సాగిపోండి. ఈ వారంలో ఏ ఇబ్బందీ లేదు. మీరుగా ఎవరికీ సలహాలనీ సూచనలనీ ఇయ్యకండి. అవి బెడిసికొట్టిన పరిస్థితుల్లో అనవసరంగా మీరు ఇరుక్కోవలసి వస్తుంది. ఏవైనా అభియోగాల్లో న్యాయస్థానానికి వెళ్లవలసి వస్తే నిజాన్ని నిష్ఠూరంగా చెప్పండి తప్ప ప్రలోభానికి గురై మాటని మార్చకండి. తేలికగా తీసుకోకండి. విషయాన్ని పిత్రార్జిత ద్రవ్యం వాటాలు వేసుకునే వరకూ వచ్చిన పక్షంలో మీరుగా వాటాలని వేయకండి. వాటాలని మరొకరి చేత వేయిస్తే 'కోరుకోవడాన్ని నేను చేసుకుంటా'నని చెప్పండి. అందరికీ సమానభాగాలొస్తాయి. పంపకాల తర్వాత ముఖం ముఖం చూసుకోగల పరిస్థితులుంటాయి. వృత్తిలో వ్యాపారంలో ఉద్యోగంలో లేదా పల్లెటూళ్లలో పెద్దమనిషి స్థాయి అధికారం వంటిది వస్తే సున్నితంగా తిరస్కరించండి తప్ప, ఒక సంఘానికి కార్యదర్శి, అధ్యక్షుడూ ... వంటి వాటిని ఆశించకండి. వస్తే అంగీకరించకండి. సమయం నష్టం కావడం, మీ పనుల్ని మీరు చేసుకోలేకపోవడమే ఈ అధ

ఫుల్ స్పీడ్

అల్లు అర్జున్

సగానికి పైనే ప్రయాణాన్ని పూర్తి చేసింది 'అల వైకుంఠపురములో' టీమ్. మిగతా భాగాన్ని కూడా ఫుల్ స్పీడ్‌లో పూర్తి చేస్తోంది. అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'అల వైకుంఠపురములో'. అల్లు అరవింద్, యస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. పూజాహెగ్డే కథానాయిక. టబు, జయరామ్, నివేదా పేతురాజ్, సుశాంత్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రత్యేకంగా వేసిన ఇంటి సెట్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ మరి కొన్ని రోజులు సాగుతుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాకు తమన్ సంగీత దర్శకుడు.

గోపీచంద్

ఫారిన్‌లో స్టెప్పులు

'రా' (రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్) ఏజెంట్‌గా తన తెలివితేటలతో ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేశాడు చాణక్య. ఈ జోష్‌లో ప్రేయసితో కలిసి ఫారిన్‌లో స్టెప్పులేస్తున్నారు. గోపీచంద్ హీరోగా తిరు దర్శకత్వంలో ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న చిత్రం 'చాణక్య'. ఈ చిత్రంలో మెహరీన్, జరీన్ ఖాన్ కథానాయికలుగా నటిస్తున్నారు. అజయ్ సుంకర సహనిర్మాత. ఈ సినిమాలో గోపీచంద్ 'రా' ఏజెంట్‌గా నటిస్తున్నారని సమాచారం. ఈ చిత్రం టాకీ పార్ట్ పూర్తయింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ ఇటలీ, మిలాన్‌లోని అందమైన పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. పాటలను చిత్రీకరిస్తున్నారు. రాజు సుందరం కొరియోగ్రాఫర్‌గా చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: విశాల్ చంద్రశేఖర్, కెమెరా: వెట్రి మారన్.

సమంత, నాగచైతన్య, నాగార్జున, అమల, అఖిల్

వయసుని గెలిచారు

నాగార్జున తన 60వ పుట్టిన రోజును జరుపుకోవడానికి కుటుంబంతో సహా స్పెయిన్ వెళ్లారు. బర్త్‌డే సెలబ్రేషన్స్‌ను గ్రాండ్‌గా ఫ్యామిలీతో కలసి ఎంజాయ్ చేస్తున్నట్టు సమంత ఎప్పటికప్పుడు తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. కుటుంబమంతా కలసి దిగిన ఈ ఫొటోను సమంత షేర్ చేస్తూ ''మామయ్యా.. అందరూ దేనికోసమైతే వెతుకుతుంటారో అది మీ దగ్గర ఉంది. ప్రతీదాంట్లో సంతోషాన్ని వెతికి మరీ ఆనందంగా ఉంటారు.. మీ చుట్టూ ఉండి నేను నేర్చుకున్నది అదే. మీరు వయసుని జయించారు మామా'' అన్నారు.

నాగార్జున

రెజీనా

స్పెషల్ రోల్

టెక్నాలజీని సరిగ్గా వాడుకోకపోతే ఏర్పడే అనర్థాలను చూపిస్తూ విశాల్ 'ఇరుంబు తిరై' (తెలుగులో 'అభిమన్యుడు') తీశారు. పీయస్ మిత్రన్ తీసిన ఈ సినిమా సూపర్ హిట్. ఈ సినిమాకు సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారు. ఎళిల్ దర్శకత్వం వహించనున్న ఈ సీక్వెల్‌లో విశాల్, శ్రద్ధా శ్రీనాథ్ హీరోహీరోయిన్లుగా నటించనున్నారు. ఈ సినిమాలో అతిథి పాత్రలో రెజీనా కనిపిస్తారని సమాచారం. కథలో చాలా కీలకమైన పాత్ర ఇదని తెలిసింది. విశాల్ నిర్మిస్తున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది.

అసలు సంగతి ఏంటి?

'అస్సలు ఈ టైమ్‌లో ఇంత హైట్‌లో కూర్చుని బీరు కొడుతున్నానంటే అసలు మ్యాటర్ ఏమై ఉంటుంది' అంటూ ఆది సాయికుమార్ డైలాగ్‌తో విడుదలైన 'జోడి' ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచుతోంది. ఆది సాయికుమార్, శ్రద్ధా శ్రీనాథ్ జంటగా విశ్వనాథ్ అరిగెల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'జోడి'. శ్రీనివాస్ గుర్రం సమర్పణలో భావన క్రియేషన్స్ పతాకంపై శాంతయ్య, పద్మజ, సాయి వెంకటేష్ గుర్రం నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 6న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని విడుదల చేశారు. ''అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రమిది. ప్రేమ, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. ఆది, శ్రద్ధల మధ్య అందమైన ప్రేమకథతో పాటు వీకే నరేష్ పాత్ర చాలా ఆసక్తిగా ఉంటుంది. ఆది, శ్రద్ధ లుక్స్‌కి ప్రత్యేక ప్రశంసలు దక్కుతున్నాయి. అవుట్ డోర్ ప్రమోషన్స్‌లో కూడా చురుగ్గా ఉన్న మా చిత్రానికి ప్రీ రిలీజ్ బజ్ కూడా చాలా బాగా వచ్చింది. అన్ని వర్గాల ప్రేక్షలకు ఆకట్టుకునే అంశాలతో వస్తోన్న మా సినిమా సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది'' అని చిత్రబృందం పేర్కొంది. గొల్లపూడి మారుతీ రావు, సత్య, 'వెన్నెల' కిశోర్, సిజ్జు, స్వప్నిక, సితార, మాధవి, వర్షిణి సౌందరరాజన్, ప్రదీప్ ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సంగీతం: 'నీవే' ఫణికళ్యాణ్, కెమెరా: ఎస్.వి. విశ్వేశ్వర్.

శ్రద్ధా శ్రీనాథ్, ఆది

తాప్సీ

రష్మీ... ద రాకెట్

నిప్పు రవ్వ వెలిగిస్తే చాలు రాకెట్ రివ్వున ఆకాశంలోకి పరిగెడుతుంది. 'గెట్ సెట్ గో' అనే పదాలు వింటే చాలు రష్మీ కూడా రాకెట్‌లా దూసుకుపోతుంది. ఆమె పరుగు వేగాన్ని చూస్తే కచ్చితంగా రష్మీ ద రాకెట్ అనాల్సిందే. గుజరాత్‌కు చెందిన అథ్లెట్ రష్మి పాత్రలో తాప్సీ నటించనున్న చిత్రం 'రష్మీ ద రాకెట్'. ఆకర్ష్ ఖురానా దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి రోనీ స్క్రూవాల్లా నిర్మాత. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను శుక్రవారం రిలీజ్ చేశారు. ''కొన్నిసార్లు ముందుకు దూసుకువెళ్లాలంటే కొన్ని అడుగులు వెనక్కి వేయాలి. కొత్త ట్రాక్‌లో రేస్‌కి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. షూటింగ్ త్వరలో స్టార్ట్ కానుంది'' అని తాప్సీ పేర్కొన్నారు. పరుగు పందెంలో తన సత్తా చాటే క్రీడాకారిణిగా ఇందులో తాప్సీ కనిపించనున్నారు. ఇదో ఊహా జనిత కథ అని, ఏ అథ్లెట్ బయోపిక్ కాదని సమాచారం.

ఫస్ట్ లేడీ

వయోలా డేవిస్

అమెరికన్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి భార్యను ఫస్ట్ లేడీ అని సంబోధిస్తారు. హాలీవుడ్‌లో ప్రస్తుతం 'ఫస్ట్ లేడీస్' అనే టైటిల్‌తో ప్రెసిడెంట్ సతీమణులపై ఓ సిరీస్ రూపొందబోతోంది. ఈ సిరీస్ మొదటి సీజన్‌లో అమెరికాకు ప్రెసిడెంట్లుగా వ్యవహరించిన ఇలియా నోర్ రూజ్‌వెల్ట్ , బెట్టీ ఫోర్డ్, ఒబామా భార్యల కథలను చర్చించనున్నారు. ఇందులో ఒబామా భార్య మిచ్చెలీ ఒబామా పాత్రలో వయోలా డేవిస్ నటించనున్నారు. 'మిచ్చెలీ లాంటి ధైర్యవంతురాలు, ఎక్స్‌ట్రార్డినరీ ఉమెన్ పాత్ర చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది' అని డేవిస్ అన్నారు.

ఓ సొగసరి...

రక్షిత్, నక్షత్ర జంటగా నటిస్తున్న చిత్రం 'పలాస 1978'. కరుణ కుమార్ దర్శకత్వంలో సుధ మీడియా పతాకంపై ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్నారు. రఘు కుంచె సంగీతం అందించిన ఈ సినిమాలోని 'ఓ సొగసరి...' అనే మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ని ప్రముఖ గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విడుదల చేశారు. ఈ సందర్భంగా ధ్యాన్ అట్లూరి మాట్లాడుతూ– ''రియలిస్టిక్ కథలకు టైం పీరియడ్ కూడా తోడైతే ఆ కథలు విపరీతంగా ఆకట్టుకుంటాయి. అలాంటి కొన్ని ఆసక్తికరమైన అంశాల చుట్టూ అల్లుకున్న కథాంశంతో మా సినిమా వస్తోంది. 1978లో పలాసలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల నేపథ్యంలో అల్లుకున్న కథ ఇది. మా సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారు, లేటెస్ట్ సెన్సేషన్ పల్లెకోయి బేబీ కలిసి 'ఓ సొగసరి...' పాటను పాడారు. బాలుగారు 30ఏళ్లు వెనక్కి వెళ్లి తన గాత్రాన్ని వినిపిస్తే, బేబీ గాత్రం పాటకు ఓ ఫ్రెష్‌నెస్‌ను తీసుకువచ్చింది. లక్ష్మీ భూపాల్‌గారు ఈ పాటను చక్కగా రాశారు. కరుణ కుమార్‌కు ఇది తొలి చిత్రమైనా, రచయితగా సాహిత్యలోకంలో ఆయన అందరికీ తెలిసిన వ్యక్తి'' అన్నారు. రఘు కుంచె, తిరువీర్, జనార్ధన్, లక్ష్మణ్, శృతి, జగదీష్ ఇతర పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: తమ్మా రెడ్డి భరద్వాజ, కెమెరా: అరుల్ విన్సెంట్.

కుంచె రఘు, ఎస్పీ బాలు

సైకిల్ షాప్ కుర్రాడి కథ

'రంగస్థలం, మహానటి, గుణ 369' వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహేశ్ ఆచంట హీరోగా పరిచయమవుతోన్న చిత్రం 'నేను నా నాగార్జున'. ఆర్.బి. గోపాల్‌ని దర్శకునిగా పరిచయం చేస్తూ జియన్‌ఆర్ క్రియేషన్స్ పతాకంపై గుండవు నాగేశ్వరరావు నిర్మించారు. ఆగస్టు 29న హీరో నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్, ఆడియో ఆవిష్కరణ వేడుక నిర్వహించారు. ఈశ్వర్ పెరవళి సంగీతం అందించిన ఈ చిత్రం ఆడియోను నిర్మాత మళ్ల విజయప్రసాద్, ట్రైలర్‌ని నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కళ్యాణ్ విడుదల చేశారు. మహేష్ ఆచంట మాట్లాడుతూ– ''జబర్దస్త్' ప్రోగ్రామ్ ఆపేసి చిన్న చిన్న పాత్రలు చేస్తున్న నేను ఏ అవకాశం వస్తే ఆ సినిమా చేశాను. 'రంగస్థలం'కి ముందే ఈ చిత్రం చేశాను. ఒక సైకిల్ షాప్ కుర్రాడి కథ 'నేను నా నాగార్జున'. కథ విన్నప్పుడు మా ఊరిలో రాంబాబు అనే సైకిల్ షాప్ కుర్రాణ్ణి స్ఫూర్తిగా తీసుకొని ఈ సినిమా చేశా. చాలా వినోదాత్మకంగా ఉంటుంది'' అన్నారు. ''అష్టకష్టాలు పడి ఈ సినిమా పూర్తి చేశాం. ఎంతోమంది నటీనటులు, సాంకేతిక నిపుణులు నాకు సాయం చేశారు. వారందరికీ థ్యాంక్స్. మంచి తేదీ చూసుకొని త్వరలోనే సినిమాను విడుదల చేస్తాం'' అన్నారు గుండవు నాగేశ్వర రావు. ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి కార్యదర్శి కె.ఎల్. దామోదర ప్రసాద్, నిర్మాతలు మళ్ల విజయప్రసాద్, రామ సత్యనారాయణ, సాయివెంకట్, బసిరెడ్డి, టి.ప్రసన్నకుమార్, బాలాజీ నాగలింగం, దర్శక–నిర్మాత బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మహేశ్

మళ్లీ సినిమా చేస్తాం

దర్శకుడు శ్రీరామ్ రాఘవన్, హీరో ఆయుష్మాన్ ఖురానా కాంబినేషన్‌లో వచ్చిన అంధాధూన్' చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అయింది. ఆయుష్మాన్‌కు ఉత్తమ నటుడిగా, ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డులు కూడా పొందింది ఈ సినిమా. శ్రీరామ్, ఆయుష్మాన్ కాంబినేషన్‌లో మళ్లీ ఓ సినిమా రానుందట. దానికి సంబంధించిన కథ కూడా తయారు చేశారట శ్రీరామ్ రాఘవన్. 'స్క్రిప్ట్ రీడింగ్ సెషన్స్ జరపడానికి కూడా తీరిక లేనంత బిజీగా ఉన్నారు ఆయుష్మాన్. ప్రస్తుతం ఉన్న కమిట్‌మెంట్స్ అన్నీ పూర్తయ్యాక మా కాంబినేషన్‌లో సినిమా ఉంటుంది' అని పేర్కొన్నారు శ్రీరామ్ రాఘవన్.

ఆయుష్మాన్ ఖురానా

నో మేకప్... ప్లీజ్!

కృతీ కుల్హరి

హీరోయిన్‌గా కాకపోయినా 'పింక్' (2016), 'ఉరి: ది సర్జికల్‌స్ట్రైక్స్' (2019), 'మిషన్ మంగళ్' (2019) చిత్రాల్లో మంచి పాత్రల్లో చక్కని నటన కనబర్చి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు కృతీ కుల్హరీ. ఆమె తాజాగా హాలీవుడ్ చిత్రం 'ద గాళ్ ఆన్ ద ట్రైన్' హిందీ రీమేక్‌లో ఓ కీలక పాత్ర చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ లండన్‌లో జరుగుతోంది. ఇందులో కృతి మేకప్ లేకుండా నటిస్తున్నారు. ''మేకప్ లేకుండా ఈ సినిమాలో నటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి ఎక్స్‌పీరియన్స్‌ని కూడా ఎంజాయ్ చేస్తున్నాను. మేకప్ ఉంటేనే స్క్రీన్‌కు సూట్ అవుతాం అనేం లేదు. పాత్రలో బలం ఉండాలి'' అని పేర్కొన్నారు కృతీ. రిభు దాస్ గుప్తా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పరిణీతీ చోప్రా కథానాయికగా నటిస్తున్నారు. అదితీ రావ్ హైదరీ మరో కీలక పాత్రధారి. ఈ సినిమాను వచ్చే ఏడాది విడుదల చేయాలనుకుంటున్నారు. ఈ సంగతి ఇలా ఉంచితే.. రిభు దాస్‌గుప్తా దర్శకత్వంలోనే రూపొందిన 'బార్డ్ ఆఫ్ బ్లెడ్' అనే వెబ్ సిరీస్‌లో నటించారు కృతీ కుల్హరీ. సెప్టెంబరు 27న నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ ప్రసారం కానుంది.

సాక్షి స్పోర్ట్స్
శనివారం
31-8-2019

ఇండియా 'ఎ' జట్టులో శిఖర్ ధావన్

వెస్టిండీస్ పర్యటనలో ఘోరంగా విఫలమైన భారత ఓపెనర్ శిఖర్ ధావన్ తన ఫామ్‌ను అందుకునే ప్రయత్నంలో 'ఎ' జట్టు తరఫున బరిలోకి దిగబోతున్నాడు. దక్షిణాఫ్రికా 'ఎ'తో చివరి రెండు అనధికారిక వన్డేలలో తలపడే భారత 'ఎ' జట్టులోకి ధావన్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. గాయంతో ప్రపంచకప్‌నుంచి అర్ధాంతరంగా నిష్క్రమించిన అనంతరం శిఖర్ విండీస్ గడ్డపై ఐదు మ్యాచ్‌లు ఆడాడు. 2 వన్డేలలో కలిపి 38 పరుగులు, 3 టి20 మ్యాచ్‌లలో కలిపి అతను 27 పరుగులే చేశాడు. కుడి చేతి బొటన వేలి గాయంతో విజయ్ శంకర్ 'ఎ' సిరీస్‌కు దూరమయ్యాడు.

అభిషేక్‌కు స్వర్ణం, సౌరభ్‌కు కాంస్యం

ఒకే ఈవెంట్‌లో భారత్‌కు రెండు పతకాలు • షూటింగ్ ప్రపంచ కప్

రియో డి జనీరో: ప్రపంచ కప్ షూటింగ్‌లో భారత్ జోరు కొనసాగుతోంది. పురుషుల 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ విభాగంలో భారత్‌కు 2 పతకాలు లభించాయి. ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత అయిన అభిషేక్ వర్మ బంగారు పతకంతో మెరవగా, 17 ఏళ్ల సౌరభ్ చౌదరికి కాంస్యం లభించింది. ఈ ఈవెంట్‌లో అభిషేక్ 244.2 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. 221.9 పాయింట్లు స్కోర్ చేసిన సౌరభ్‌కు మూడో స్థానం దక్కింది. టర్కీకి చెందిన ఇస్మాయిల్ కెలెస్ 243.1 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం అందుకున్నాడు. ప్రస్తుతం భారత్ 2 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో పతకాల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అభిషేక్, సౌరభ్ ఇద్దరూ గత క్వాలిఫయింగ్ టోర్నీలోనే రాణించి టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగం క్వాలిఫయింగ్‌లో పదో స్థానంలో నిలిచిన చింకీ యాదవ్ త్రుటిలో ఫైనల్ అవకాశం చేజార్చుకుంది.

మళ్లీ ఓడిన టైటాన్స్

న్యూఢిల్లీ: తెలుగు టైటాన్స్‌ది మళ్లీ అదే కథ... అదే వ్యథ! ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఏడో సీజన్‌లో ఏరికోరి తెచ్చుకున్న స్టార్ రైడర్ సిద్ధార్థ్ దేశాయ్ జట్టులో ఉన్నా టైటాన్స్ గతి మారడం లేదు. తాజాగా శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 27-34తో పుణేరి పల్టన్ చేతిలో పరాజయం చవిచూసింది. తెలుగు జట్టులో రైడర్ సిద్ధార్థ్ దేశాయ్ 7 పాయింట్లు తెచ్చిపెట్టాడు. డిఫెండర్లలో సి.అరుణ్ 6, విశాల్ భరద్వాజ్ 5 పాయింట్లు సాధించారు. పుణేరి తరఫున రైడర్లు మన్‌జీత్ (9) నితిన్ తోమర్ (8) అదరగొట్టారు. డిఫెండర్లలో అమిత్ కుమార్, సాగర్‌కృష్ణ చెరో 4 పాయింట్లు సాధించారు. 11 మ్యాచ్‌లాడిన టైటాన్స్‌కిది ఆరో ఓటమి! 12 జట్లు బరిలో ఉన్న ఈ టోర్నీలో ఇప్పటివరకు మూడే మ్యాచ్‌లు గెలిచిన టైటాన్స్ జట్టు పేలవ ప్రదర్శనతో 11వ స్థానంలో ఉంది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ 38-35తో పట్నా పైరేట్స్‌పై విజయం సాధించింది. **శనివారం జరిగే తొలి మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్‌తో గుజరాత్ ఫార్చూన్ జెయింట్స్, యు ముంబాతో జైపూర్ పింక్ పాంథర్స్ పోటీపడనుంది.**

ముంబైలో ఎఫ్ఎస్‌డీఎల్ చైర్‌పర్సన్ నీతా అంబానీతో జరిగిన సమావేశంలో ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) క్లబ్‌ల యజమానులు పాల్గొన్నారు. చిత్రంలో వరుసగా అక్షయ్‌టాండన్, విజయ్ మద్దూరి (హైదరాబాద్ ఎఫ్‌సీ), పార్థ్ జిందాల్, సంజయ్ గుప్తా, చిరంజీవి (కేబీఎఫ్‌సీ), జాన్ అబ్రహం, ప్రఫుల్ పటేల్, అభిషేక్ బచ్చన్, రణ్‌బీర్ కపూర్, సంజీవ్ గోయెంకా, అనిల్ శర్మ, చాణక్య చౌదరి.



యూఎస్ ఓపెన్‌లో మరో సంచలనం. నాలుగో సీడ్ రుమేనియన్ స్టార్ హలెప్ ఔట్... సీజన్ చివరి గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ప్రపంచ ఆరో ర్యాంకర్, వింబుల్డన్ చాంపియన్ సిమోనా హలెప్ ఆట రెండోరౌండ్లోనే ముగిసింది. గత రెండేళ్లుగా ఈ టోర్నీ ఆమెకు నిరాశనే మిగిలిస్తోంది. 2017, 2018లలో తొలిరౌండ్లోనే ఇంటిదారి పట్టింది. ప్రత్యర్థి వాకోవర్ ఇవ్వడంతో స్పానిష్ దిగ్గజం నాదల్ ముందంజ వేయగా, జ్వెరెవ్ రెండో రౌండ్లో శ్రమించి గట్టెక్కాడు.

హలెప్ ఔట్

- నాదల్‌కు వాకోవర్
- ఒసాకా, ఫెడరర్ ముందంజ
- యూఎస్ ఓపెన్ టెన్నిస్

న్యూయార్క్: వింబుల్డన్ చాంపియన్ సిమోనా హలెప్ కథ ముగిసింది. యూఎస్ ఓపెన్‌లో ఆమె రెండో రౌండ్లోనే కంగుతింది. టాప్ సీడ్ నయోమి ఒసాకా (జపాన్) అలవోక విజయంతో ముందంజ వేయగా, పురుషుల సింగిల్స్‌లో ఆరో సీడ్ జ్వెరెవ్ శ్రమించి రెండో రౌండ్ అడ్డంకిని దాటాడు. స్పెయిన్ స్టార్ రాఫెల్ నాదల్‌కు ఆస్ట్రేలియా ఆటగాడు తనసి కొకినకిస్ నుంచి వాకోవర్ లభించింది. పురుషుల డబుల్స్‌లో భారత యువ ఆటగాడు దివిజ్ శరణ్ తొలిరౌండ్లోనే నిరాశ పరిచాడు. మూడో రౌండ్లో స్విస్ స్టార్, మూడో సీడ్ రోజర్ ఫెడరర్ 6-2, 6-2, 6-1తో డానియెల్ ఇవాన్స్ (బ్రిటన్)పై సునాయాస విజయం సాధించాడు. కేవలం గంటా 20 నిమిషాల్లోనే ప్రత్యర్థి ఆట కట్టించాడు. ఏడో సీడ్ నిషికొరి (జపాన్)కి 2-6, 4-6, 6-2, 3-6తో డి మినర్ (ఆస్ట్రేలియా) చేతిలో చుక్కెదురైంది. మహిళల సింగిల్స్ మూడో రౌండ్లో మూడో సీడ్ ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్) 6-1, 4-6, 6-4తో ఓన్స్ జాబెర్ (ట్యునీషియా)ను ఓడించింది.

యూఎస్‌లో ఇంతేనా!

అమెరికన్ క్రీడాకారిణి టేలర్ టౌన్సెండ్ ఆరేళ్లుగా గ్రాండ్‌స్లామ్ టోర్నీలు ఆడుతోంది. కానీ... ఏ సీజన్‌లోనూ, ఏ టోర్నీలోనూ ఇప్పటి వరకు రెండో రౌండే దాటలేదు. ఇప్పుడేమో తన గ్రాండ్‌స్లామ్ కెరీర్‌లోనే అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. మహిళల సింగిల్స్‌లో తాజా వింబుల్డన్ చాంపియన్, నాలుగో సీడ్ హలెప్ (రుమేనియా)ను కంగుతినిపించింది. 116వ ర్యాంకర్ అయిన అమెరికన్ 2-6, 6-3, 7-6(7/4)తో ప్రపంచ ఆరో ర్యాంకర్ హలెప్ కథ ముగించింది. గత రెండేళ్లుగా మిగతా గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో విజేత (ఫ్రెంచ్-2018), రన్నరప్ (ఆస్ట్రేలియా-2018, ఫ్రెంచ్-2017)గా నిలుస్తున్న హలెప్ యూఎస్ ఓపెన్‌లో మాత్రం తొలిరౌండ్నే దాటలేకపోతోంది. ఇతర మ్యాచ్‌ల్లో టాప్‌సీడ్ ఒసాకా (జపాన్) 6-2, 6-4తో లినెట్ (పోలండ్)పై, 19వ సీడ్ వోజ్నియాకి (డెన్మార్క్) 4-6, 6-3, 6-4తో కొలిన్స్ (అమెరికా)పై, గాఫ్ (అమెరికా) 6-4, 4-6, 6-4తో బబోస్ (హంగేరి)పై, ఒస్టాపెంకో (లాత్వియా) 6-4, 6-3తో అలిసన్ రిస్కే (అమెరికా)పై విజయం సాధించారు.

దివిజ్ జోడి ఔట్: పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత ఆటగాడు లియాండర్ పేస్-డ్యురన్ (అర్జెంటీనా) జోడీ 5-7, 2-6తో కెమెనొవిక్ (సెర్బియా)- కాస్పెర్ రుడ్(నార్వే) జంట చేతిలో ఓడింది. దివిజ్ శరణ్-హ్యూగో నిస్ (మొనాకొ) జంట 4-6, 4-6తో రాబర్ట్ కార్బలెస్-ఫెడెరికో డెల్బనిస్ (క్రొయేషియా) జోడీ చేతిలో పరాజయం చవిచూసింది.

ఐదు సెట్ల వరకు పోరాటం

పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో ఆరో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) 6-3, 3-6, 6-2, 2-6, 6-3తో ఫ్రాన్సెస్ టియాఫో (అమెరికా)పై చెమటోడ్చి నెగ్గాడు. జర్మనీ ఆటగాడు మ్యాచ్ గెలిచేందుకు 3 గంటలకు పైగా పోరాటం చేశాడు. మిగతా మ్యాచ్‌ల్లో రష్యా ఆటగాడు, 5వ సీడ్ మెద్వెదెవ్ 6-3, 7-5, 5-7, 6-3తో హ్యూగో డెలియన్ (బొలివియా)పై, అమెరికాకు చెందిన 14వ సీడ్ జాన్ ఇస్నెర్ 6-3, 7-6 (7/4), 7-6 (7/5)తో స్ట్రఫ్ (జర్మనీ)పై గెలుపొందారు. 22వ సీడ్ సిలిచ్ (క్రొయేషియా) 4-6, 6-3, 7-5, 6-3తో సెడ్రిక్ మార్సెల్ స్టీబ్ (జర్మనీ)ను ఓడించగా, 23వ సీడ్ వావ్రింకా (స్విట్జర్లాండ్) 6-4, 6-3, 6-7 (3/7), 6-3తో జెరెమి చార్డీ (ఫ్రాన్స్)పై నెగ్గాడు. 13వ సీడ్ మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్) 6-3, 6-2, 6-2తో మారియస్ కొపిల్ (రుమేనియా)పై, ఆస్ట్రేలియన్ స్టార్, 28వ సీడ్ కిర్గియోస్ 6-4, 6-2, 6-4తో ఆంటోని హోంగ్ (ఫ్రాన్స్)పై వరుస సెట్లలో గెలుపొందారు.

భారత్ 136/3

- మయాంక్ అర్ధసెంచరీ
- వెస్టిండీస్‌తో రెండో టెస్టు
- రాణించిన కార్న్‌వాల్

కింగ్‌స్టన్ (జమైకా): వెస్టిండీస్‌తో శుక్రవారం ప్రారంభమైన రెండో టెస్టులో భారత బ్యాటింగ్ నిలకడగా సాగుతోంది. ఇక్కడ సబీనా పార్క్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కడపటి వార్తలందే సరికి 50 ఓవర్లలో భారత్ 3 వికెట్ల నష్టానికి 136 పరుగులు చేసింది. ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (127 బంతుల్లో 55; 7 ఫోర్లు) అర్ధసెంచరీ సాధించగా, మరో ఓపెనర్ లోకేశ్ రాహుల్ (13), చతేశ్వర్ పుజారా (6) విఫలమయ్యారు. కెప్టెన్ విరాట్ కోహ్లి (41 బ్యాటింగ్)తో పాటు వైస్ కెప్టెన్ అజింక్య రహానే (10 బ్యాటింగ్) క్రీజ్‌లో ఉన్నాడు. విండీస్ కెప్టెన్ హోల్డర్‌కు 2 వికెట్లు దక్కాయి. గత మ్యాచ్‌లాగే టాస్ గెలిచిన వెస్టిండీస్ మళ్లీ ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత జట్టు ఎలాంటి మార్పులు చేయకుండా తొలి టెస్టులో నెగ్గిన జట్టునే కొనసాగించింది. దాంతో వరుసగా రెండో మ్యాచ్‌లోనూ సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు చోటు దక్కలేదు. పరిమిత ఓవర్ల జట్టులో లేని అశ్విన్...రెండు టెస్టుల కోసమే విండీస్‌కు వచ్చాడు. ఇప్పుడు అతను ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే స్వదేశం తిరిగి రానున్నాడు.



పుజారా వికెట్ తీసిన కార్న్‌వాల్‌కు హోల్డర్ అభినందన

ఆకట్టుకున్న కార్న్‌వాల్...

వెస్టిండీస్ ఇద్దరు కొత్త ఆటగాళ్లకు మ్యాచ్‌లో అవకాశం కల్పించింది. గాయపడటిన వికెట్ కీపర్ షై హోప్ స్థానంలో జహ్మర్ హామిల్టన్ జట్టులోకి రాగా... తన ఆకారంతో అందరి దృష్టిని ఆకర్షించిన ఆఫ్ స్పిన్ ఆల్‌రౌండర్ రకీమ్ కార్న్‌వాల్‌కు అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. ఆరున్నర అడుగులు, 140 కిలోల బరువున్న కార్న్‌వాల్ తొలి మ్యాచ్‌లోనే చెప్పుకోదగ్గ ప్రదర్శన కనబర్చాడు. హోల్డర్ తన తొలి ఓవర్లోనే రాహుల్‌ను ఔట్ చేసి విండీస్‌కు బ్రేక్ అందించాడు. మొదటి స్లిప్‌లో కార్న్‌వాల్ చక్కటి క్యాచ్ అందుకోవడంతో భారత ఓపెనర్ ఆట ముగిసింది. ఆ తర్వాత కార్న్‌వాల్ బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. అతని స్పిన్‌ను సరిగా అంచనా వేయలేకపోయిన పుజారా బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో క్యాచ్ ఇవ్వడంతో భారీకాయుడికి తొలి వికెట్ దక్కింది. ఈ దశలో మయాంక్, కోహ్లి కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 69 పరుగులు జోడించారు. అయితే హోల్డర్ వేసిన మరో చక్కటి బంతిని మయాంక్ స్లిప్‌లో ఉన్న కార్న్‌వాల్ చేతుల్లోకి పంపి పెవిలియన్ చేరాడు.

వివియన్ రిచర్డ్స్‌కు అస్వస్థత

క్రికెట్ దిగ్గజం సర్ వివియన్ రిచర్డ్స్ శుక్రవారం అకస్మాత్తుగా అనారోగ్యం పాలయ్యారు. కింగ్‌స్టన్‌లో రెండో టెస్టుకు ముందు వ్యాఖ్యాతగా ఒక కార్యక్రమంలో పాల్గొంటున్న సమయంలో ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా దెబ్బ తింది. వెంటనే స్ట్రెచర్‌పై ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లారు. తీవ్రమైన వేడి వాతావరణం కారణంగా డీహైడ్రేషన్‌కు గురైనట్లు సమాచారం. చికిత్స అనంతరం రిచర్డ్స్ కోలుకొని తిరిగి కామెంటరీ చేసేందుకు సిద్ధమయ్యారు.

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన సాయిప్రణీత్‌ను తెలంగాణ గవర్నర్ నరసింహన్ అభినందించారు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో పతకం సహా భవిష్యత్‌లో సాయి ప్రణీత్ మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా గవర్నర్ ఆకాంక్షించారు.

ఇండియా గ్రీన్ భారీ స్కోరు

బెంగళూరు: దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ ప్రియమ్ గార్గ్ (53; 4 ఫోర్లు, 1 సిక్స్), అక్షయ్ వాడ్కర్ (44; 4 ఫోర్లు) రాణించడంతో ఇండియా గ్రీన్ భారీస్కోరు చేసింది. ఇండియా రెడ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో గ్రీన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 131.3 ఓవర్లలో 440 పరుగుల వద్ద ఆలౌటైంది. రెండో రోజు 308/4 ఓవర్‌నైట్ స్కోరుతో శుక్రవారం ఆట ప్రారంభించిన గ్రీన్ జట్టును గార్గ్, వాడ్కర్ భారీస్కోరు దిశగా నడిపించారు. ఇద్దరు ఐదో వికెట్‌కు 66 పరుగులు జోడించారు. వీరిద్దరితో పాటు ధర్మేంద్ర సింగ్ జడేజా (37; 5 ఫోర్లు) రాణించాడు. రెడ్ బౌలర్లలో అక్షయ్ వాఖరే 5 వికెట్లు తీశాడు. సందీప్ వారియర్, అవేశ్ ఖాన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇండియా రెడ్ ఆట నిలిచే సమయానికి 45 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. ఓపెనర్ ఈశ్వరన్ (3) రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరగగా, మరో ఓపెనర్, కెప్టెన్ ప్రియాంక్ పాంచల్ (31; 4 ఫోర్లు), కరుణ్ నాయర్ (77 బ్యాటింగ్; 14 ఫోర్లు)తో కలిసి తొలి వికెట్‌కు 75 పరుగులు జోడించాడు.

ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ ఓటమి

న్యూఢిల్లీ: ఉజ్బెకిస్తాన్, భారత మహిళల ఫుట్‌బాల్ జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. తాష్కెంట్‌లోని యాక్కసరీ స్టేడియం వేదికగా శుక్రవారం ఉజ్బెకిస్తాన్ 5-1తో భారత్‌పై గెలుపొందింది. మ్యాచ్ 5వ నిమిషంలోనే బాలాదేవి గోల్‌తో ఖాతా తెరిచిన టీమిండియా తర్వాత అనుకున్న స్థాయిలో రాణించ లేకపోయింది.

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా

Rc.No. B4/1746/2018 **ఇ టెండర్ - పేపర్ టెండర్-కం-బహిరంగ వేలము** **తేది: 24.08.2019**

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడకు చెందిన ఖాళీ దుకాణములను / ప్లాటును తేది: 01.10.2019 నుండి తేది: 31.03.2021 వరకు లీజు ఇచ్చుటకు మరియు భక్తులు శ్రీ స్వామి వారి హుండీలో సమర్పించిన చిన్న గంటలు, పెద్ద గంటలు మరియు మిశ్రమ రాగి (చిన్న చిన్న ప్రతిమలు, బేడీల రూపేణ గలవి) విక్రయించుటకు ఇ టెండర్ - పేపర్ టెండర్-కం-బహిరంగ వేలము నిర్వహించబడును. 1) దుకాణము / టేలా ఒక్కంటికి డిపాజిట్ సొమ్ము రూ. 50,000/-, 2) చిన్న గంటలు / పెద్ద గంటలు /మిశ్రమ రాగి అంశమొక్కంటికి డిపాజిట్ సొమ్ము రూ. 5,000/- **తేది:** 21.09.2019 రోజున ఉదయం గం॥ 11:00 లకు వేములవాడలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయ భవనమునకు ఎదురుగా యున్న ఓపెన్ స్లాబ్ హాల్ నందు బహిరంగ వేలము నిర్వహించబడును. అదే రోజు బహిరంగ వేలము అనంతరం పేపర్ టెండర్ ఆ తదుపరి ఆన్‌లైన్ టెండర్ ఓపెన్ చేయబడును. ఆసక్తి గలవారు ఇట్టి ఇ టెండర్-పేపర్ టెండర్ - కం- బహిరంగ వేలమునకు సంబంధించిన పూర్తి వివరములకై https://tender.telangana.gov.in నకు లాగ్ ఆన్ చేయండి మరియు సదరు వివరములకై దేవస్థానం లీజుల విభాగము పనివేళలందు సంప్రదించవచ్చును. **ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుటకు చివరి తేది: 19.09.2019,** పేపర్ టెండర్ షెడ్యూల్ పొందుటకు చివరి తేది: 19.09.2019, **బహిరంగ వేలమునకు డిపాజిట్ చెల్లించుటకు చివరి తేది: 20.09.2019.** సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు : ఆన్‌లైన్ కంప్యూటర్ ఆపరేటర్ - 9490525578 మరియు పర్యవేక్షకుడు 8121269879 మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - 9963607403. **గమనిక:** దేవస్థానం కార్యనిర్వహణాధికారికి వేలమును వాయిదా వేయుటకు అధికారమున్నది. **భక్తులకు వినతి:** శ్రీ స్వామివారి దర్శనాలల యందు బస చేయగోర వారు వారి గుర్తింపు కార్డును (ఆధార్ కార్డు/ ఓటర్ కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్/ పాన్ కార్డ్ మరియు ఇతర గుర్తింపు కార్యులేవేని దాఖలు చేయవలసియున్నది. దేవస్థానమునందు ప్రతి నిత్యము భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించబడుతున్నది. ఇట్టి నిత్యాన్నదానం స్కీంనకు విరాళములిచ్చి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు

సం/- కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి)

DIPR RO. No.336-PP/CL/Advt/1/2019-20, Dt: 30.08.2019

आई सी एम आर - राष्ट्रीय पोषण संस्थान
ICMR-NATIONAL INSTITUTE OF NUTRITION
Indian Council of Medical Research
Tarnaka, Jamai Osmania (PO), Hyderabad-500007, TS

No. NIN/Pers/ Advt-Consultant/2019-20 Date: 23-08-2019

ADVERTISEMENT FOR CONSULTANT

Applications in the prescribed proforma (as per Annexure I) are invited from eligible candidates for filling up of one posts of Consultant to serve as faculty at the Extension and Training (ET) Division, ICMR-National Institute of Nutrition, Hyderabad, as per the details given below:

Name of the Post	Consultant
Number of post(s)	1 Post
Period of Consultancy	Initially one year on full time contract basis
Age Limit	Not exceeding 70 years as on the date of advertisement
Remuneration	The consultant will be paid an all-inclusive consultant fee @ 70,000/- pm in terms of mutual agreement agreed upon.
Last date for receiving application	20th September, 2019 upto 5:30 pm

For further details ie., qualification/ essential and desirable criteria, nature of duties entitlement and other details, please visit our website : **www.nin.res.in** and ICMR website : **www.icmr.nic.in** and download the applications.

Sd/-
Senior Administrative Officer i/c.
For Director.

GOVERNMENT OF INDIA
OFFICE OF THE PRINCIPAL COMMISSIONER OF CENTRAL TAX, HYDERABAD, GST Bhavan, L.B Stadium Road, Basheerbagh, HYDERABAD-500 004

SPORTS QUOTA RECRUITMENT-2019

Applications are invited from meritorious sports persons who have represented the Country/State/University in the International/National/Inter University (conducted by Inter University Sports Board) Tournaments for appointment to Two posts of Tax Assistants (Level – 4 in the pay matrix (Rs. 25,500-81,100)), One post of Stenographer Grade-II (Level – 4 in the pay matrix (Rs. 25,500-81,100) and Seven posts of Havaldar (Level-1 in the pay matrix (Rs. 18,000-56,900)) under sports quota. Further details regarding the discipline of Sports earmarked for recruitment, educational qualifications, other eligibility conditions are available at our websites http://www.cbic.gov.in/htdocs-cbec/home links/recruitments & http://www.cgsthyderabadzone.gov.in/GST Of Circular.htm. The application completed in all respects should reach the undersigned on or before **04.10.2019 (14.10.2019** for candidates domiciled in North Eastern States, Andaman and Nicobar Islands, Lakshadweep, Jammu & Kashmir).

Sd/-
Joint Commissioner (P&V)
O/o The Principal Commissioner of Central Tax, Hyderabad, GST Bhavan, L.B. Stadium Road, Basheerbagh, Hyderabad - 500004

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA :: HYDERABAD – 500 082.

T.No.e-07/CE/Civil/Thermal/TSGENCO/2019-20

YTPS – Construction of R.C.C. Roads and drains at various locations of plant area at 5x800 MW Yadadri Thermal Power Station, Dameracharla (Mdl), Nalagonda Dist. Value of work: **₹.69,95,00,425/-.** Scheduled open and Closing Date: **27.08.2019 at 17:00 Hrs & 16.09.2019 at 17:00 Hrs.**

T.No.e-07/CEG/SEG-II/E1A3/KTPS-V Station/Insurance/2019-20

KTPS – Providing Insurance coverage to the assets of Equipments/Assets in 1x120 MW Unit-7 of Kothagudem Thermal Power Station, C-Station for a period of 12.10.2019 to 31.12.2019 (89 days). Value of work: **₹.13,10,000/-.** Scheduled open and Closing Date: **23.08.2019 at 18:00 Hrs & 04.09.2019 at 12:00 Hrs.**

T.No.e-87/CE/O&M/KTPS-V&VI/SE/(A&P)/BM-VI/Pur-II/2019-20

KTPS-V&VI Stages – Gratings for extension of platforms near Air Preheaters and Miscellaneous works of Unit-XI (1x500 MW) Boiler of KTPS-VI Stage, Paloncha, Bhadradri Kothagudem Dist. Value of work: **₹.15,00,000/-.** Scheduled open and Closing Date: **21.08.2019 at 19:00 Hrs & 11.09.2019 at 15:30 Hrs.**

For further Details: " www.tsgenco.co.in & https://tender.telangana.gov.in"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జల వనరుల శాఖ
నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్

టెండరు కోరుతూ ప్రకటన

దిగువ తెలిపిన పని కోసం అర్హతగల కాంట్రాక్టర్లు / ఏజెన్సీల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ **https://tender.apeprocurement.gov.in**లో జాతీయ పోటీ బిడ్డింగ్ ద్వారా సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వారిచే ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి.

క్ర.సం.	పని పేరు & NIT No.	సుమారు విలువ
1	నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ (NIT No.1SE/2019-20, Dt. 15.07.2019) క్రింద సర్ఫేస్ వాటర్ & గ్రౌండ్‌వాటర్ మరియు వాటర్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ రెండింటి కోసం స్టేట్ డాటా సెంటర్ నిర్మాణం.	రూ. 12.90 కోట్లు (రూపాయలు పన్నెండు కోట్ల తొంబై లక్షలు మాత్రమే)

వెబ్‌సైట్ **https://tender.apeprocurement.gov.in**లో లభ్యమయ్యే "టెండరు డాక్యుమెంట్" మరియు ఇతర నియమ నిబంధనలను బిడ్డర్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును, మరియు టెండరు కోసం ముఖ్యమైన తేదీలు దిగువ విధంగా ఉన్నాయి:

1. **బిడ్ డాక్యుమెంట్ లభ్యత మరియు డౌన్‌లోడ్ తేదీ:** 03.09.2019 ఉ.11.00 గం. నుండి 04.10.2019 మ.3.00 గం. వరకు.
2. **ఆన్‌లైన్ బిడ్ దాఖలు తేదీ:** 03.09.2019 ఉ.11.00 గం. నుండి 04.10.2019 సా.4.00 గం. వరకు.
3. **సాంకేతిక బిడ్ తెరుచు తేదీ:** 04.10.2019 సా.4.30 గం.
4. **ఆర్థిక బిడ్ తెరుచు తేదీ:** 09.10.2019 మ.3.00 గం.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, విజయవాడ

DIPR RO.No.119-PP/CL/Advt/1/1/2019-20, Dt. 30.08.2019

సాక్షి బిజినెస్
శనివారం
31-8-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
264	75
37,333	11,023

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30కి)

నాస్‌డాక్	7,943	30
డోజోన్స్	26,388	26
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,207	23
డాక్స్	11,939	100
షాంఘై	2,886	5
నికాయ్	20,704	243

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

		కొనుగోలు	అమ్మకం
యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	70.95	72.59
బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	85.85	88.96
యూరో	ఎస్‌బీఐ	77.80	80.72
జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	66.15	68.64
ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	47.15	49.32
సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	50.81	52.54
సౌదీ రియాల్	ధామన్‌కుర్	18.25	19.86
యూఏఈ దిర్హామ్	ధామన్‌కుర్	18.98	19.98
చైనా యువాన్	ధామన్‌కుర్	9.37	10.62

బ్యాంకింగ్ బాహుబలి!

బంపర్ మెజారిటీతో రెండోసారి అధికార పగ్గాలు దక్కించుకున్న మోదీ సర్కారు.. సంస్కరణల మోత మోగిస్తోంది. ఆర్థిక వ్యవస్థ మందగమనానికి ఇటీవలే ఉద్దీపనలతో చికిత్స చేసిన కేంద్రం... తాజాగా 'ఎఫ్‌డీఐ 2.0' ద్వారా దేశంలోకి మరిన్ని విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి బ్యాంకింగ్ రంగంలో మెగా విలీనాలకు తెరతీసింది. మొండి బాకీలతో కునారిల్లుతున్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు దివ్యౌషధం లాంటి చర్యలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. మొత్తం 10 బ్యాంకులను విలీనం చేసి 4 బ్యాంకులకు పరిమితం చేయాలని నిర్ణయించారు. దీంతో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య 27 నుంచి ఇప్పుడు 12కు చేరనుంది. ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకుల జాతీయీకరణ జరిగి ఈ ఏడాదికి 50 ఏళ్లు అయిన తరుణంలో ప్రభుత్వ బ్యాంకులను భారీస్థాయిలో విలీనం చేసి వాటి సంఖ్యను పరిమితం చేసేలా కీలక నిర్ణయాన్ని మోదీ ప్రభుత్వం చేపట్టడం గమనార్హం. మొత్తం మీద దాదాపు నెల రోజుల వ్యవధిలోనే అటు కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సంచలన నిర్ణయంతో పాటు ఇటు ఆర్థిక రంగానికి ఊతమిచ్చేలా సాహసోపేతమైన చర్యలు వెలువడటం విశేషం.

ప్రభుత్వ బ్యాంకుల మెగా విలీనానికి సై...

- 10 బ్యాంకులు 4 బ్యాంకులుగా కుదింపు
- వీటి మొత్తం వ్యాపార పరిమాణం రూ. 55.81 లక్షల కోట్లు
- ప్రభుత్వ రంగంలో 12కి తగ్గనున్న బ్యాంకుల సంఖ్య
- విలీనాలతో రుణ వితరణ పెంపు, వృద్ధికి ఊతం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి
- బ్యాంకింగ్‌లో గవర్నెన్స్‌పరంగా మరిన్ని సంస్కరణలు
- జవాబుదారీతనం పెంచే చర్యలు

న్యూఢిల్లీ: ఎస్‌బీఐ, బీవోబీల్లో ఇతర బ్యాంకుల విలీనాలకు కొనసాగింపుగా మరిన్ని భారీ బ్యాంకులు ఏర్పాటు చేస్తూ శుక్రవారం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈసారి ఏకంగా పది బ్యాంకుల విలీనాన్ని ప్రకటించింది. దీని ప్రకారం నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో (పీఎస్‌బీ) ఆరు విలీనం కానున్నాయి. దీంతో పీఎస్‌బీల సంఖ్య 12కి తగ్గనుంది. వీటి వ్యాపార పరిమాణం ఏకంగా రూ. 55.81 లక్షల కోట్లుగా ఉండనుంది. 2017లో పీఎస్‌బీల సంఖ్య 27గా ఉండేది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం విలేకరుల సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు. అలాగే పీఎస్‌బీల్లో గవర్నెన్స్‌పరమైన పలు సంస్కరణలను కూడా ఆవిష్కరించారు. బోర్డులకు స్వయంప్రతిపత్తి ఇవ్వనున్నట్లు తెలిపారు. 'మేనేజ్‌మెంట్ జవాబుదారీతనాన్ని పెంచే దిశగా.. జీఎం నుంచి ఎండీ దాకా అందరి పనితీరు గురించి జాతీయ బ్యాంకుల బోర్డు కమిటీ మదింపు చేస్తుంది' అని ఆమె తెలిపారు. 10 బ్యాంకుల ఖాతాలను పటిష్టంగా మార్చేందుకు రూ. 52,250 కోట్ల మేర నిధులు అందించనున్నట్లు వివరించారు. విలీన ప్రక్రియలో ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షిస్తామని ఆర్థిక శాఖ కార్యదర్శి రాజీవ్ కుమార్ తెలిపారు.

నెక్స్ట్‌జెన్ బ్యాంకులతో వృద్ధికి ఊతం ..

'దేశవ్యాప్తంగా పటిష్టమైన నెట్‌వర్క్, అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలుండే బ్యాంకులు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కార్యకలాపాల వృద్ధితో ఆయా బ్యాంకులకు మరిన్ని వనరులు అందుబాటులోకి వస్తాయి. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు తగ్గడానికి అవకాశం ఉంది. నెక్స్ట్‌జనరేషన్ బ్యాంకులను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే కొన్ని చర్యలు ప్రకటించిన సంగతి తెలిసిందే. వివాదాస్పద పన్ను సర్‌చార్జీల తొలగింపు, బ్యాంకింగ్ రంగంలో లిక్విడిటీ పెంచడం మొదలైనవి ఇందులో ఉన్నాయి. అలాగే, బొగ్గు మైనింగ్ తదితర రంగాల్లో విదేశీ పెట్టుబడి నిబంధనలను కేంద్రం సరళతరం చేసింది. రాబోయే రోజుల్లో రియల్ ఎస్టేట్ రంగానికి కూడా ఉద్దీపన ప్యాకేజీలాంటిదేమైనా ఉండొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి. ఇవన్నీ కూడా ఎకానమీని మందగమనం కోరల నుంచి బయటపడేయగలవని ప్రభుత్వం ఆశిస్తోంది.

ప్రసంగంలో మరిన్ని ముఖ్యాంశాలు..

- ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) లాభదాయకత మెరుగుపడుతోంది. పీఎస్‌బీల్లో అమలు చేస్తున్న సంస్కరణలు ఫలితాలివ్వడం మొదలైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 14 బ్యాంకులు లాభాలు నమోదు చేశాయి.
- 2018 డిసెంబర్ ఆఖరు నాటికి రూ. 8.65 లక్షల కోట్లుగా ఉన్న మొత్తం స్థూల మొండిబాకీలు 2019 మార్చి ఆఖరు నాటికి రూ. 7.9 లక్షల కోట్లకు తగ్గాయి.
- పాక్షిక రుణ హామీ పథకం అమలుతో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ), గృహ రుణాల సంస్థల (హెచ్‌ఎఫ్‌సీ)కు నిధులపరమైన తోడ్పాటు మెరుగుపడింది. ఇప్పటికే రూ. 3,300 కోట్ల మేర నిధులు అందించగా, మరో రూ. 30,000 కోట్లు అందుబాటులోకి రానున్నాయి.
- నీరవ్ మోదీ తరహా మోసాలను నివారించేందుకు స్విఫ్ట్ మెసేజింగ్ వ్యవస్థను కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌కు (సీబీఎస్)కు అనుసంధానించడం జరిగింది.
- విలీనానంతరం వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఆయా బ్యాంకుల బోర్డులు చీఫ్ జనరల్ మేనేజర్‌లను ఏర్పాటు చేసుకోవచ్చు. చీఫ్ రిస్క్ ఆఫీసర్‌లను కూడా నియమించుకోవాల్సి ఉంటుంది.
- సమర్థులను ఆకర్షించేందుకు మార్కెట్‌కు అనుగుణమైన ప్యాకేజీని ఇవ్వొచ్చు. స్వతంత్ర డైరెక్టర్ల సిటింగ్ ఫీజు నిర్ణయించుకునే వెసులుబాటు బ్యాంకు బోర్డులకు ఉంటుంది.

విలేకరుల సమావేశంలో నిర్మలా సీతారామన్, రాజీవ్ కుమార్

మొత్తం మెగా బ్యాంకులు 6

ఎస్‌బీఐ • బీవోబీ • పీఎన్‌బీ • కెనరా బ్యాంక్ • ఇండియన్ బ్యాంక్ • యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మిగిలిన చిన్న బ్యాంకులు 6

బ్యాంక్ ఆఫ్ ఇండియా • సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా • ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ • యూకో బ్యాంక్ • బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర • పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్

బందరు బ్యాంకు.. ఇక కనుమరుగు

దశాబ్దాలుగా తెలుగు ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించిన మన ఆంధ్రా బ్యాంకు తాజా బ్యాంకుల విలీన ప్రతిపాదనతో ఇక కనుమరుగు కానుంది. మరో నాలుగేళ్లలో వందేళ్లు పూర్తి చేసుకోనుండగా ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. బందరు బ్యాంకు అని కూడా అభిమానంగా పిల్చుకునే ఆంధ్రా బ్యాంకును ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య .. 1923లో మచిలీపట్నంలో ప్రారంభించారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌కు ప్రధాన కార్యాలయం మారింది. 1980లలో జరిగిన రెండో విడత బ్యాంకుల జాతీయీకరణతో ప్రభుత్వ రంగ బ్యాంకుగా మారింది. అయితే, కొన్నాళ్లుగా మొండిబాకీలు పేరుకుపోయి ఆంధ్రాబ్యాంకు అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారింది. మరో బ్యాంకులో విలీనం చేస్తారంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో విలీనంతో వాటికి తెరపడింది. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్.. ఎస్‌బీఐలో విలీనం కావడంతో మొత్తానికి తెలుగు రాష్ట్రాలు కేంద్రంగా పనిచేసే రెండు బ్యాంకులు కనుమరుగయినట్లే. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఆంధ్రా బ్యాంకుకు 2,885 దాకా శాఖలు, 3,798 ఏటీఎంల నెట్‌వర్క్ ఉంది. మొత్తం డిపాజిట్లు రూ. 2,19,853 కోట్లు. రుణాలు రూ. 1,58,848 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 2,54,044 కోట్లు.

ఆలనాటి ఆంధ్రాబ్యాంక్

బ్యాంక్‌ల విలీనం

ర్యాంక్	మాతృబ్యాంక్	విలీనమవుతున్న బ్యాంక్‌లు	బిజినెస్ (రూ.లక్ష కోట్లలో)
2	పంజాబ్ నేషనల్ బ్యాంక్	ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్	17.94
		యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	
4	కెనరా బ్యాంక్	సిండికేట్ బ్యాంక్	15.2
5	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	ఆంధ్రా బ్యాంక్	14.59
		కార్పొరేషన్ బ్యాంక్	
7	ఇండియన్ బ్యాంక్	అలహాబాద్ బ్యాంక్	8.08
6	బ్యాంక్ ఆఫ్ ఇండియా		9.03
8	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా		4.68
9	ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్		3.75
10	యూకో బ్యాంక్		3.17
11	బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర		2.34
12	పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్		1.71
గతంలో విలీనం జరిగిన బ్యాంకులు			
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా		52.05
3	బ్యాంక్ ఆఫ్ బరోడా		16.13

2019 మార్చి నాటి గణాంకాలు

ప్రభుత్వం రంగ బ్యాంక్‌ల సంఖ్య

2017 27

2019 12

భారీ బ్యాంకుల సత్తా ఇది..

'5 లక్షల కోట్ల డాలర్ల ఎకానమీని సాధించే దిశగా భారీ బ్యాంకింగ్ వ్యవస్థ అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందన్న విషయం ఈ విలీనాల ప్రతిపాదనలతో తెలుస్తోంది. వేగంగా వృద్ధి చెందుతున్న మనలాంటి దేశం.. రుణాల అవసరాలను తీర్చేందుకు భారీ బ్యాంకులు మరింత సన్నద్ధంగా ఉంటాయి. పదే పదే ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా నిధులను కూడా సమీకరించుకోగలవు'

– రజనీష్ కుమార్, చైర్మన్, ఎస్‌బీఐ

వారానికో సంస్కరణ టానిక్..

'బ్యాంకుల విలీన ప్రకటన నా వారాంతపు ప్రణాళికలను మార్చేసింది. చేయాల్సిన పని బోలెడంత ఉంది. అయితేనేం.. నేను చాలా ఆశావహంగా ఉన్నాను. విలీన ప్రతిపాదనలు స్వాగతిస్తున్నా. ప్రస్తుతం మనకు 'వారానికో సంస్కరణ' టానిక్కు కావాల్సిందే'

– ఆనంద్ మహీంద్రా, చైర్మన్, మహీంద్రా గ్రూప్

విలీన బ్యాంకుల సంగతి ఇదీ...

కార్పొరేషన్ బ్యాంకు

సుమారు 113 ఏళ్ల క్రితం 1906లో కార్పొరేషన్ బ్యాంకు ఏర్పాటైంది. మంగళూరు కేంద్రంగా పనిచేస్తోంది. ప్రస్తుతం 2,600 పైచిలుకు సీబీఎస్ బ్రాంచీలు, 3,000 పైగా ఏటీఎంలు ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు రూ. రూ. 1,84,564 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 1,21,251 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 2,13,624 కోట్లు.

యూనియన్ బ్యాంకు

సుమారు 99 ఏళ్ల క్రితం 1919లో ఏర్పాటైంది. ముంబై కేంద్రంగా పనిచేస్తోంది. 4,300 పైగా శాఖలు ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు రూ. 4,17,505 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 2,98,780 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 4,98,580 కోట్లు.

కెనరా బ్యాంకు

కెనరా బ్యాంక్ హిందు పర్మనెంట్ ఫండ్‌గా 1906లో ఏర్పాటైన ఈ బ్యాంకు 1910లో కెనరా బ్యాంక్ లిమిటెడ్‌గా మారింది. బెంగళూరు కేంద్రంగా పనిచేసే ఈ బ్యాంకుకు సుమారు 6,310 శాఖలు, 8,851 ఏటీఎంలు ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు రూ. రూ. 5,99,123 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 4,28,114 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 7,11,783 కోట్లు.

సిండికేట్ బ్యాంకు

కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్‌గా 1925లో ఇది ప్రారంభమైంది. ఆ తర్వాత సిండికేట్ బ్యాంక్‌గా మారింది. కర్ణాటకలోని మణిపాల్ కేంద్రంగా పనిచేస్తోంది. సుమారు 4,063 శాఖలు ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు రూ. 2,59,883 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 2,05,044 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 3,12,971 కోట్లు.

అలహాబాద్ బ్యాంకు

సుమారు 154 ఏళ్ల క్రితం 1865లో ఈ బ్యాంకు ఏర్పాటైంది. కోల్‌కతా కేంద్రంగా పనిచేస్తోంది. గతేడాది మార్చి నాటి గణాంకాల ప్రకారం సుమారు 3,503 శాఖలు ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు రూ. 2,14,330 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 1,42,212 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 2,49,577 కోట్లు.

ఇండియన్ బ్యాంకు

దాదాపు 112 ఏళ్ల క్రితం 1907లో ఏర్పాటైంది. చెన్నై కేంద్రంగా పనిచేస్తోంది. 2,900 దాకా శాఖలు, 2,861 ఏటీఎంలు ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు రూ. 2,42,041 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 1,81,262 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 2,80,388 కోట్లు.

పీఎన్‌బీ

నూట పాతికేళ్ల క్రితం 1894లో పీఎన్‌బీ ఏర్పాటైంది. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తోంది. గతేడాది అక్టోబర్ దాకా గల గణాంకాల ప్రకారం సుమారు 7,000 పైగా శాఖలు, 10,681 ఏటీఎంల నెట్‌వర్క్ ఉంది. మొత్తం డిపాజిట్లు రూ. 6,81,874 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 4,62,416 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 7,89,266 కోట్లు. (కన్సాలిడేటెడ్ గణాంకాలు)

ఓబీసీ

స్వాతంత్ర్యం రావడానికి కొన్నాళ్ల ముందుగా 1943లో లాహోర్‌లో ఏర్పాటైంది. ప్రస్తుతం గురుగ్రామ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోంది. దాదాపు 2,700 శాఖలు, 2,621 ఏటీఎంల నెట్‌వర్క్ ఉంది. మొత్తం డిపాజిట్లు రూ. 2,32,645 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 1,59,285 కోట్లు. మొత్తం అసెట్స్ రూ. 2,71,910 కోట్లు.

యునైటెడ్ బ్యాంక్

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో నాలుగు బెంగాలీ బ్యాంకుల విలీనంతో 1950లో యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటైంది. కోల్‌కతా కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోంది. ప్రస్తుతం 1,999 శాఖలు, కార్యాలయాలు ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు రూ. 1,34,983 కోట్లు కాగా ఇచ్చిన రుణాలు రూ. 66,955 కోట్లు. మొత్తం అసెట్స్ రూ.1,51,530 కోట్లు.

epaper.sakshi.com

జీడీపీ.. ఢమాల్!

- ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కేవలం 5 శాతం వృద్ధి
- తయారీ రంగం నెమ్మది
- కేవలం 0.6 శాతం వృద్ధి
- సాయం చేయని వ్యవసాయం
- వృద్ధి కేవలం 2 శాతం
- క్యూ1లో చైనా వృద్ధి 6.2 శాతం
- దీనితో ఈ త్రైమాసికంలో 'వేగంగా వృద్ధి' హోదా కోల్పోయిన భారత్

న్యూఢిల్లీ: భారత ఆర్థికరంగం తీవ్ర ఆందోళనకరమైన పరిస్థితులను ఎదుర్కొంటోందని ఏప్రిల్-జూన్ త్రైమాసిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు కేవలం 5 శాతంగా నమోదయ్యింది. 2012-13 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కేవలం 4.9 శాతం వృద్ధి రేటు నమోదయ్యింది. అటు తర్వాత ఈ రేటు మళ్లీ ఈ స్థాయిని చూస్తోంది. గత ఆర్థిక సంవత్సరం (2018-19) తొలి త్రైమాసికంలో భారీగా 8 శాతం వృద్ధి సాధించినా, ఏడాది తిరిగే సరికి ఈ రేటు భారీగా పడిపోవడం గమనార్హం. జనవరి-మార్చి త్రైమాసికంలో (గత ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలలు) కూడా వృద్ధి రేటు కనీసం 5.8 శాతం నమోదయ్యింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో తీవ్ర నిరాశకు కీలక తయారీ, వ్యవసాయ రంగాలు రెండూ ఈ కాలంలో మొండిచేయి చూపించడం దీనికి ప్రధాన కారణం. తాజా సమీక్షా కాలంలో కనీసం 5.7 శాతం అన్నా వృద్ధి రేటు ఉంటుందని మార్కెట్ అంచనావేసిన సంగతి ఇక్కడ ప్రస్తావనాంశం. కాగా చైనా ఇదే త్రైమాసికంలో 6.2 శాతం వృద్ధిని (27 సంవత్సరాల కనిష్టం) నమోదుచేసుకుంది. అయితే భారత్ వృద్ధి ఇంతకన్నా తక్కువ నమోదయినందున (5 శాతం) ఈ నిర్దిష్ట త్రైమాసికంలో 'ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం' హోదాను భారత్ కోల్పోయినట్లయ్యింది. కేంద్రం శుక్రవారం విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం

కొన్ని కీలక రంగాలను చూస్తే...

- **తయారీ:** కేవలం 0.6 శాతం వృద్ధి రేటు నమోదయ్యింది. 2018-19 ఇదే త్రైమాసికంలో ఈ రేటు 12.1 శాతంగా ఉండడం గమనార్హం.
- **వ్యవసాయం, అటవీ, మత్స్యసంపద:** వృద్ధి 5.1 శాతం నుంచి 2 శాతానికి జారింది.
- **గనులు, తవ్వకాలు:** ఈ రంగం కొంచెం బెటర్. వృద్ధి రేటు 0.4% నుంచి 2.7 శాతానికి ఎగసింది.
- **ఎలక్ట్రిసిటీ, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సేవలు:** ఈ రంగంలో కూడా వృద్ధి రేటు 6.7 శాతం నుంచి 8.6 శాతానికి చేరింది.
- **నిర్మాణం:** ఈ రంగంలో వృద్ధి రేటు 9.6 శాతం నుంచి 5.7 శాతానికి పడిపోయింది.
- **ట్రేడ్, హోటెల్స్, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూనికేషన్స్, సేవలు:** 7.8% నుంచి 7.1 శాతానికి చేరింది.
- **ఫైనాన్షియల్, రియల్టీ, ప్రొఫెషనల్ సేవలు:** వృద్ధి రేటు 6.5% నుంచి 5.9 శాతానికి దిగింది.
- **జీఎఫ్‌సీఎఫ్:** పెట్టుబడులకు సంబంధించిన పరిస్థితిని తెలియజేసే గ్రాస్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్ (జీఎఫ్‌సీఎఫ్) విలువ రూ.11.21 లక్షల కోట్ల (2018-19 క్యూ1లో) నుంచి కేవలం రూ.11.66 లక్షల కోట్లకు చేరింది.

కాగా, వృద్ధి పడిపోడానికి దేశీయ, అంతర్జాతీయ అంశాలు కారణమని ప్రధాన ఆర్థిక సలహాదారు కేవీ సుబ్రమణ్యం పేర్కొన్నారు.

విలువలు చూస్తే...

జాతీయ గణాంకాల కార్యాలయం (ఎస్ఎస్ఓ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం- 2018-19 మొదటి త్రైమాసికంలో జీడీపీ విలువ 34.14 లక్షల కోట్లు. 2019-20 మొదటి త్రైమాసికంలో ఈ రేటు రూ.35.85 లక్షల కోట్లకు చేరింది. అంటే వృద్ధి రేటు ఇక్కడ 5 శాతమన్నమాట. 2019-2020 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు అంచనాలను ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 శాతం నుంచి 6.9 శాతానికి తగ్గించింది. తాజా పరిస్థితి చూస్తుంటే, ఈ స్థాయి వృద్ధి రేటు అయినా, సాధ్యమైనా అన్న అనుమానం వ్యక్తం అవుతోంది. మొదటి త్రైమాసికంలో పారిశ్రామిక ఉత్పత్తి 5.1 శాతం నుంచి 3.6 శాతానికి పడిపోయిన క్రమంలోనే తాజా జీడీపీ పేలవ ఫలితాలూ వెలువడ్డాయి. ఆటోమొబైల్ అమ్మకాలు, రైలు రవాణా, దేశీయ విమాన ట్రాఫిక్, దిగుమతులు (ఆయిల్, పసిడి, వెండి యేతర) పడిపోవడం వినియోగం తగ్గుదలను సూచిస్తోంది. తక్కువ స్థాయి ద్రవ్యోల్బణం సైతం వ్యవస్థలో మందగమనానికి సంకేతం. భారత్ పాసింజర్ వాహన పరిశ్రమ అమ్మకాలు జూలైలో 31 శాతం పడిపోయాయి. గడచిన 19 సంవత్సరాల్లో ఈ స్థాయి పతనం ఇదే తొలిసారి. రేటు కోత నిర్ణయాలు తీసుకుంటూ (వరుసగా నాలుగు ద్వైమాసికాల్లో 1.10 శాతం తగ్గింపు- ప్రస్తుతం 5.4 శాతం) ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నా అంతగా ఫలితం ఉండడంలేదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పాసింజర్ వాహనాలు, సిమెంట్ వంటి రంగాలపై వస్తు, సేవల పన్ను తగ్గించాలని పారిశ్రామిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే భారీగా ఉపాధి అవకాశాలు కోల్పోవచ్చని హెచ్చరిస్తున్నాయి. 2018 జూలైతో పోల్చుకుంటే, 2019 జూలైలో నిరుద్యోగ రేటు 5.66 శాతం నుంచి 7.51 శాతానికి చేరిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వివరించింది.

కార్పొబ్రీఫ్స్..

- **హెరిటేజ్ ఫుడ్స్:** 2018-19కిగాను రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.2 డివిడెండు చెల్లించాలన్న ప్రతిపాదనను వాటాదారులు ఆమోదించారు.
- **ఎస్‌బీఐ:** బాసెల్-త్రి బాండ్ల ద్వారా రూ.3,105 కోట్లు సమీకరించనున్నది. ఈ బాండ్లపై వార్షిక వడ్డీరేటు 8.75 శాతం.
- **హిందాల్కో:** ఈ ఏడాది రూ.2,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నది. వీటిల్లో అధిక భాగం ఉత్కళ్ అల్యూమినా రిఫైనరీ సామర్థ్యం పెంపునకు, మిగిలింది చర మూలధనంఅవసరాలకువినియోగిస్తారు.
- **డీహెచ్‌ఎఫ్‌ఎల్:** కంపెనీ రుణాలను మొత్తంగా గానీ, కొంత భాగాన్ని గానీ ఈక్విటీ(వాటా)గా, ఇతర సెక్యూరిటీలుగా మార్చడానికి కంపెనీ డైరెక్టర్ల బోర్డ్ ఆమోదం తెలిపింది. ఫలితంగా కంపెనీ యాజమాన్యంలో మార్పులు, చేర్పులు జరుగుతాయని వెల్లడించింది. అధీకృత వాటా మూలధనాన్ని రూ.828 కోట్ల నుంచి రూ.1,090.39 కోట్లకు పెంచుకోవడానికిక కూడా డైరెక్టర్ల బోర్డ్ ఆమోదం తెలిపింది.
- **హెచ్‌డీఎఫ్‌సీ:** గృహ ఫైనాన్స్‌లో తన వాటా 27 లక్షల షేర్లను రూ.67 కోట్లకు బహిరంగ మార్కెట్ లావాదేవీల ద్వారా విక్రయించింది.

నష్టాల్లోంచి లాభాల్లోకి

సానుకూలంగా అంతర్జాతీయ సంకేతాలు

వృద్ధి జోష్‌ను పెంచడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోనున్నదన్న అంచనాలతో శుక్రవారం స్టాక్ మార్కెట్ లాభాల్లో ముగిసింది. ప్రస్తుత మందగమనం చక్రీయ వృద్ధిలో ఒక భాగమని, ఇది స్వల్ప మందగమనమేనని ఆర్‌బీఐ తన వార్షిక నివేదికలో తేల్చేయడం సెంటిమెంట్‌కు జోష్‌నిచ్చింది. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరగలదన్న అంచనాల కారణంగా ప్రపంచ మార్కెట్లు లాభపడటం సానుకూలత చూపింది. రోజంతా 568 పాయింట్ల రేంజ్‌లో కదలాడిన సెన్సెక్స్ చివరకు 264 పాయింట్ల లాభంతో 37,333 పాయింట్ల వద్ద, నిఫ్టీ 75 పాయింట్లు పెరిగి 11,023 పాయింట్ల వద్ద ముగిశాయి. ఇక వారం పరంగా చూస్తే, సెన్సెక్స్ 632 పాయింట్లు, నిఫ్టీ 194 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. ఈక్విటీ డెరివేటివ్స్‌లో వీక్లీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టులను అందు బాటులోకి తేనున్నామని బీఎస్ఈ తెలిపింది. వచ్చే నెల 19 నుంచి 7 వీక్లీ ఫ్యూచర్స్, 7 వీక్లీ ఆప్షన్లను అందుబాటులోకి తెస్తామని పేర్కొంది.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	2,169
ఎన్ఎస్ఈ	35,656
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	9,28,907
ఎఫ్ఐఐ	1,163
డీఐఐ	1,502

ఓఎన్‌జీసీ విజన్ 2040

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని చమురు, గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి సంస్థ ఓఎన్‌జీసీ భారీ పెట్టుబడులు, విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. దేశీయ, విదేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాల్లో ఉత్పత్తిని రెట్టింపు చేసుకోవడం, చమురు రిఫైనరీ సామర్థ్యాన్ని మూడింతలు పెంచుకోవడంతోపాటు, పునరుత్పాదక ఇంధనాల్లోకి ప్రవేశించడం తదితర లక్ష్యాలతో కూడిన భవిష్యత్తు కార్యాచరణను 'విజన్ డాక్యుమెంట్ 2040'లో విశదీకరించింది. ఓఎన్‌జీసీని భవిష్యత్తు కాలానికి సన్నద్ధం చేయడమే ఈ భవిష్యత్తు దర్శిని నివేదిక లక్ష్యమని ఓఎన్‌జీసీ చైర్మన్, ఎండీ శశి శంకర్ తెలిపారు. డైవర్సిఫైడ్ ఇంధన కంపెనీగా, అన్వేషణ, ఉత్పత్తి కాకుండా ఇతర వ్యాపారాల నుంచి గణనీయమైన ఆదాయాలు వస్తాయని వివరించారు.

71-72 శ్రేణిలో రూపాయి ఒడిదుడుకులు

ముంబై: తీవ్ర ఆర్థిక అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో డాలర్ మారకంలో రూపాయి విలువ ఒడిదుడుకులకు గురవుతోంది. 71-72 శ్రేణిలో తిరుగుతోంది. ఇంటర్ బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి విలువ శుక్రవారం 38 పైసలు బలపడి 71.42కు చేరింది. ఇది రెండు వారాల గరిష్టం. దేశీయ ఈక్విటీల్లో లాభాలు, అమెరికా-చైనా వాణిజ్య చర్చల్లో పురోగతి ఉండవచ్చన్న అంచనాలు రూపాయి కొంత బలపడ్డానికి కారణమయ్యింది. 71.76 వద్ద ప్రారంభమైన ట్రేడింగ్‌లో ఒక దశలో రూపాయి 71.38 గరిష్టాన్నీ చూసింది. అక్టోబర్ 9వ తేదీన రూపాయి చరిత్రాత్మక కనిష్ట స్థాయి 74.39 వద్ద ముగిసింది. అయితే అటు క్రూడ్ ధరల భారీ పతనం, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న సంకేతాల వంటి అంశాలతో రూపాయి క్రమంగా కీలక నిరోధం 68.50 వద్దకు చేరింది. రూపాయి మరింత బలోపేతం కావడానికి ఈ నిరోధం కీలకం. అయితే ఇక్కడ నుంచి రూపాయి ఏ దశలోనూ మరింత బలపడలేకపోయింది. ఈక్విటీ మార్కెట్ల పతనం, విదేశీ పెట్టుబడులు వెనక్కు వెళుతుండడం వంటి అంశాలు రూపాయిని తిరిగి 71-72 శ్రేణికినెట్టాయి.

రిటైల్ నిబంధనల సడలింపుతో నిధులు పెరగకపోవచ్చు..!

ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ నివేదిక

ముంబై: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) గణనీయంగా పెరిగేందుకు కేంద్రం తీసుకుంటోన్న చర్యలు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వలేకపోవచ్చని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ విశ్లేషించింది. డిమాండ్‌లో పెరుగుదల మాత్రమే నిధుల ప్రవాహాన్ని పెంచగలదని, ఇందుకు ఆర్థిక వ్యవస్థలో స్థూలంగా రికవరీ చోటుచేసుకోవల్సిన అవసరం ఉందని తన వివేదికలో పేర్కొంది.

ఐటీఆర్ దాఖలు గడువు నేటితో ముగింపు

న్యూఢిల్లీ: ఆదాయపన్ను రిటర్నుల దాఖలు గడువు పొడిగించలేదని, ఈ నెల 31లోపు (శనివారం) కచ్చితంగా దాఖలు చేయాల్సిందేనని ఆదాయపన్ను శాఖ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా స్పష్టత ఇచ్చింది. ఐటీఆర్ దాఖలుకు గడువును ప్రభుత్వం మరో నెల పాటు పొడిగించిందంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తలను ఖండించింది. ''సామాజిక మాధ్యమాల్లో సీబీడీటీ గడువు పొడిగించినట్టు ప్రచారమవుతున్న ఆదేశాలు నిజం కాదు. పన్ను చెల్లింపుదారులు పొడిగించిన గడువు ఆగస్ట్ 31 నాటికి రిటర్నులు దాఖలు చేయాలని సూచిస్తున్నాం'' అని ఆదాయపన్ను శాఖ ప్రకటించింది.

జాతీయ స్థాయిలో ల్యాబొరేటరీ డైరెక్టరీ

న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన నేషనల్ ల్యాబొరేటరీ డైరెక్టరీని కేంద్ర మంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ శుక్రవారం ప్రారంభించారు. పలు ఉత్పత్తులకు సంబంధించి భారతీయ ప్రమాణాలు, పరీక్షల సదుపాయాల గురించిన సమాచారం ఈ డైరెక్టరీ ద్వారా తెలుసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 10,000 ల్యాబొరేటరీలు (పరీక్షా కేంద్రాలు) ఉన్నాయని అంచనా. ఇందులో 4,500 వరకు ల్యాబ్‌లు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందినవి. ఈ డైరెక్టరీ అన్నది ఏకీకృత పరిష్కారమని, దేశంలో పరీక్షా సదుపాయల గురించి సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు మంత్రి పాశ్వాన్. అలాగే, వినియోగదారులు ఈ సమాచారం ఆధారంగా ఉత్పత్తుల నాణ్యతను పరీక్షించుకోవచ్చని సూచించారు.

తాన్లా చేతికి గమూగా సాఫ్ట్‌టెక్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: క్లౌడ్ కమ్యూనికేషన్ రంగంలో ఉన్న తాన్లా సొల్యూషన్స్ బిగ్ డేటా, ఏఐ ఆధారిత మార్కెటింగ్ ఆటోమేషన్ కంపెనీ గమూగా సాఫ్ట్‌టెక్‌ను కొనుగోలు చేయనుంది. డీల్ విలువ రూ.48.5 కోట్లు. 2011లో హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభమైన గమూగా టర్నోవర్ 2017-18లో రూ.5.7 కోట్లు. రిలయన్స్, టైటాన్, స్విగ్గీ, జూమ్‌కార్, రెడ్‌బస్ వంటి 40కిపైగా కంపెనీలకు సేవలందిస్తోంది.

చత్తీస్‌గఢ్ స్టీల్ ప్లాంట్ 2020లో రెడీ

ఎన్ఎండీసీ సీఎండీ బైజేంద్ర కుమార్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మైనింగ్ రంగ దిగ్గజం ఎన్ఎండీసీ చత్తీస్‌గఢ్‌లో నిర్మిస్తున్న స్టీల్ ప్లాంటు పనులు చకచకా సాగుతున్నాయి. ప్లాంటు వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 3 మిలియన్ టన్నులు. 2020 అక్టోబరు-డిసెంబరులో ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని సంస్థ సీఎండీ ఎన్.బైజేంద్ర కుమార్ శుక్రవారం జరిగిన 61వ వార్షిక సాధారణ సమావేశంలో వెల్లడించారు. 'చత్తీస్‌గఢ్ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలిసి కొత్త గనుల అభివృద్ధి చేపట్టనున్నాం. ఈ భాగస్వామ్యం ద్వారా వచ్చే 4-5 ఏళ్లలో సంస్థ ఉత్పత్తి సామర్థ్యానికి 10 మిలియన్ టన్నులు జతకూడతాయి. టాంజానియాలో బంగారం వెలికితీత, ప్రాసెసింగ్ ప్లాంటు పైలట్ ప్రాతిపదికన చేపట్టే పనిలో ఉన్నాం' అని వివరించారు.

చైనాలో అరబిందో జేవీ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఔషధ తయారీ సంస్థ అరబిందో ఫార్మా అనుబంధ కంపెనీ హెలిక్స్ హెల్త్‌కేర్ బీవీ చైనాలో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయనుంది. చైనాకు చెందిన షాంఘై లాంగ్‌జిన్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ, హాంగ్‌కాంగ్ కంపెనీ స్వేవా క్యాపిటల్స్‌తో కలిసి దీనిని నెలకొల్పుతోంది. లాంగ్‌జియాంగ్ ఫార్మా టైజూ కో పేరుతో ఏర్పాటైన ఈ జేవీ చైనాలో ఔషధాల అభివృద్ధి, తయారీ, పంపిణీ, విక్రయం చేపడుతుంది. లాంగ్‌జియాంగ్ ఫార్మాలో హెలిక్స్‌కు 57, లాంగ్‌జిన్‌కు 40, స్వేవాకు 3 శాతం వాటా ఉంటుంది. మూడు కంపెనీలు సుమారు రూ.250 కోట్లు ఈక్విటీగా పెట్టుబడి చేస్తున్నాయి. 2022-23లో వాణిజ్యపర ఉత్పత్తి ప్రారంభం అవుతుందని అరబిందో శుక్రవారం వెల్లడించింది.

సిడ్బీతో జీఈఎం ఎంఓయూ

న్యూఢిల్లీ: ఆన్‌లైన్‌లో ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (జీఈఎం).. చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (సిడ్బీ)తో శుక్రవారం ఎంఓయూ కుదుర్చుకుంది. ఎంఎస్ఎంఈ, మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహం అందించడం కోసం ఈ ఒప్పందం కుదిరినట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సకాలంలో చెల్లింపులు, మూలధన సహకారం, బిల్ డిస్కౌంటింగ్ సేవలను అందించనున్నట్లు వెల్లడించింది.

రూ.5.47 లక్షల కోట్లకు ద్రవ్యలోటు

బడ్జెట్ అంచనాల్లో ఇప్పటికే 77.8 శాతానికి చేరిక

న్యూఢిల్లీ: ప్రభుత్వ ఆదాయ-వ్యయాలకు మధ్య నికర వ్యత్యాసం- ద్రవ్యలోటు జూలై నాటికి రూ.5,47,605 లక్షల కోట్లకు చేరింది. 2019-20 మొత్తం బడ్జెట్ లక్ష్యంలో 77.8 శాతానికి చేరింది. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ తాజా గణాంకాలను విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే నెలకు ద్రవ్యలోటు అప్పటి బడ్జెట్ (2018-19) అంచనాల్లో 86.5 శాతంగా ఉంది. 2019-2020 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 7.03 లక్షల కోట్లుగా ఉండాలని బడ్జెట్ నిర్దేశించింది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో చూస్తే ఈ పరిమాణం 3.3 శాతం.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

ముంబై: విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్స్) 430 బిలియన్ డాలర్ల దిగువకు తగ్గిపోయాయి. ఆగస్టు 23తో ముగిసిన వారంలో 1.45 బిలియన్ డాలర్లు తగ్గాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు (ఎఫ్‌సీఏ) భారీగా తగ్గిన కారణంగా మొత్తం నిల్వలు 429.050 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఎఫ్‌సీఏ 1.198 బిలియన్ డాలర్ల తగ్గుదలను నమోదుచేశాయి. ఇక బంగారం నిల్వలు 243.2 మిలియన్ డాలర్లు తగ్గి 26.867 బిలియన్ డాలర్ల వద్ద ఉండగా.. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) వద్ద ఉన్న స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ విలువ 4.5 మిలియన్ డాలర్లు క్షీణించి 1.433 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

మైనింగ్ కోసం ఎన్‌టీపీసీ ప్రత్యేక కంపెనీ..

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థ 'ఎన్‌టీపీసీ'.. కోల్ మైనింగ్ కోసం ఒక ప్రత్యేక కంపెనీని ఏర్పాటుచేసింది. ఆగస్టు 29న 'ఎన్‌టీపీసీ మైనింగ్ లిమిటెడ్' పేరుతో నూరు శాతం అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో పేర్కొంది. బొగ్గు మైనింగ్ వ్యాపారాన్ని నూతన సంస్థ కొనసాగిస్తుందని, ఇందుకు సంబంధించిన కార్యకలాపాలను ఇక నుంచి ఎన్‌టీపీసీ మైనింగ్ నిర్వహిస్తుందని స్పష్టంచేసింది. ఈ నూతన సంస్థను స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేసేందుకు సైతం మాతృసంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అయితే, లిస్టింగ్ అంశంపై కంపెనీ అధికారిక ప్రకటన ఇవ్వలేదు. ఇక ప్రత్యేక కంపెనీ ఏర్పాటుకు గతేడాదిలోనే నీతీ ఆయోగ్ అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే కాగా, సొంత అవసరాల తరువాత బొగ్గును ఓపెన్ మార్కెట్లో విక్రయించేందుకు మైనింగ్ కంపెనీ ఏర్పాటు వెనుక ప్రధాన లక్ష్యమని ప్రకటించింది.

పెరిగిన వ్యాపార విశ్వసనీయత

న్యూఢిల్లీ: భారత వ్యాపార విశ్వసనీయత జూలైలో మెరుగుపడింది. ఈ అంశాన్ని సూచించే స్వల్పకాలిక వ్యాపార విశ్వసనీయత, వ్యాపార విశ్వాస సూచిక గతనెల్లో 5.5 శాతానికి పెరిగినట్లు ఎన్‌సీఏఈఆర్ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రీసెర్చ్) పేర్కొంది. ఈ ఏడాదిలో వరుసగా రెండు త్రైమాసికాలు (జవవరి, ఏప్రిల్) తగ్గుదలను సూచించిన ఈ ఇండెక్స్ మళ్లీ ఈస్థాయికి చేరుకోవడం ఇదే ప్రథమం అని వెల్లడించింది.

ఎఫ్ఐఈఓ మాజీ అధ్యక్షుడు గుప్తా కన్నుమూత

న్యూఢిల్లీ: భారత ఎగుమతి సంస్థల సమాఖ్య(ఎఫ్ఐఈఓ) మాజీ ప్రెసిడెంట్ గణేష్ కుమార్ గుప్తా (67) శుక్రవారం కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ముంబైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. 2007-2009, 2016-2018 మధ్యకాలంలో ఫెడరేషన్‌కు ప్రెసిడెంట్‌గా ఆయన సేవలు అందించారు.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	39,530	0
బంగారం (22 క్యారెట్లు)	37,650	0
వెండి (కిలో)	52,000	▼ 300
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	38,660	▼ 320
బంగారం (22 క్యారెట్లు)	36,820	▼ 300
వెండి (కిలో)	52,000	▼ 300
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	38,660	▼ 320
బంగారం (22 క్యారెట్లు)	36,820	▼ 300
వెండి (కిలో)	52,000	▼ 300
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	38,900	▲ 320
బంగారం (22 క్యారెట్లు)	35,920	▼ 50
వెండి (కిలో)	47,800	▲ 300
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	39,810	▼ 340
బంగారం (22 క్యారెట్లు)	36,820	▼ 300
వెండి (కిలో)	52,000	▼ 300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	55.05 (రాత్రి 11.30కు)	$ 56.71 (గురువారం ముగింపు)
బ్రెంట్	59.01 (రాత్రి 11.30కు)	$ 60.49 (గురువారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 31-08-2019

విశాఖ	361-00
చిత్తూరు	353-00
వరంగల్	333-00
చెన్నై	360-00
ముంబై	384-00
విజయవాడ	342-00
నమక్కల్	359-00
గోదావరి	342-00
30-08-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	330-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.90
బెంగళూరు	348-00
కోల్‌కత్త	374-00
ఢిల్లీ	350-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	365.7	366.2
ASIAN PAINT	1616.2	1615.25
AXIS BANK L	663.9	661.15
BAJAJ AUTO	2788.3	2757.8
BAJAJ FINSE	7119.55	6979.85
BAJAJ FINAN	3332.5	3299.3
BHARTI AIRT	346.8	343.5
BHARAT PETR	355.25	354.05
BRITANNIA I	2701.65	2676.85
CIPLA LTD	472.45	465.2
COAL INDIA	184.75	189
EICHER MOTO	16258.45	16538
GAIL (INDIA	129.8	128.5
GRASIM INDU	710.95	708.85
HCL TECHNOL	1100.35	1117.75
HDFC LTD	2166.45	2128.45
HDFC BANK L	2227.95	2226.95
HERO MOTOCO	2572.05	2547.75
HINDALCO I	184.45	179.7
HINDUSTAN U	1881.9	1832.95
INDIABULLS	455.35	449.3
ICICI BANK	409.65	404.4
INDUSIND BA	1395.75	1350.55
BHARTI INFR	250.45	258.45
INFOSYS LIM	814.9	806.95
INDIAN OIL	122.45	123.65
ITC LTD	245.65	241.2
JSW STEEL L	217.45	211.95
KOTAK MAHIN	1431.45	1450.85
LARSEN & TO	1328.25	1342.45
MAHINDRA &	528.8	528
MARUTI SUZU	6123.75	6110.2
NTPC LTD	121.65	123.1
OIL AND NAT	121.2	123.25
POWER GRID	200.5	204.8
RELIANCE IN	1248.55	1241.75
STATE BANK	273.85	274.5
SUN PHARMAC	450.4	434.65
TATA MOTORS	116.7	114.3
TATA STEEL	344.9	335.55
TATA CONSUL	2259.6	2233.45
TECH MAHIND	693.65	691.15
TITAN COMPA	1105.1	1101.8
ULTRATECH C	4052.25	4073.9
UPL LIMITED	563.2	558.35
VEDANTA LIM	139.15	135.75
WIPRO LTD	254.4	248.8
YES BANK LI	59.95	57.4
ZEE ENTERTA	373.1	362.1

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1338.45	1332.3
ACC LIMITED	1519.85	1500.1
AMBUJA CEME	202.35	200.05
ASHOK LEYLA	64.45	65.75
BAJAJ HOLDI	3252.05	3310.3
BANDHAN BAN	469.6	465.4
BANK OF BAR	92.6	91.8
BHEL	50.55	50.6
BIOCON LIMI	235.6	227.95
BOSCH LIMIT	14476.85	13999
CADILA HEAL	225.25	219.8
COLGATE PAL	1274.55	1252.4
CONTAINER C	508.3	496.75
DABUR INDIA

క్లుప్తంగా...

ఉద్యోగుల పదోన్నతులకు అనుమతి

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. రాష్ట్రంలో కొత్త లోకల్, జోనల్ కేడర్ విధానాన్ని ప్రవేశపెడుతూ 2018లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డర్స్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలోని పోస్టులను ప్రాంతాల వారీగా వివిధ లోకల్ కేడర్లకు విభజించి కేటాయించేందుకు మరో 36 నెలల సమయం మిగిలి ఉంది. పరిపాలన అవసరాల రీత్యా ఈ సమయంలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించుకోవడానికి సడలింపులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి గురువారం సర్క్యులర్ జారీ చేశారు. కొత్త రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని 13వ పేరాలోని నిబంధనలు కల్పిస్తున్న వెసులుబాటును ఉపయోగించుకుని పదోన్నతులు కల్పించుకోవచ్చని అన్ని ప్రభుత్వ శాఖలకు సూచించారు. ఈ నిబంధనల ప్రకారం శాఖాపరమైన పదోన్నతుల కమిటీ సమావేశాలు నిర్వహించి పదోన్నతులకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఉత్తర్వులు వెలువడిన వెంటనే పోలీసు శాఖలో భారీ ఎత్తున డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

'కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి'

సాక్షి, హైదరాబాద్: గ్రామాల్లో కార్యాచరణ ప్రణాళిక అమలుకు ముందే పంచాయతీ కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు చెల్లించాలని రాష్ట్ర గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) విజ్ఞప్తి చేసింది. కేంద్ర ఆర్థిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల నుంచి ప్రతీనెల రూ.399 కోట్లు పంచాయతీలకు విడుదల చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేసింది. ఇప్పటికైనా కార్మికుల వేతన బకాయిలు చెల్లించకపోతే సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు నరసింహన్ శుక్రవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. కార్మికుల జీతాలు చెల్లించకుండా గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

తెలంగాణ తహసీల్దార్ల సంఘం అధ్యక్షుడిగా రాములు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్.రాములు నియమితులయ్యారు. శుక్రవారం నాంపల్లిలోని కేంద్ర కార్యాలయంలో టీజీటీఏ కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవీ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీజీటీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పాల్గొన్నారు. అసోసియేట్ అధ్యక్షులుగా డి.శ్రీనివాస్ కుమార్, ఆర్పీ జ్యోతి, కోశాధికారిగా శకుంతలను ఎన్నుకున్నారు.

జీఎస్ఐ-ఐఐటీ ధన్‌బాద్‌ల మధ్య ఎంవోయూ

సాక్షి, హైదరాబాద్: పరిశోధన (పీహెచ్‌డీ) డిగ్రీకి ఉపయోగపడే కార్యక్రమాలను సంయుక్తంగా చేపట్టేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, శిక్షణ సంస్థ-ఐఐటీ ధన్‌బాద్‌ల మధ్య అంగీకార ఒప్పందం కుదిరింది. శుక్రవారం ధన్‌బాద్‌లో జీఎస్ఐటీఐ డీడీజీ సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, ఐఐటీ (ఐఎస్ఎం) డైరెక్టర్ ఎస్.రవి బృందాల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. 'మినరల్ టార్గెటింగ్'పై దృష్టి కేంద్రీకరించేలా ప్రాజెక్టులు చేపట్టనున్నారు.

పలు పరీక్షలకు నోటిఫికేషన్స్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పనిచేసే ఆలిండియా అధికారులకు, రాష్ట్ర అధికారులకు నిర్వహించే అర్హ వార్షిక, భాషా, ఇతర పరీక్షలకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే నెల 24 నుంచి 27 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. అధికారులు సెప్టెంబర్ 11లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. మరిన్ని వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షల షెడ్యూల్ విడుదల

సాక్షి, హైదరాబాద్: టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షలకు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. టైప్‌రైటింగ్ పరీక్షలు సెప్టెంబర్ 21, 22 తేదీలలో ఉంటాయని, షార్ట్‌హ్యాండ్ పరీక్షలు సెప్టెంబర్ 26, 27 తేదీల్లో ఉంటాయని పేర్కొంది. పూర్తి వివరాలకు www.sbtet.telangana.gov.in వెబ్‌సైట్ సంప్రదించాలని సూచించింది.

'కరెంట్' రికార్డు!

- కాళేశ్వరం ప్రాజెక్టు, వ్యవసాయ వినియోగమే కారణం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతూ రోజు రోజుకూ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని భారీ సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని తోడుతుండటం, కొద్ది రోజులుగా వర్షాల్లేక పొలాలకు బోరుబావుల ద్వారా నీరు తోడేందుకు విద్యుత్‌ను వినియోగిస్తుండటంతో విద్యుత్ డిమాండ్ పెరిగిపోతోంది. గత మూడు రోజులుగా విద్యుత్ డిమాండ్ రికార్డులు సృష్టించింది. 2018 సెప్టెంబర్ 11న నమోదైన 10,818 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ఇప్పటివరకు రికార్డు కాగా, ఈ నెల 28న 11,064 మెగావాట్ల గరిష్ట వినియోగం నమోదైంది. మరుసటి రోజు 29న డిమాండ్ 11,638 మెగావాట్లకు చేరి అంతకు ముందురోజు ఉన్న రికార్డును చెరిపేసింది. తాజాగా శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో విద్యుత్ డిమాండ్ 11,669 మెగావాట్లకు చేరి మరో కొత్త రికార్డు సృష్టించింది. రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఇదే అత్యధిక విద్యుత్ డిమాండ్ కాగా, రానున్న రెండు నెలల్లో డిమాండ్ మరింతగా పెరిగి 12,000 మెగావాట్లను దాటే అవకాశాలున్నాయని ట్రాన్స్‌కో అంచనా వేసింది. ప్రస్తుతం 11500 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉండగా, అదనంగా కావాల్సిన విద్యుత్‌ను అప్పటికప్పుడు తాత్కాలిక ఒప్పందాల ద్వారా కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నారు. డిమాండ్ 12,000 మెగావాట్లకు చేరే అవకాశాలుండడంతో స్వల్ప కాల అవసరాల కోసం మరో 500 మెగావాట్ల కొనుగోలు చేయాలని ట్రాన్స్‌కో నిర్ణయించింది.

59 టీఎంసీలు

సాగర్, శ్రీశైలం నుంచి రాష్ట్రానికి కేటాయించాలన్న కృష్ణా బోర్డు

సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్‌లోని లభ్యత జలాల్లో సెప్టెంబర్ వరకు ఉన్న నీటి అవసరాల దృష్ట్యా తెలంగాణకు 59 టీఎంసీలు, ఏపీకి 152 టీఎంసీలను కృష్ణా బోర్డు కేటాయించింది. ఈ మేరకు బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేటాయించిన నీటిలో శ్రీశైలం నుంచి కల్వకుర్తి కింది తాగు, సాగునీటి అవసరాలకు 14.5 టీఎంసీలు, నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు 26.06 టీఎంసీలు, ఏఎం ఆర్‌పీకి 10.47 టీఎంసీలు, హైదరాబాద్ తాగునీటికి 5.90 టీఎంసీలు, మిషన్ భగీరథకు 2.08 టీఎంసీలు కేటాయించింది. ఏపీకి శ్రీశైలంపై ఆధారపడ్డ చెన్నై సాగునీటి అవసరాలను కలుపుకొని పోతిరెడ్డిపాడుకు 88 టీఎంసీలు, హంద్రీనీవా, ముచ్చుమర్రికి 12 టీఎంసీలు కలిపి 100 టీఎంసీలు, సాగర్‌పై ఆధారపడ్డ ఎడమ కాల్వకు 5 టీఎంసీలు, కుడి కాల్వకు 32 టీఎంసీలు, కేడీఎస్‌కు 15 టీఎంసీలు కలిపి 52 టీఎంసీలు కేటాయించింది. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో కనీస నీటిమట్టాలకు ఎగువన ఉన్న నీటి లభ్యత వివరాలు లేఖలో బోర్డు పొందుపరిచింది. శ్రీశైలంలో కనీస నీటిమట్టం 834 అడుగులకుపైన 128.36 టీఎంసీలు, సాగర్‌లో కనీస నీటిమట్టం 510 అడుగులకు ఎగువన 129.17 టీఎంసీలు కలిపి మొత్తంగా 257.54 టీఎంసీల లభ్యత ఉందని తెలిపింది. ఇప్పటికే తెలంగాణ 13.9 టీఎంసీలు, ఏపీ 35.57 టీఎంసీలు వినియోగించుకున్నాయని వెల్లడించింది.

మొక్కలను బహూకరిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్

మొక్కలు నాటిన చీఫ్ జస్టిస్

మట్టి గణపతులను పంపిణీ చేసిన 8 మంది న్యాయమూర్తులు..

హైదరాబాద్: హైకోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్ మొక్కలు నాటారు. శుక్రవారం ఇక్కడ జీహెచ్ఎంసీ నిర్వహించిన హరితహారంలో భాగంగా చీఫ్ జస్టిస్‌తోపాటు 8 మంది న్యాయమూర్తులు- జస్టిస్ సజయ్ కుమార్, జస్టిస్ ఎం.ఎస్.రామచంద్ర రావు, జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ అభినంద్ కుమార్, జస్టిస్ అమర్‌నాథ్ గౌడ్, జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ ఎ.అభిషేక్ రెడ్డి, జస్టిస్ కె.లక్ష్మణ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్, జీహెచ్ఎంసీ కమిషనర్ డి.ఎస్.లోకేశ్ కుమార్, తెలంగాణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యకరణ్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ కృష్ణ, చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నీరజా, సంపద్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం హైకోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయవాదులు, అధికారులు, సిబ్బందికి మట్టి గణపతులను పంపిణీ చేశారు.

మీరూ ఆప్షన్లు స్వీకరించండి!

- తెలంగాణకు జస్టిస్ ధర్మాధికారి కమిటీ ఆదేశం
- ఏపీ నుంచి తెలంగాణకు 256 మంది
- రిలీవైన వారిలో మళ్లీ తెలంగాణకు 501 మంది
- ఆప్షన్లు ఇచ్చిన విద్యుత్ ఉద్యోగులు

సాక్షి, హైదరాబాద్: ఏపీ తరహాలో తెలంగాణ విద్యుత్ సంస్థలు కూడా తమ స్టేట్ కేడర్ ఉద్యోగులందరి నుంచి ఆప్షన్లు స్వీకరించాలని జస్టిస్ జీఎం ధర్మాధికారి ఏకసభ్య కమిటీ ఆదేశించింది. విద్యుత్ ఉద్యోగుల వివాద పరిష్కారం కోసం సుప్రీం కోర్టు నియమించిన ఈ కమిటీ శుక్రవారం హైదరాబాద్‌లో ఏపీ, తెలంగాణ విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చలు జరింది. కమిటీ గతంలో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ విద్యుత్ సంస్థలు తమ ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరించాలని స్పష్టం చేసింది. తెలంగాణ విద్యుత్ సంస్థల తరఫున ఈ సమావేశానికి హాజరైన జెన్‌కో డైరెక్టర్ అశోక్‌కుమార్ ఈ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. తెలంగాణ నుంచి ఏపీకి రిలీవ్ చేసిన 1,157 మంది విద్యుత్ ఉద్యోగులకు మాత్రమే విభజన ప్రక్రియను పరిమితం చేయాలని సూచించారు. విద్యుత్ ఉద్యోగులు ఏ రాష్ట్రానికి వెళ్లాలనుకుంటున్నారో తెలుసుకునేందుకు ఆప్షన్లు స్వీకరించాల్సిందేనని ధర్మాధికారి స్పష్టం చేసినట్లు తెలిసింది. రిలీవైన 1,157 మంది ఉద్యోగుల నుంచే తెలంగాణ విద్యుత్ సంస్థలు ఆప్షన్లు స్వీకరించగా, వీరిలో 501 తెలంగాణకు, 612 ఏపీకు ఆప్షన్లు ఇవ్వగా, 40 మంది ఏ రాష్ట్రానికి కేటాయించినా వెళ్తామని పేర్కొంటూ ఆప్షన్లు ఇవ్వలేదు. వీరి జాబితాను అశోక్‌కుమార్ ధర్మాధికారికి అందజేశారు. ఇప్పటికే తమ ఉద్యోగులందరి నుంచి ఆప్షన్లు స్వీకరించిన ఏపీ విద్యుత్ సంస్థలు అందుకు సంబంధించిన జాబితాలను కమిటీకి అందజేసింది. ఏపీ జెన్‌కో నుంచి తెలంగాణ జెన్‌కోకు 103, ఏపీ ట్రాన్స్‌కో నుంచి తెలంగాణ ట్రాన్స్‌కోకు 103, ఏపీఎస్పీడీసీఎల్ నుంచి టీఎస్ఎస్పీడీసీఎల్‌కు 50 మంది ఉద్యోగులు వచ్చేందుకు అప్షన్లు ఇచ్చినట్లు కమిటీకి నివేదించింది. దీంతో ఏపీ నుంచి తెలంగాణకు వచ్చేందుకు మొత్తం 256 మంది ఉద్యోగులు సంసిద్ధత తెలిపినట్లయింది. తెలంగాణ, ఏపీలకు ఆప్షన్లు ఇచ్చిన ఉద్యోగుల జాబితాలను రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థల వెబ్‌సైట్లలో పొందుపరిచి అభ్యంతరాలు స్వీకరించాలని ధర్మాధికారి ఆదేశించారు. 20న నిర్వహించనున్న తదుపరి సమావేశం నాటికి తెలంగాణ విద్యుత్ సంస్థలు ఆప్షన్ల స్వీకరణ, వాటిపై అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కమిటీ కోరిందని అధికారవర్గాలు తెలిపాయి.

రూ.20 వేల కోట్లు కేటాయించాలి

సీఎం కేసీఆర్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ

ముషీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలని సీఎం కేసీఆర్‌కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎంకేసీఆర్‌కు లేఖ రాశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. బీసీ కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కోరారు. కొత్తగా మంజూరు చేసిన 238 బీసీ గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వాటిల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దశల వారీగా గురుకుల పాఠశాల భవనాలను నిర్మాణం చేయడానికి రూ.600 కోట్లు కేటాయించాలని కోరారు.

కత్తితో గొంతు కోసి..

- సాఫ్ట్‌వేర్ కంపెనీ యజమాని సతీశ్‌బాబు దారుణహత్య
- వ్యాపార భాగస్వామి హేమంతే చేసినట్లు పోలీసుల నిర్ధారణ
- కేపీహెచ్‌బీలో ఘటన.. హత్య జరిగిన 3 రోజులకు వెలుగులోకి..
- నిందితుడి కోసం గాలిస్తున్న ప్రత్యేక బృందాలు

సతీష్‌బాబు (ఫైల్)

హైదరాబాద్: చిన్నప్పటి నుంచి కలసి చదువుకున్నారు... ఉన్నత విద్య పూర్తి చేసి ఏడాది కిందే బిజినెస్ మొదలెట్టారు.. ఏమైందో ఏమో గానీ వ్యాపార భాగస్వామిగా ఉన్న స్నేహితుడిని అతి దారుణంగా కడుపు, కాళ్లపై కత్తిగాట్లు పెట్టి.. గొంతు కోసి చంపాడు. కుడి మోకాలు వరకు కట్ చేసి.. కొంత శరీర భాగాన్ని ప్లాస్టిక్ కవర్‌తో పార్శిల్ చేసేందుకు యత్నించాడు. తర్వాత ఏం జరిగిందో.. ఆ శవాన్ని ఇంట్లోనే వదిలేసి, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యాడు. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ 7వ ఫేజ్ లో మూడు రోజుల కింద (బుధవారం రాత్రి) ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలే హత్యకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రకాశం జిల్లా మార్టూరుకు చెందిన మైలా సతీశ్‌బాబు (35), భీమవరానికి చెందిన హేమంత్ కోరుకొండ సైనిక్ స్కూల్‌లో కలసి చదువుకున్నారు. విదేశాల్లో ఎంఎస్ చదివి వచ్చిన సతీశ్‌బాబు.. హైదరాబాద్‌కు వచ్చాక ఏడాది క్రితం హేమంత్‌తో కలసి కేపీహెచ్‌బీ కాలనీలోని 7వ ఫేజ్‌లో ఐటీ స్లేట్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సంస్థను ఏర్పాటు చేశాడు. సతీష్‌బాబు భార్య ప్రశాంతితో కలసి మూసాపేట ఆంజనేయనగర్‌లో ఉంటున్నాడు. హేమంత్ కుటుంబం అల్వాల్‌లో నివాసం ఉంటుండగా, అతను మాత్రం కేపీహెచ్‌బీలోని 7వ ఫేజ్‌లో ఇల్లు అద్దెకు తీసుకొని ఒంటరిగా ఉంటున్నాడు. ఎస్ఆర్ నగర్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఐటీ విద్యార్థులకు తరగతులు చెప్పే సతీశ్‌బాబు.. ఐటీ సంస్థ కార్యకలాపాలు చూసుకునేవాడు. బుధవారం రాత్రి కూడా తరగతులు చెప్పి తన కార్యాలయానికి వచ్చాడు. 10.30 గంటల సమయంలో ప్రశాంతికి ఫోన్ చేసి ఆఫీస్ నుంచి ఇంటికి వస్తున్నట్లు చెప్పాడు. అర్ధరాత్రి దాటినా ఇంటికి రాకపోవడంతో ప్రశాంతి.. సతీష్‌బాబు సెల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. గురువారం అతని కోసం ఎక్కడ ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో అదేరోజు కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు.

సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్‌తో అనుమానం.....

సతీశ్‌బాబుతో పాటు హేమంత్ ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ రావటంపై ప్రశాంతి అనుమానం వ్యక్తం చేసింది. పోలీసులు హేమంత్ కోసం ఆరా తీయగా ఆచూకీ కూడా లభించలేదు. సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ద్వారా కేపీహెచ్‌బీ 7వ ఫేజులో ఉన్నట్లు గుర్తించారు. హేమంత్ ఇంటికి వెళ్లిన పోలీసులకు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చి తాళం పగులగొట్టి చూడగా సతీశ్‌బాబు దారుణంగా హత్యకు గురై కనిపించాడు. గొంతు కోసి ఉండటంతో పాటు కడుపు, కాళ్లపై కత్తిగాట్లున్నాయి. కుడికాలు మోకాలు వరకూ కట్‌చేసి ఉంది. ఇంట్లో పెద్ద ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, పొడవాటి టీవీ అట్టపెట్టెలు కనిపించాయి. శవంపై కొంతవరకు ప్లాస్టిక్ కవర్ కప్పి ఉంది. దీంతో సతీశ్‌బాబును హేమంత్ హత్య చేసి పరారైనట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చారు. హేమంత్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.. హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణమా? లేక ఇతర కారణాలున్నాయా? అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా, నాలుగు నెలల కిందే ఆఫీస్ సమీపంలో ఇండిపెండెంట్ హౌస్‌ను అద్దెకు తీసుకోవడం మొదలు సతీశ్‌బాబును ఇంటికి రప్పించి హత్య చేసే వరకూ అంతా ముందస్తు ప్లాన్ ప్రకారమే సాగి ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ట్రెసాలో లుకలుకలు

- ఓ వైపు ట్రెసాలో టీజీటీఏ విలీన ప్రకటన
- టీజీటీఏ నూతన కార్యవర్గం ఏర్పాటు
- గందరగోళంలో రెవెన్యూ ఉద్యోగులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా)లో లుకలుకలు మొదలయ్యాయి. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యతారాగం పాడిన రెవెన్యూ సంఘాలు మళ్లీ వేరుకుంపటి పెట్టాయి. రెవెన్యూ ఉద్యోగులతో ఏర్పాటైన ట్రెసాలో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ (టీజీటీఏ)ను విలీనం చేస్తున్నట్లు టీజీటీఏ బాధ్యులు ప్రకటించారు. ఈమేరకు టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న గౌతంకుమార్ అధికారికంగా ప్రకటించారు. ఇకపై టీజీటీఏ ఉండదని, ఈ సంఘం రద్దయినట్లు స్పష్టం చేశారు. టీజీటీఏలోని మెజార్టీ సభ్యుల ఆమోదంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీంతో రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉమ్మడి వేదిక లభించిందనుకున్న ఉద్యోగులకు మరింత గందరగోళం ఏర్పడింది. టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్.రాములు నియామకమయ్యారు. టీజీటీఏ వ్యవస్థాపక అధ్యక్షులు, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగినట్లు ప్రకటనలో పేర్కొనడంతో ట్రెసాలో అంతర్గత విభేదాలున్నట్లు కనిపిస్తోంది. టీజీటీఏ విలీనంపై ప్రకటన చేసిన నాలుగైదు రోజుల్లోనే కొత్త కార్యవర్గం ఏర్పాటు కావడంతో చర్చనీయాంశంగా మారింది.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792